ఈనాడు జగిత్యాల

గురువారం 24 ఆగస్టు 2017 | 16 పేజీలు



పండే కాలం.. మండే ధరలు

జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే

సాధారణంగా ఒక పంటకాలంలో కూరగాయల ధరలు పెరిగి వినియోగదారులకు చుక్కలు చూపిస్తే మరో సీజన్‌లో అమాంతం ధరలు పడిపోయి రైతులకు కనీసం గిట్టుబాటుగాని పరిస్థితి నెలకొంటుంది. కానీ వర్షాకాలం మధ్యలోకి వచ్చేసరికి అన్నిరకాల పంటలను పండించి ధరలు నిలకడగా ఉంటాయి. కానీ ఈసారి పరిస్థితి మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉంది. చాలారకాల కూరగాయల ధరలు దిగిరాకపోగా మరికొన్నింటిని ఇతర జిల్లాలు, ఆంధ్రప్రదేశ్ నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వ కూరగాయల విత్తనాలపై రాయితీని ఎత్తివేయడం, హరితగృహాల రాయితీని కుదించడం తదితర కారణాలతో పాటుగా వాతావరణం కూడా కూరగాయల సాగుకు ప్రతిబంధకంగా మారింది.

☛ కూరగాయల ధరలతో సామాన్యుల బెంబేలు

☛ జిల్లాలో దీర్ఘకాలిక చర్యలతోనే మేలు

జిల్లాలో 10 లక్షల వరకు జనాభా ఉండగా 1,670 హెక్టార్లలో అన్నిరకాల కూరగాయలను పండిస్తేనే జిల్లాప్రజల అవసరాలకు సరిపోతాయి. జనాభాకు అనుగుణంగా ప్రతిరోజూ దాదాపుగా 180 క్వింటాళ్ల కూరగాయల అవసరం ఉంటుంది. కానీ స్థానికంగా పండించిన కూరగాయలు 60 శాతం మంది ప్రజలకే సరిపోతుండగా మిగిలినవి ఇతర జిల్లాల నుంచి తెప్పిస్తున్నారు. టమాట తదితరాలను ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా మదనపల్లె నుంచి తెప్పిస్తుండటం ఇక్కడి సాగులోపాన్ని వెల్లడిస్తోంది. స్థానికంగా పంటలేక ఇక్కడ పంటపండినపుడు ధరలు తగ్గటం, ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకున్నపుడు ధరలు పెరగడం రివాజుగా మారింది. తాము పండించిన కూరగాయలను విక్రయించే అవకాశాల్లేక చాలామంది కూరగాయల సాగును వీడుతున్నారు. ఏడాదిలో ఆయా పంటకాలాల్లో ముసురు వానాలు, ఎండవేడిమి, వడగాలులు, చలితీవ్రత, రాళ్లవానలు, బెట్ట పరిస్థితులు కూరగాయల సాగుకు ప్రతిబంధకంగా ఉన్నాయి. మరోవైపు ప్రభుత్వం ద్వారా 50 శాతం రాయితీపై కూరగాయల విత్తనాలను గత పంటకాలం వరకు ఇవ్వగా ఈసారి ఎత్తివేశారు. జిల్లాలో హరితగృహాలను 100 ఎకరాలకు విస్తరించాలని నిర్ణయించినా ఇప్పటి వరకు 15 ఎకరాల్లోనే పూర్తిచేశారు. హరిత పందిళ్లు, షేడ్‌నెట్స్ తదితరాలను రాయితీపై సకాలంలో ఇవ్వనందున, నిరుడు ఉల్లిని పండించినా ధరలేక ఈసారి చాలామంది రైతులు వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటలకు మళ్లారు. చాలామంది రైతులు వాణిజ్య పద్ధతిన పంటలను వేసి తమ ఇంటికి కావాల్సిన

(మిగతా 2లో)

సర్కారు పరంగా ఎలాంటి సాయం లేదు



- ముద్దం గంగవ్వ, మహిళారైతు

యాసంగి పంటవరకు కూరగాయలపై 50 శాతం వరకు రాయితీని ఇచ్చారు, ఉల్లి విత్తనాలను కూడా ప్రభుత్వం ద్వారా ఇచ్చారు. ఈ వానాకాలంలో సర్కారు ద్వారా ఎలాంటి విత్తనాలు ఇవ్వనందున సాగును తగ్గించాం. ఎక్కువ విస్తీర్ణంలో పంటవేస్తే ధరలేకుంటే నష్టపోతాము కాబట్టి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పందిళ్లు ఇచ్చినట్లయితే మాకు కొంత కలిసివస్తుంది. రైతు బజార్‌లో విక్రయాలకు అవకాశం కల్పించాలి.

ఏ సీజన్‌లోనూ ధరలు తగ్గడంలేదు



- వి.సంతోష్, కొనుగోలుదారు, జగిత్యాల

గతంలో కొన్నింటి ధరలు తక్కువగా, మరికొన్నింటివి ఎక్కువగా ఉంటుండగా ఇటీవల కొన్నిసీజన్లుగా ఏ రకం కూరగాయలను కొందామన్నా ధరలు అందుబాటులో ఉండటంలేదు. కూరగాయలకు ఆగస్టులో ఇంత ఎక్కువ ధరలను ఎన్నడూ చూడలేదు. ప్రస్తుతం ఉల్లిసహా కూరగాయల ధరలు అధికంగా ఉండగా సాధారణ కుటుంబాలకు ఆర్థికభారంగా మారుతుంది. కూరగాయల ధరలు నిలకడగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

పౌర సరఫరా.. ఇక పారదర్శకత



- రేషన్ దుకాణాల్లో 'ఈ-పోస్' విధానం అమలు
- మినీసూపర్ మార్కెట్లుగా చౌక ధరల దుకాణాలు
- డీలర్లకు ఆదాయం.. లబ్ధిదారులకు మేలు



జగిత్యాల పట్టణం, న్యూస్‌టుడే

చౌకధరల దుకాణాలు కొత్తహంగులు సంతరించుకోనున్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థలో వినూత్న మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రేషన్ దుకాణలను మినీ మార్కెట్లుగా మార్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ విధానం రేషన్‌డీలర్లకు లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చనుంది. ఇది వరకే నగదు రహిత సేవలను అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం తూకాల్లో మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు సాంకేతికతను వినియోగించనుంది. జిల్లాలోని పౌరసరఫరాల సేవల్లో వినూత్న మార్పులపై 'న్యూస్‌టుడే' కథనం.

జిల్లాలో మొత్తం 586 రేషన్ దుకాణాలున్నాయి. 14,688 అంత్యోదయ ఆహార భద్రత, 2,76,219 ఆహార భద్రత, 168 అన్నపూర్ణ కార్డులున్నాయి. ప్రతినెలా చౌకధరల దుకాణాల ద్వారా బియ్యం, చక్కెర, కిరోసిన్ సరకులు పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో తరచూ సరకుల

(మిగతా 2లో)



రణరంగం

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రాఘవపూర్‌లోని రెడ్డి గార్డెన్స్‌లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. సభలో కాంగ్రెస్, తెరాస నాయకుల పరస్పర వాదనలతో ఉద్రిక్తంగా మారింది. కుర్చీలు విసురుకుంటున్న దృశ్యం ఇది.

వివరాలు 10లో...

ప్రజాభిప్రాయ సేకరణ నేడు

నీరందే గ్రామాల రైతులతో సమావేశం

జగిత్యాల, న్యూస్‌టుడే: కాళేశ్వరం నీటిని రివర్స్ పంపింగ్ ద్వారా ఎస్సారెస్పీలో చేర్చే ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం కోసం గురువారం మెట్‌పల్లిలో నీటి పారుదల, పర్యావరణ అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ జరపనున్నారు. పెద్దపల్లి జిల్లాలో వివాదాస్పదంగా మారిన నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్‌రావుపేట వద్ద పంపు హౌజ్ నిర్మాణం కోసం యుద్ధ ప్రాతిపదికన 16.23 ఎకరాలు సేకరించి ఎకరానికి రూ. 10 లక్షల చొప్పున పరిహారం చెల్లించిన జిల్లా యంత్రాంగం అభిప్రాయ సేకరణకు భూ నిర్వాసితుల నుంచి ఎలాంటి వ్యతిరేకత రాకుండా పకడ్బందీగా వ్యవహరించింది. ఈ పథకం పూర్తయితే పైపులైన్ల ద్వారా జిల్లాలోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం మండలాల్లో 19,979 ఎకరాలు సాగునీరందనుంది. 21 ప్యాకేజీ కింద ఎలాంటి భూసేకరణ లేకుండానే పైపులైన్ల ద్వారా మెట్‌పల్లి మండలం వెంకట్‌రావుపేట, విట్టంపేట, మెట్టచిట్టాపూర్, రంగారావుపేట, ఆత్మకూర్,

(మిగతా 2లో)

పండే కాలం.. మండే ధరలు

(మొదటిపేజీ తరువాయి) కూరగాయలను సైతం కొనుక్కోవడం పరిస్థితికి అద్దం పడుతోంది. మరోవైపు కొందరు రైతులు కూరగాయలను పండిస్తున్నా తగిన అవగాహన, శిక్షణ లేనందున పురుగు తెగుళ్ల మందులను అవసరం కన్నా అధికంగా వాడుతున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొంటుండటం ఆందోళనకర అంశంగా ఉంది. ప్రస్తుతం ఉల్లిగడ్డలకు కిలోకు ధర రూ.308కి చేరగా టమాట రూ.58, బీర రూ.50, ఇతర అన్నిరకాల కూరగాయలు కూడా రూ.40కన్నా పైగానే ఉన్నాయి. అధిక ధరలతో వినియోగదారులు ఇబ్బందులు పడుతుండగా స్థానికంగా పంటలేక ఇక్కడి రైతులకు కూడా పెద్దగా ప్రయోజనంలేకుండా పోతోంది.

కావాలి ప్రోత్సాహం

జిల్లాలో తగినన్ని శీతల గిడ్డంగులు లేనందున రైతులు తెంపిన కాయలను వెంటనే మార్కెట్‌లో విక్రయించాల్సి ఉంటుంది. ప్రతి జిల్లా కేంద్రంలోనూ శీతల గిడ్డంగిని నిర్మించాలి. అన్ని ప్రధాన కూరగాయల మార్కెట్లలో మధ్యవర్తుల పాత్ర చాలా ఎక్కువగా ఉన్నందున రైతుబజార్‌లను నిర్మించి రైతులే నేరుగా కూరగాయలను విక్రయించేలా చర్యలు తీసుకుంటే రైతులకు కాస్తా అధికధర వస్తుంది, వినియోగదారులకూ తక్కువకు కూరగాయలు లభిస్తాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని రైతుబజార్‌ను వినియోగంలోకి తేవాలి. కూరగాయల విత్తనాలపై 50-75 శాతం రాయితీ ఇవ్వాలి, కూరగాయలను పండించే షేడ్‌నెట్లను రాయితీపై ఇవ్వాలి. హరితగృహాలను విరివిగా మంజూరివ్వాలి. నీటిపొదుపునకు ఉపకరించే బిందు, తుంపర సేద్య పరికరాలను తక్షణం మంజూరివ్వాలి. కూరగాయలను తరలించే బుట్టలు, వ్యాన్లు తదితరాలను రాయితీపై ఇచ్చినట్లయితే దీర్ఘకాలికంగా కూరగాయల సాగు పెరిగి ధరల్లో నిలకడ ఉంటుంది. రైతులకు ఆయా పంటకాలాల్లో సమస్యలను తట్టుకుని మంచి దిగుబడినిచ్చే వంగడాలను ఇవ్వాలి, రైతులకు అవగాహన కల్పించాలి. పందిరి కూరగాయల రాయితీని 50 శాతం నుంచి 25 శాతానికి తగ్గించడం రైతులను నిరాశ పరచగా ఈ రాయితీని కనీసం 75 శాతానికి పెంచాలి. ప్రతి రైతు కనీసం రెండు మూడు రకాల కూరగాయలను పండించేలా అధికారులతో అవగాహన సమావేశాలు, శిక్షణలు నిర్వహించాలి. పెద్ద గ్రామాలు, మండలాల్లో రైతుబజార్ తరహాలో మినీ కూరగాయల మార్కెట్లను ఏర్పాటు చేయాలి. అభ్యుదయ రైతుల పంటపొలాలకు శిక్షణలు, విజ్ఞాన యాత్రలకు కూరగాయల రైతులను తీసుకెళ్లాలి. అన్నింటి కన్నా ముఖ్యంగా సాగులో కనీస పెట్టుబడి చేతికందేలా నిలకడైన ధరలకు కృషిచేస్తేనే రైతులు స్థిరంగా కూరగాయలను పండించగలుగుతారు.

ఇక్కడ పంటలేనందున రప్పిస్తున్నాం

- ఎం.డి.నయీమ్, వ్యాపారి

జిల్లాలో పంటలు లేనందున ఇతర ప్రాంతాల నుంచి వ్యాన్లద్వారా కూరగాయలను తెప్పిస్తుండటంతో ధరలు ఎక్కువగా ఉంటున్నాయి. ఇతర జిల్లాల్లో పండించిన రైతులు ఎక్కువకు అమ్మడం, రవాణాలో కూరగాయలు చెడిపోవటం, నిల్వ లేనందున ఇక్కడికి వచ్చేసరికి ధరలు పెరుగుతున్నాయి. మేముకూడా ఎక్కువకే అమ్మాల్సివస్తోంది. జిల్లాలో కూరగాయల నిల్వకు తగిన వసతులను కల్పించాలి.

ప్రజాభిప్రాయ సేకరణ నేడు

(మొదటిపేజీ తరువాయి) రామలచ్చక్కపేట, జగ్గాసాగర్, కొండ్రకర్ల, మాసాయిపేట, వెల్లుల్ల, రాంచంద్రంపేట గ్రామాల్లో 12,442 ఎకరాలకు నీరందనుంది. ఇబ్రహీంపట్నం మండలంలో డబ్బా, అమ్మక్కపేట, ఎర్రాపూర్, బండ లింగాపూర్, రాజేశ్వర్‌రావుపేట, మేడిపల్లి గ్రామాల్లో 7537 ఎకరాలకు నీరందిస్తారు. ఈ విషయమై జరిగే ప్రజాభిప్రాయ సేకరణకు ఇంజినీరింగ్, పర్యావరణ అధికారులతోపాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారుఖీ తదితరులు పాల్గొంటారు. ఆయా గ్రామాల రైతుల అభిప్రాయాలను వీడియో చిత్రీకరిస్తారు. పెద్దపల్లి వివాదం నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు.

పౌర సరఫరా.. ఇక పారదర్శకత

జిల్లాలో రేషన్ దుకాణాలు	:586
రేషన్ డీలర్లు	:586
మొత్తం కార్డులు	:2,91,075
అంత్యోదయ ఆహార భద్రత కార్డులు	:14688
ఆహార భద్రత కార్డులు	:2,76,219
అన్నపూర్ణ కార్డులు	:168

(మొదటిపేజీ తరువాయి) సంఖ్య తగ్గుతూ వస్తోంది. ప్రస్తుతం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారు. కిరోసిన్, చక్కెర ఉన్నా నిబంధనల కారణంగా కొందరికే పరిమితమవుతున్నాయి. జిల్లాలో 586 మంది రేషన్‌డీలర్లున్నారు. వీరందరికీ ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ఇపీవోఎస్) యంత్రాల వినియోగంపై శిక్షణ ఇస్తున్నారు. జిల్లాలోని డీలర్లందరికీ రెండు విడతలుగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో శిక్షణనిచ్చారు. ఇది వరకే డీలర్లందరికీ ఈపాస్ యంత్రాలను ప్రభుత్వం పంపిణీ చేసింది. సరకుల సంఖ్య కుదించడంతో తమకు పనికి తగిన ఆదాయం గిట్టుబాటు కావడంలేదని శిక్షణ సమయంలోనే పలువురు డీలర్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తమకు బియ్యం కిలోకు 20పైసల చొప్పున కమీషన్ ఇస్తున్నారని ఇది తమకు ఏమాత్రం సరిపోవడం లేదని వాపోయారు. తమకు పనిభారం పెంచినా ఆదాయం కూడా పెంచే మార్గాలు చూపాలని కోరారు.

మినీసూపర్ మార్కెట్లుగా మార్చితే...

చౌకధరల దుకాణాలను మినీసూపర్ మార్కెట్లుగా మార్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనిని ఆచరణలో పెడితే రేషన్ డీలర్లకు కమీషన్ రూపంలో వచ్చే ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తేవాలని డీలర్లు కోరుతున్నారు. మినీసూపర్ మార్కెట్లను అందుబాటులోకి తెస్తే కార్డుదారులకు బియ్యంతో పాటు ఇతర సరకులు కూడా విక్రయించే అవకాశం ఉంటుంది. నిత్యావసరాల్లో ప్రధానమైన సరకులు ఒకేచోట దొరకటం ద్వారా కార్డుదారులు కూడా కొనుగోళ్లకు ముందుకువస్తారు. మరోవైపు రేషన్ దుకాణాల్లో ఎలక్ట్రానిక్ తూకాలు అమర్చడంతో తూకంలో మోసాలకు తావుండదు.

అక్రమాలకు ముకుతాడు..

చౌకధరల దుకాణాలతో ప్రభుత్వం పంపిణీ చేసే సరకులు జిల్లాలో ఉన్న లబ్ధిదారుల్లో 25 శాతం తీసుకోవడం లేదు. కేవలం తెల్లరేషన్ కార్డు (ఆహారభద్రత కార్డు) ఉంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత సాధించవచ్చనే చాలా మంది ఈ కార్డులు పొందుతున్నారు. ప్రతినెలలో జిల్లాలో 25 శాతం సరకులు పక్కదారి పడుతున్నాయని అంచనా. ఈ నేపథ్యంలోనే అక్రమాలను అరికట్టడంతో పాటు నగదు ఇబ్బందులను తీర్చేందుకు ఈపాస్ విధానం అమలు చేయాలనే ఉద్దేశంతో లబ్ధిదారుల వద్ద సమగ్రంగా వివరాలు తీసుకుంటున్నారు. వేలిముద్రతో సరకులు పంపిణీ కావడంతో మిగిలిన సరకుల లెక్క పక్కాగా ప్రభుత్వానికి డీలర్లు అప్పజెప్పాల్సి ఉంటుంది. సరకుల అక్రమాలనేవీ పూర్తిగా తగ్గిపోతాయి.

ఈపోస్ విధానం ఇలా..

సెప్టెంబర్ ఒకటి నుంచి జిల్లా వ్యాప్తంగా రేషన్ దుకాణాల్లో సరకుల పంపిణీ ఈ-పోస్ విధానంలోనే నిర్వహించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. ఈలోపు డీలర్లకు ఇదివరకే పంపిణీ చేసిన ఈపాస్ వినియోగంపై మరోసారి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించనున్నారు. ఈసాస్ యంత్రాలతోపాటు అన్ని రేషన్ దుకాణాలకు ఈనెలాఖరులోగా ఎలక్ట్రానిక్ తూకాలను ప్రభుత్వం రేషన్‌డీలర్లకు ఉచితంగా అందజేయనుంది. ఈపాస్.. వేలిముద్ర విధానంలో మొదట లబ్ధిదారుడు, కుటుంబ సభ్యుల వేలిముద్రలు సేకరిస్తారు. వేలిముద్రను యంత్రం ఆమోదిస్తే రశీదు వస్తుంది. రశీదు ఉన్నవారికే బియ్యం, చక్కెర, కిరోసిన్ పంపిణీ చేస్తారు. కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరి వేలిముద్ర సరిపోలితే సరకులు పంపిణీ చేస్తారు. ఆధార్‌కార్డు సంఖ్య ఆధారంగా ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ఏర్పాటు చేశారు. కార్డులోని కుటుంబ సభ్యులు, యజమాని ఆధారంగా అన్నింటికీ క్రోడీకరించనున్నారు. డీలర్లు స్మార్ట్‌ఫోన్‌తో పాటు అంతర్జాల కనెక్షన్, కరంటు బ్యాంకు ఖాతా తప్పనిసరిగా కలిగి ఉండాలి.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరగాలి



మాట్లాడుతున్న జేసీ



పాల్గొన్న సిబ్బంది

జగిత్యాల, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరగాలని జిల్లా ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ ముషారఫ్ అలీ అన్నారు. బుధవారం సాయంత్రం ఐఎంఏ భవన్‌లో జరిగిన వైద్యశాఖ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రసవాలకు సంబంధించి శస్త్ర చికిత్సలు పూర్తిగా తగ్గించాలని సాధారణ కాన్పులే తల్లిబిడ్డలకు ఆరోగ్యకరమన్నారు. అమ్మఒడి, కేసీఆర్ కిట్ పథకం కారణంగా ప్రభుత్వ ఆసుపత్రులకు గర్భిణుల సంఖ్య పెరిగిందని వందశాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరగాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రోత్సాహకం, ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక ఫీజులు విషయమై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. తట్టు, రుబెల్లా టీకాలు గత 5 రోజుల్లో 40 శాతం వేశారని 15 రోజుల్లో వందశాతం లక్ష్యం నెరవేర్చాలన్నారు. టీకాలపై ఎలాంటి అపోహలు వద్దని తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి వేయాలన్నారు. జిల్లా వైద్యాధికారిణి సుగంధిని, ఉప వైద్యాధికారి జైపాల్‌రెడ్డి, డీఈవో వెంకటేశ్వర్లు, డీఐవో సమీయొద్దీన్, జిల్లా కేంద్ర ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చెల్లని చెక్కుతో బాధితులు

రూ. 3 కోట్లతో ఉడాయించిన చిట్టి వ్యాపారి

జగిత్యాల : జగిత్యాలకు చెందిన ఓ చిట్టీ వ్యాపారి ఆచూకీ దొరక్కపోవడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే.. పురాణిపేటకు చెందిన ఓ వ్యాపారి ఎల్‌జీ రాం లాడ్జి సమీపంలో ఓ వస్త్ర దుకాణం నిర్వహిస్తూనే చిట్టీలు నడిపిస్తున్నారు. పలువురి నుంచి చిట్టీల రూపంలో రూ.3 కోట్లు సేకరించిన అతను గడువు ముగిసినప్పటికీ డబ్బు చెల్లించకపోగా కొందరికి చెక్కులు ఇచ్చారు. అవి చెల్లకపోవడంతో చిట్టీలు కట్టిన వారు ఒత్తిడి చేయడంతో ఈనెల 15 నుంచి కనిపించడం లేదు. అతని ఆచూకీ దొరక్కపోవడంతో చిట్టీలు కట్టిన వారు ఆందోళన చెందుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సమయాత్తం అవుతున్నారు.

మహిళలకు 'బతుకమ్మ' కానుక

చీరల పంపిణీకి మార్గదర్శకాలు జారీ ● సెప్టెంబరు 20 నుంచి 27 వరకు పంపిణీ

మేడిపల్లి, న్యూస్‌టుడే: తెలంగాణ ఆవిర్భావం అనంతరం రంజాన్, క్రిస్మస్ పండగలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం ఈ విడత మహిళలకూ కానుకలు ఇవ్వనుంది. తెలంగాణ ఆడపడుచుల సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ సందర్భంగా చీరలు పంపిణీ చేసేందుకు సమాయత్తమైంది. జగిత్యాల జిల్లాలో 3 లక్షలకు పైగా చీరలు అందజేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏయే ప్రాతిపదికన చీరలు అందజేయాలనే అంశంపై మంగళవారం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేసేందుకు సిరిసిల్ల, సూరత్ నుంచి చీరలు తెప్పిస్తున్నారు. బతుకమ్మ సందర్భంగా చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం జూన్ 28న జీవో నంబరు 151 జారీ చేసింది. ఈ మేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈవో పౌసుమి బసు లేఖ నంబరు 2666 ద్వారా మార్గ దర్శకాలు జారీ చేశారు. చీరల పంపిణీకి 18 సంవత్సరాలు నిండి ఉండాలనే నిబంధన విధించారు. 2017 ఆగస్టు 1 నాటికి 18 సంవత్సరాలు నిండి ఉన్నవారిని అర్హులుగా పేర్కొన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఇప్పటికే జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించగా గ్రామీణ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, మహిళా సంఘ సభ్యురాలు, గ్రామంలోని చౌకధరల దుకాణం డీలర్ సభ్యులుగా ఉంటారు. పట్టణ ప్రాంతాల్లో ఆయా వార్డుల బిల్ కలెక్టర్, మహిళా సంఘ సభ్యురాలు, వార్డులోని చౌకధరల దుకాణాల డీలర్ సభ్యులుగా ఉంటారు. ఆహారభద్రత కార్డులో పేరు నమోదై ఉన్న మహిళలను అర్హులుగా పరిగణిస్తారు. అంత్యోదయ, అన్న యోజన పథకంలో లబ్ధిదారులుగా ఉన్న మహిళలు కూడా అర్హులవుతారు. సెప్టెంబరు 20 నుంచి 27 వరకు చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించారు.

పకడ్బందీ పర్యవేక్షణ

.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు ఆయా అంశాలను పరిశీలించి లబ్ధిదారుల ఎంపిక నుంచి చీరల పంపిణీ వరకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. గ్రామ, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు ఏయే గ్రామాల్లో ఎప్పుడు పంపిణీ ఉంటుందో పరిశీలించాలి. పౌర సరఫరాల శాఖ నుంచి గ్రామాలు, పట్టణాల వారీగా ఆహార భద్రత కార్డులు కలిగిన వారి వివరాలు సేకరించాలి. మండల స్థాయి నోడల్ అధికారులు మండలానికి ఎన్ని చీరలు వచ్చాయి, ఎన్ని పంపిణీ చేశారనే వివరాలను నమోదు చేసేలా గ్రామీణాభివృద్ధి అధికారులు పర్యవేక్షించాలి. చీరలు పెద్దఎత్తున పంపిణీ చేయాల్సి ఉండటంతో పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

తెరపై ఈనాడు



జగిత్యాల

బాలాజీ- ఫిదా
నటరాజ్ - జయ జానకి నాయకా
దుర్గరాజ - ఆనందో బ్రహ్మ
శ్రీనివాస - లై
శ్రీరామా- నేనే రాజు నేనే మంత్రి

మెట్‌పల్లి

లక్ష్మి- జయ జానకి నాయకా
సాయికృష్ణ- నేనే రాజు నేనే మంత్రి

కోరుట్ల

లక్ష్మి- లై
కిన్నెర- నేనే రాజు నేనే మంత్రి


చెత్తను.. ఏం చేద్దాం!

✦ గుట్టలుగా పేరుకుపోతున్న నిల్వలు ✦ డంపింగ్‌యార్డుకు స్థలాల కొరత

✦ 14 నెలలుగా విద్యుదుత్పత్తి కేంద్రం మూత ✦ తాజాగా 'క్లీన్ ఎయిర్ అథారిటీ' వైపు మొగ్గు



బైపాసురోడ్డులో చెత్తతో నిండిన డంపింగ్‌యార్డు



న్యూస్‌టుడే, కార్పొరేషన్

జిల్లా కేంద్రంలోని కరీంనగర్‌లో పారిశుద్ధ్య పనుల్లో భాగంగా చెత్త సేకరణ సవాల్‌గా మారింది. రోజురోజుకు పెరుగుతున్న కాలనీలతో చెత్త సమస్య అధికమవుతోంది. సేకరించిన చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా నిర్ణీత స్థలం(డంపింగ్‌యార్డులు) వినియోగించుకోవాల్సి ఉంటుంది. పారిశుద్ధ్య పనుల నిర్వహణ నిబంధనల ప్రకారం ప్రతి 5 వేల జనాభాకు ఒక ఎకరం డంపింగ్‌యార్డు ఉండాలి. లేనట్లయితే ఆ మేరకు స్థలాలు తీసుకోవాలి. పెరుగుతున్న చెత్తతో డంపింగ్‌యార్డు నిండిపోతోంది. గుట్టలుగా పేరుకుపోయి ఇబ్బందికరంగా మారింది. దీంతో కొత్త డంపింగ్‌యార్డుల కోసం స్థల సేకరణ చేపట్టినా ఇప్పటికీ ఉపయోగించుకోవడం లేదు.

- డివిజన్లు 50
- నగర విస్తీర్ణం 23.85 చకిమీ
- నగర జనాభా (2011): 3.5 లక్షలు
- ఇళ్ల సంఖ్య 52 వేలు
- చెత్త ఉత్పత్తి (రోజుకు) : 160 మెట్రిక్ టన్నులు
- ప్రస్తుతం ఉన్న స్థలం : 17.5 ఎకరాలు
- కావాల్సిన స్థలం 45 ఎకరాలు

నగరపాలక సంస్థ పరిధిలో 45 ఎకరాల మేర చెత్త నిల్వ చేసేందుకు స్థలం కావాలని రెండేళ్ల కిందట ప్రతిపాదనలు చేశారు. అందులో భాగంగా 10 ఎకరాల స్థలాన్ని రెవెన్యూ అధికారులు కేటాయించారు. పట్టణాలకు దగ్గరగా రవాణాకు ఇబ్బంది లేని ప్రభుత్వ స్థలాలు అప్పగించాలని ఆదేశించగా.. నగరానికి ఆనుకొని ఎక్కడా ప్రభుత్వ స్థలాలు లేవు. దీంతో 15 కి.మీ దూరంలో స్థలాలు పరిశీలించినా పూర్తి స్థాయిలో సేకరణ చేయలేదు. ఈ విషయంలో పలుమార్లు పాలనాధికారికి దృష్టికి తీసుకెళ్లిన రెవిన్యూ అధికారులు మాత్రం స్థలాలు చూపడం లేదు.

పేరుకుపోతున్న నిల్వలు

నగరంలో ఇంటింటా సేకరిస్తున్న చెత్త నిల్వలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నిల్వలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. రోజుకు టన్నుల కొద్ది చెత్త బయటకు వస్తుండటంతో కనీసం చెత్తతో ప్రత్యామ్నాయంగా విద్యుత్తు తయారీకి, సేంద్రీయ ఎరువుల తయారీకి వినియోగించుకోవడం లేదు. కేంద్ర కాలుష్య నియంత్రణ సంస్థ అధ్యయనం ప్రకారం 2 లక్షల్లోపు జనాభా ఉన్న పట్టణాల్లో తలొక్కింటికి 200 గ్రాముల నుంచి 400 గ్రాముల మధ్య చెత్త ఉత్పత్తి అవుతోంది. 3 లక్షల జనాభా ఉన్న పట్టణాలు, నగరాల్లో ఒక మనిషి ద్వారా 500 గ్రాముల చెత్త ఉత్పత్తి అవుతోంది.

ప్రతి ఇంటా సేకరిస్తున్న చెత్తను తీసుకెళ్లి ఎక్కడ నిల్వ చేయాలో తెలియకుండా మారింది.. ఉన్న డంపింగ్‌యార్డు చెత్తతో నిండిపోగా.. కొత్త డంపింగ్ యార్డుకు ఇప్పటికీ చర్యలు తీసుకోకపోగా.. చెత్తను వేరు చేసి విద్యుదుత్పత్తి కేంద్రానికి తరలించే అవకాశం సైతం లేకుండా పోతోంది. ఉన్న అవకాశాలు వినియోగించుకోలేనిపరిస్థితి ఉండగా తాజాగా సర్కార్ 'క్లీన్ ఎయిర్ అథారిటీ' ఏర్పాటు చేసేందుకు మొగ్గు చూపడం చూస్తే ఆచరణలో ఎంతవరకు సఫలీకృతం అవుతుందనేదీ ప్రధాన ప్రశ్న..



వీధుల్లో సేకరిస్తున్న చెత్త

14 నెలలుగా మూత

ఉమ్మడి జిల్లా పరిధిలోని సుల్తానాబాద్ మండలంలోని సుగ్లాంపల్లిలో చెత్తతో విద్యుత్తు తయారీ కేంద్రం ఉండగా అందులో కొన్నేళ్ల పాటు మున్సిపాలిటీల నుంచి చెత్తను సేకరించారు. సేకరించిన చెత్తతో విద్యుత్తు తయారు చేస్తుండగా టారీఫ్ విషయంలో ప్రభుత్వంతో గిట్టుబాటు కాకపోవడం, నిర్వహణ భారం కావడంతో 14 నెలలుగా మూత పడింది. ఇప్పుడు ఆ విద్యుత్తు తయారీ కేంద్రంలో కార్మికులు సైతం లేకుండా పోయారు.



పని చేయని విద్యుదుత్పత్తి కేంద్రం

సిద్ధమవుతున్న కొత్త ప్రతిపాదనలు

కాలుష్యానికి కారణంగా మారుతున్న చెత్తను వేరు చేయడానికి, తిరిగి ఉపయోగించుకోడానికి జపాన్‌లోని టోక్యో మాదిరిగా చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేసే కేంద్రాలు ఏర్పాటు చేయాలని సర్కారు భావిస్తోంది. క్లీన్ ఎయిర్ అథారిటీ పేరుతో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ దీనిపై కసరత్తు చేస్తుండగా.. ఆచరణలో ఎంతవరకు అమలు చేస్తారనేది తెలియడం లేదు. ఇప్పటికే విద్యుదుత్పత్తి కేంద్రం ఉండగా విద్యుత్తు కొనుగోలు చేయకపోవడంతో అదీ మూత పడింది.

పరిశీలనకే పరిమితం

కరీంనగర్‌లో నలు వైపులా నాలుగు డంపింగ్‌యార్డులు అవసరమవుతాయని నగరపాలక నిర్ణయించి ఆ స్థలాలు కూడా పరిశీలించారు. కమాన్‌పూర్ దగ్గర 10 ఎకరాలు, ముగ్దుంపూర్ శివారులో 10 ఎకరాలు స్థలాన్ని ఇవ్వడానికి రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. వీటితో పాటు బద్ధిపల్లి, సిరిసిల్ల రోడ్డులో, చొప్పదండి వైపు ప్రభుత్వ స్థలాలపై అధికారులు గుర్తించారు. ఒక్క ముగ్దుంపూర్ మినహాయిస్తే ఎక్కడా అనుకూల స్థలం లభించలేదు.

నిధులు సరే.. పనులేవీ?

ముగ్దుంపూర్‌లో పదెకరాల స్థలాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇంకేముంది రూ.కోటితో ఆధునాతన డంపింగ్‌యార్డుగా మార్చాలని ప్రణాళికలు తయారు చేశారు. ముందుగా చుట్టు ప్రహరీ, తర్వాత మొక్కలు, పూలమొక్కలు నాటించడం, ఎటుచూసినా పచ్చదనం ఉట్టిపడేలా తీర్చిదిద్దేందుకు నిర్ణయించారు. ఎలాంటి దుర్వాసన రాకుండా, దోమలు రాకుండా ఉండేందుకు, చెత్త నిల్వలు పేరుకు పోకుండా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అవసరమైతే శుభకార్యాల విందులు, అల్పాహార విందులు జరిగేలా డంపింగ్‌యార్డు ఉండాలని నిర్ణయించినా ఇప్పటికీ అడుగు పడటం లేదు.

చెత్తను తగ్గించడమే ప్రధాన లక్ష్యం

- కె.శశాంక, కమిషనర్, నగరపాలిక

ఇళ్ల నుంచి వస్తున్న చెత్తను ఎక్కడికక్కడే వేరు చేయడం, డంపింగ్‌యార్డులకు వచ్చేసరికే అదీ పూర్తిగా తగ్గించుకునేందుకు ప్రత్యామ్నాయ చర్యల వైపు ఆలోచన చేస్తున్నాం.. తడిపొడి వేరు చేయడం, పొడి నుంచి మళ్లీ వేరు చేయడం వంటి విషయాలపై చర్యలు ప్రారంభించాం. దశలవారీగా చెత్త తగ్గిస్తాం.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ దినోత్సవ వేడకల సందర్భంగా ప్రదానం చేసే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం జిల్లాలోని ఎంఈవోలు కేడర్ వారీగా దరఖాస్తులను పంపించాలని జిల్లా విద్యాధికారి పి.రాజీవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్యానల్ గ్రేడ్ ప్రధానోపాధ్యాయులు 1, స్కూల్ అసిస్టెంట్ 2, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు 1, ఫిజికల్ డైరెక్టర్-పీఈటీ 1, ఎల్‌పీటీ-టీపీటీ 1, ఎస్‌జీటీ లేదా సమాన కేడర్ 2 చొప్పున అర్హులైన వారి నామినేషన్లను పంపించాలని సూచించారు. నామినేషన్లను ఎంఈవోలు సీల్డ్ కవర్ ద్వారా నిర్ణీత నమూనాలో ఈనెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు తమ సిఫారసు ద్వారా పంపాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు వారి పాఠశాల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం, హరితహారం, విద్యార్థుల సంఖ్య పెంచడం, స్వచ్ఛ విద్యాలయం మొదలైన అంశాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో పీఈటీ లేకుంటే మరో ఉపాధ్యాయున్ని అవార్డు కోసం నామినేషన్‌ను పరిశీలిస్తామని తెలిపారు.

చట్టబద్ధంగా విచారణ జరపాలి : మృత్యుంజయం

కరీంనగర్ పట్టణం, న్యూస్‌టుడే : కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ సంఘటనపై చట్టబద్ధంగా విచారణ జరిపించి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలతో కలిసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను తెలపడానికి వెళ్తే అధికార పార్టీకి తొత్తులుగా పోలీసులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మాజీ మంత్రి డి.శ్రీధర్‌బాబు, తెపీసీసీ ప్రధాన కార్యదర్శి హర్కాల వేణుగోపాల్‌రావుతో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలపై దాడికి దిగి అరెస్టు చేయడం ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని, దాడిని ఖండిస్తున్నట్లు వివరించారు. ఈ విషయంలో జిల్లా పాలనాధికారి పూర్తిగా విఫలమయ్యారనే దానికి ఇది నిదర్శనమని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ మళ్లీ నిర్వహించాలని కోరారు.

పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

తెదేపా జిల్లా అధ్యక్షుడు విజయరమణారావు



పత్తి పంటలను పరిశీలించి, మాట్లాడుతున్న విజయరమణారావు

ఓదెల, న్యూస్‌టుడే: నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు డిమాండ్ చేశారు. మండలంలోని గూడెం, మడక, జీలకుంట గ్రామాలలో వర్షాలకు నష్టపోయిన పత్తి పంటను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. నకిలీ విత్తనాలను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో గులాబీ పురుగు సోకి, వేరు, ఎండు తెగుళ్లు సోకి పత్తి ఎండిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వందలాది ఎకరాల్లో పంట పాడైపోతున్నా అధికారులు, పాలకులు రైతుల వంక కన్నెత్తి చూడటం లేదన్నారు. తెగుళ్లను అరికట్టేందుకు అన్నదాతకు అవసరమైన సలహాలు, సూచనలు అందించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పత్తి పంట నష్టపోయిన అనేక మంది రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైన అధికారులు, శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి తెగుళ్లను నివారణకు రైతులకు సూచనలు ఇవ్వాలన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నపుడు నీలం, ఫైలిన్ తుఫాన్‌లో భాగంగా పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించానన్నారు. ఇన్‌పుడ్ సబ్సిడీ కింద రూ.750 కోట్లు రైతాంగానికి ఇవ్వాల్సి ఉన్నా ఆ నిధులను పక్కదారి పట్టించారని తెలిపారు. నియోజకవర్గంలో మూడేళ్ల కాలంలో పంట నష్టపోయిన రైతాంగానికి ఎమ్మెల్యే నష్టపరిహారం అందిచలేదన్నారు. పంట నష్టపోయిన వారికి ఎకరాకు రూ.20వేల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంట రాములు, నాయకులు ఇంద్రరెడ్డి, సాగర్‌రెడ్డి, బోంగోని శ్రీనివాస్, నీర్ల శ్రీనివాస్, పడాల రాజు, సంపత్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, అరెల్లి వెంకటేష్, ముధుసూదన్‌రెడ్డి, మార్క రాంప్రసాద్, చొప్పరి రాజయ్య, అంకం రమేష్, కిషన్, కర్ర శ్రీధర్, రవీందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మంచి కవిత్వానికి ప్రచారం కల్పించాలి

దాస్యం వెంకటస్వామి స్మారక పురస్కార సభలో నందిని సిధారెడ్డి



సినీ గీత రచయిత మల్లిక్‌కు పురస్కారం ప్రదానం చేస్తున్న నందిని సిధారెడ్డి, కవులు

కరీంనగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: నేటి సమాజంలో వరదలా సాహిత్యం పుట్టుకొస్తుంది.. దీన్ని ఎవరూ కాదనలేం.. అయితే మంచి కవిత్వాన్ని ప్రోత్సహించి ప్రచారం కల్పించాల్సిన బాధ్యత సాహితీ సంస్థలపై ఉందని తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ నందిని సిధారెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక వాగేశ్వరి కళాశాల సమావేశ మందిరంలో సమైక్య సాహితీ ఆధ్వర్యంలో దాస్యం వెంటకస్వామి స్మారక రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని సినీ గీత రచయిత మౌనశ్రీ మల్లిక్‌కు ప్రదానం చేసి మాట్లాడారు. రచయితలకు పురస్కారాలు ఒకింత ప్రేరణ, ఆహ్లాదాన్ని కల్గిస్తాయని, అయితే మొత్తం సాహిత్యాన్ని తీసుకొచ్చేందుకు దోహదపడవన్నారు. స్వచ్ఛతలేని కవుల సంఘం మాత్రం ఒకరికొకరు పురస్కారాలు ఇచ్చుకొని ప్రాచుర్యం కల్పించుకుంటున్నారని, దీంతో మంచి సాహిత్యం రాకుండా పోతుందనే ఆందోళన కల్గిస్తోందన్నారు. ఇప్పటికైనా మంచి కవిత్వానికి ప్రచారం జరిగితే మరికొందరు స్వచ్ఛత వైపు అడుగులు వేసేందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమానికి సమైక్య సాహితీ అధ్యక్షుడు మాడిశెట్టి గోపాల్ అధ్యక్షత వహించగా పురస్కార గ్రహీత మౌనశ్రీ మల్లిక్, పురస్కార ప్రదాత దాస్యం సేనాధిపతి, డాక్టర్ గండ్ర లక్ష్మణ్‌రావు, సాహితీ గౌతమి కార్యదర్శి గాజుల రవీందర్, కె.ఎస్. అనంతాచారి, గజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పురస్కార పుస్తకం 'తప్త స్పృహ'ను డాక్టర్ కలువకుంట రామకృష్ణ సమీక్షించారు.

జగిత్యాల

మండల స్థాయి క్రీడా పోటీలు లక్ష్మీపూర్‌లో

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: జగిత్యాల మండల స్థాయి క్రీడా జట్ల ఎంపిక పోటీలు జగిత్యాల మండలం లక్ష్మీపూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎంఈవో గాయత్రి తెలిపారు. ఈ నెల 30, 31 తేదీల్లో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్ పోటీలు జరుగుతాయని గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

అలరించిన స్వాగత వేడుకలు

జగిత్యాల విద్యానగర్, న్యూస్‌టుడే: జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఎస్‌కెఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థుల స్వాగత వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో ఉప ప్రధానాచార్యుడు ఎ.అశోక్, రాంకిషన్, చంద్రయ్య, రాధాకిషన్ పాల్గొన్నారు.

గణేశ్ మండపాలకు అనుమతి తీసుకోవాలి

జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే: జిల్లాలోని గణేశ్ మండపాల నిర్వాహకులందరూ తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, అనుమతి లేకుండా విద్యుత్తును వాడితే తగిన చర్యలు తీసుకుంటామని విద్యుత్తు శాఖ జిల్లా అధికారి ఎన్.శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లాలోని గణేశ్ మండపాలకు విద్యుత్తు ఇవ్వడంపై బుధవారం అధికారులతో సమీక్షించారు. విగ్రహాలను ప్రతిష్ఠించి ఉత్సవాలు జరిపేవారు విద్యుత్తు కనెక్షన్ నిమిత్తం ఆయా ప్రాంతాల్లోని విద్యుత్తు కార్యాలయాల్లో సంప్రదించి డబ్బులు చెల్లించాలన్నారు. లోడ్ వివరాల ప్రకారం ఛార్జీలను ఒక కిలోవాట్‌కు రూ.1,406, 1-1.5 కేవీకి రూ. 2,085, 1.5-2.0 వరకు రూ. 2,745, 2.0 కేవీనుంచి పైన ప్రతి కేవీకి రూ.1,406 చొప్పున అదనంగా చెల్లించి రసీదులను పొందాలన్నారు. విద్యుత్తు శాఖ నుంచి అనుమతి లేకుండా, అనధికారికంగా విద్యుత్తును వాడినట్లయితే గణేశ్ మండపాల నిర్వాహకులతో పాటుగా విద్యుత్తు దీపాలు అమర్చేవారిపైనా చర్యలను తీసుకుంటామన్నారు. అధికారులు వారిపరిధిలో విద్యుత్తు సరఫరా ఇవ్వడానికి, అనుమతిలేని విద్యుత్తు వాడకం నిలిపివేతకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

కలెక్టర్ డాక్టర్ శరత్

జగిత్యాల, న్యూస్‌టుడే: హరితహారం కింద శాఖల వారీగా లక్ష్యం సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లాలోని అధికారులతో దృశ్యమాధ్యమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నాటిన మొక్కలకు జియోట్యాగింగ్ చేసి రక్షణ దళాలను భాగస్వామ్యం చేయాలన్నారు. అన్ని శాఖలు కచ్చితంగా వందశాతం మొక్కలు నాటాల్సిందేనన్నారు. జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలకు చెత్త తరలింపునకు రిక్షాలు ఇచ్చామని ఉపాధి హామీ కింద ఒక వ్యక్తిని నియమించి డంపింగ్ యార్డులకు చెత్త తరలించాలన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, చౌక ధరల దుకాణాలు తనిఖీ చేసి లోపాలపై నివేదికలిస్తే బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి 15 రోజులకు తనిఖీలపై సమీక్ష ఉంటుందని కలెక్టరేట్‌లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని కలెక్టర్ అన్నారు.

జగిత్యాల గ్రామీణం: జిల్లాలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు 1.35 కోట్ల మొక్కలు నాటాల్సి ఉండగా 80 లక్షల మొక్కలు నాటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ స్పష్టం చేశారు. జగిత్యాల మండలం లక్ష్మీపూర్‌లో బుధవారం హరితహారం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. నల్లగుట్ట సమీపం నుంచి గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమానికి విద్యార్థులు, గ్రామస్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐకేపీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆర్డీవో నరేందర్, గ్రామీణ తహసీల్దారు మధుసూదన్, ఎంపీడీవో శ్రీలతారెడ్డి, సర్పంచి పన్నాల సరిత స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సారంగాపూర్: హరితహారంలో నాటిన ప్రతి మొక్క సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని మండల ప్రత్యేకాధికారి, డీఎఫ్‌వో రమేష్ పేర్కొన్నారు. బుధవారం సారంగాపూర్ మండలంలోని కోనాపూర్‌లో హరితహారంలో నాటిన మొక్కలు పరిశీలించారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండంలోని పలు గ్రామాల్లో గ్రీన్ డే కార్యక్రమం నిర్వహించి నాటిన మొక్కలకు నీటిని అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు వసంత, రాజేందర్, మండల పర్యవేక్షకుడు వేణుమాధవ్, ఏపీఎం ఓదెల గంగాధర్, ఏపీవో శ్రీనివాస్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాల(రాయికల్): మండలంలోని ఇటిక్యాల గ్రామంలోని రహదారుల వెంబడి అధికారులు బుధవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దారు చంద్రప్రకాష్, ఎంపీడీవో బాలె శివాజీ, సర్పంచి నిరటి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు ఎముల సింధూజ, కార్యదర్శి నవీన్ గ్రామస్థులు తదితరులున్నారు.



మొక్కకు నీరు పోస్తున్న కలెక్టర్ శరత్

రాయికల్: గీత కార్మికులకు ఉపాధి కోసమే ఈత మొక్కల పంపిణీ చేశామని ఆబ్కారీ శాఖ సూపరింటెండెంట్ పి.శ్రీధర్ అన్నారు. బుధవారం మండలంలోని ఇటిక్యాల, ఉప్పుమడుగు గ్రామాలలో గీత కార్మికుల భూములలో ఈత మొక్కలను నాటారు. కార్యక్రమంలో ధర్మపురి ఆబ్కారీ ఎస్ఐ గజేందర్, ఇరు గ్రామాల గీత కార్మికులు తదితరులున్నారు.

బహుజనులు హక్కులను తెలుసుకోవాలి

జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే: బహుజనులు తమ హక్కులను తెలుసుకుని వినియోగించుకోవాలని బహుజన హక్కుల సంరక్షణ సమితి జగిత్యాల అధ్యక్షుడు కొమ్ము శేఖర్ పేర్కొన్నారు. బుధవారం జగిత్యాలలో కార్యకర్తల సమావేశాన్ని జరిపారు. చాలా రంగాల్లో వెనకబడి ఉన్న బహుజనులకు తమ హక్కులను తెలిపేందుకు సంరక్షణ సమితి కృషి చేస్తుందన్నారు. జిల్లపెల్లి రవి, నల్లాల దుర్గప్రసాద్, చిప్పకుర్తి శ్రీనివాస్, పొడేటి లక్ష్మణ్, ప్రశాంత్, గంగాధర్, స్వామి, రాజేందర్, విక్రమ్, రాజు తదితరులున్నారు.

మూడు గ్రామాల్లో అధికారుల తనిఖీలు

రాయికల్, న్యూస్‌టుడే: మండలంలోని వస్తాపూర్, దావన్‌పల్లి, వడ్డెలింగాపూర్ గ్రామాలలో బుధవారం అధికారులు ప్రభుత్వ పథకాల పనితీరుపై తనిఖీలు నిర్వహించారు. గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను పరిశీలించి సమస్యలు తెలుసుకున్నారు. హరితహారంలో నాటిన మొక్కలకు నీటిని అందించారు. కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర్లు, తహసీల్దారు చంద్రప్రకాష్, ఎంపీడీవో బాలె శివాజీ, ఏఈ ప్రసాద్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

జగిత్యాల ధరూర్‌క్యాంపు, న్యూస్‌టుడే: జిల్లాలో గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించే మండపాలకు ఉచిత విద్యుత్తునివ్వాలని శివసేనపార్టీ జిల్లా అధ్యక్షుడు భూమి రమణకుమార్ కోరారు. బుధవారం జగిత్యాలలోని బీఎంఎస్ కార్యాలయంలో జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశం జరిపారు. నిర్వాహకులు శాస్త్రయుక్తంగా ఉన్న విగ్రహాలనే ప్రతిష్ఠించాలని, భక్తిపాటలను మాత్రమే వేయాలని కోరారు. గణేష్ మండపాలపై ఆంక్షలను విధించడం వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటాయన్నారు. జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు వట్టం రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శులు గోలి మల్లారెడ్డి, సాందరి కారి సురేశ్, ఇట్టె రాజు, బాలె రమేశ్, దివాకర్, సిద్ధార్థ్, నవీన్ తదితరులున్నారు.



ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నాచేస్తున్న విద్యార్థులు

సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలోని పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.డి.అక్రమాలిక్ డిమాండ్ చేశారు. బుధవారం జగిత్యాలలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నాచేశారు. కేజీటుపీజీ విద్యను అమలు చేయాలని, గుర్తింపులేని ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ వసతిగృహాల సంఖ్యను పెంచి పేద విద్యార్థుల చదువుకు అవకాశం కల్పించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్థి యాజమాన్య వసతిగృహాలను ఏర్పాటు చేయాలని, వసతిగృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని కోరారు. మహేశ్, అజీజ్, రాజేశ్, సాజిద్, కరుణాకర్ తదితరులున్నారు.

క్లస్టర్ వారీగా రైతులకు సేవలు

రాయికల్,న్యూస్‌టుడే: మండలంలోని రైతులకు క్లస్టరు వారీగా ఇకపై సేవలు అందనున్నాయని మండల వ్యవసాయాధికారి అనిల్ అన్నారు. అల్లీపూర్ గ్రామంలో క్లస్టరు భవన నిర్మాణానికి బుధవారం స్థలాన్ని పరిశీలించారు. మండలంలోని ఇటిక్యాల, ధర్మాజిపేట, భూపతిపూర్, రాయికల్(అల్లీపూర్) క్లస్టరుగా గ్రామాలలో ఏఈవో భవనంతో పాటు గిడ్డంగి నిర్మాణం చేపడతామని రైతులకు అందుబాటులో వ్యవసాయాధికారులు ఉంటారన్నారు. నాలుగు గ్రామాలలో స్థలాన్ని పరిశీలించామని త్వరలోనే నిర్మాణాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు తదితరులు ఉన్నారు.

మట్టి ప్రతిమలు పంపిణీ

గోపాల్‌రావుపేట(జగిత్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: జగిత్యాల మండలం గోపాల్‌రావుపేట ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేసి గ్రామస్థులకు పంపిణీ చేశారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులతో కలిసి విగ్రహాలను పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనిత, రవీందర్‌రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగిత్యాల వాణిజ్యం: జగిత్యాలలోని శ్రీవైష్ణవి డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులు మట్టితో గణేశుడి విగ్రహాలను తయారు చేసి భక్తులకు పంపిణీ చేశారు. కళాశాల కరస్పాండెంట్ చెటిపెల్లి సుధాకర్, డైరెక్టర్ చిట్ల సుధీర్, వెంకటరమణ, ఏవో కిరణ్, హరీష్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. జగిత్యాలలోని యూరో కిండర్ గార్టెన్ పాఠశాలలో ఈనెల 24న మట్టితో తయారు చేసిన గణేశ్ విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తామని, భక్తులు వినియోగించుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ ఎ.శ్యామ్ సూచించారు.

జగిత్యాల విద్యానగర్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా జగిత్యాల పట్టణంలోని బల్దియా ఆధ్వర్యంలో గడియారం వద్ద ఈ నెల 24, 25న రెండు రోజుల పాటు మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు బల్దియా అధ్యక్షురాలు టి.విజయలక్ష్మి చెప్పారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాలకు బదులు భక్తులు మట్టి గణపతి విగ్రహాలను స్వీకరించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు.

గణేష్‌పల్లెలో వృద్ధుడి ఆత్మహత్య

సారంగాపూర్, న్యూస్‌టుడే: సారంగాపూర్ మండలం పోతారం శివారులోని గణేష్‌పల్లెలో ఓ వృద్ధుడు కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు స్టేషన్‌హౌజ్ అధికారి బేగ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గోగుల పెద్ద లస్మయ్య(70) అనే వృద్ధుడు గత కొంతకాలంగా కడుపునొప్పి, కాళ్ల నొప్పులతో బాధపడుతున్నాడు. ఎన్ని ఆస్పత్రులు తిరిగినా వ్యాధి నయం కాకపోవడంతో మంగళవారం రాత్రి కడుపునొప్పి తీవ్రంగా రావడంతో బాధ భరించలేక ఇంటి సమీపంలో పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన లస్మయ్య కుమారుడు లక్ష్మన్ వెంటనే జగిత్యాల ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

క్రీడలతో ఆత్మవిశ్వాసం

జగిత్యాల విద్యానగర్, న్యూస్‌టుడే: క్రీడలు ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని నియోజకవర్గ తెరాస ఇన్‌ఛార్జి, డాక్టర్ ఎం.సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో రూ.12 వేల విలువైన క్రీడా దుస్తులను విద్యార్థినులకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి.చంద్రకళ, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గోశాలలో ఎస్పీ పూజలు

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: జగిత్యాల మండలం తాటిపల్లి గోశాలలో బుధవారం జిల్లా ఎస్పీ అనంతశర్మ హరితహారం కార్యక్రమం నిర్వహించారు. గోశాల నిర్వాహకులతో కలిసి 100 మొక్కలు నాటారు. అనంతరం గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట డీఎస్పీ కరుణాకర్, ధర్మపురి, మల్యాల సీఐలు శ్రీనివాస్, కృపాకర్, రూరల్, ఆర్ఎస్ఐలు కిరణ్‌కుమార్, నవీన్ పాల్గొన్నారు.

లారీ ఢీకొని డ్రైవర్‌కు గాయాలు

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: జగిత్యాల మండలం తాటిపల్లి సమీపంలో కాలువ పనులు చేస్తుండగా లారీ ఢీకొని జేసీబీ డ్రైవర్ చిలువేరి సురేశ్ అనే వ్యక్తి గాయపడినట్లు జగిత్యాల రూరల్ ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

తెరాస యువజన విభాగం మండల అధ్యక్షునిగా అనిల్

రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే: తెరాస యువజన విభాగం రాయికల్ మండల అధ్యక్షునిగా రెండవ సారి రాయికల్‌కు చెందిన ఎలిగేటి అనిల్‌ను నియమించినట్లు తెరాస నియోజకవర్గ బాధ్యుడు డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. ఉపాధ్యక్షునిగా గెల్లె రమేష్, తొగిటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా బెక్కం తిరుపతి, సహాయ కార్యదర్శిగా మోత్కూరి కృష్ణ, చాంద్‌పాషా, కోశాధికారిగా సురతాని మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ముల్క జలేందర్, గాండ్ల అంజిత్, నాగిరెడ్డి సాయి, బెజ్జంకి సాయిలతో పాటు యువకులతో కార్యవర్గాన్ని ప్రకటించారు.



ఎలిగేటి అనిల్

సీపీఎస్ రద్దుచేసే వరకు పోరాటం

జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే: నూతన పింఛను విధానానికి వ్యతిరేకంగా ఈనెల 28న జిల్లా కేంద్రంలో ర్యాలీ ఉంటుందని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుంగూరి సురేశ్, కట్టా రవీంద్రాచారి తెలిపారు. సెప్టెంబరు 1న మిలాప్ దివస్‌కు ఎస్టీయూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. సెప్టెంబరు 1న ఉద్యోగులు, ఉపాధ్యాయులు సామూహిక సెలవుపెట్టి జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాకు హాజరు కావాలని కోరారు.

జగిత్యాల

దేహదారుఢ్యం.. ఉన్నత లక్ష్యం

జగిత్యాల క్రీడావిభాగం, న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి యువకులు. అయితేనేం తమకు ఇష్టమైన రంగంలో రాణించేందుకు దీక్షగా సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారు. చదువు, ఉపాధి అంశాలతో పాటు దేహదారుఢ్యం పెంపొందించుకునే దిశగా కృషి చేస్తున్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు యువకులు దేహదారుఢ్య పోటీల్లో రాణిస్తున్న తీరుపై 'న్యూస్‌టుడే' కథనం



కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న ఈశ్వర్

మిస్టర్ తెలంగాణ కావాలని..



జగిత్యాల పట్టణానికి చెందిన ఎ.ఈశ్వర్‌కు మొదటి నుంచి ఆరోగ్య సంరక్షణతో పాటు దేహదారుఢ్యంపై మక్కువ. తండ్రి పోశెట్టి చిరువ్యాపారి కాగా, తల్లి మరియమ్మ గృహిణి. టిఫిన్ సెంటర్ నిర్వహిస్తూ మరో వైపు వ్యాయామంపై దృష్టి సారించాడు. గత ఏడేళ్లుగా ప్రతి రోజు జిమ్‌లో వ్యాయామం చేస్తూ దేహదారుఢ్య పోటీల్లో పాల్గొంటున్నాడు. ఇటీవల జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో మిస్టర్ జగిత్యాలగా ఎంపికయ్యాడు. మిస్టర్ తెలంగాణగా ఎంపికై కండల వీరునిగా గుర్తింపు సాధించాలనేదే ఆశయమని పేర్కొన్నాడు.

మార్గదర్శకంగా నిలిచేందుకే!



జగిత్యాల పట్టణానికి చెందిన బి.రత్నంకు మొదటి నుంచి చదువుతో పాటు మరే ఇతర రంగంలో రాణించాలని తపన. తండ్రి నంద్య రైతు కాగా, తల్లి దూరమవడంతో తండ్రి చేదోడువాదోడుగా ఉంటూనే దేహదారుఢ్యం పెంపొందించడంపై దృష్టి సారించాడు. గత ఆయిదేళ్లుగా క్రమం తప్పకుండా రోజూ రెండు గంటల పాటు వ్యాయామం చేస్తూ పోటీలకు అనుగుణంగా కండలను పెంచేందుకు కృషి చేస్తున్నాడు. జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీల్లో మొదటి సారి పాల్గొని కాంస్య పతకం సాధించి ప్రతిభను చాటుకున్నాడు. ఫిట్‌నెస్‌తో పాటు, ఇతరులకు మార్గదర్శకంగా నిలవడం లక్ష్యమని పేర్కొన్నాడు.

మిస్టర్ ఇండియా ఆశయం



జగిత్యాల పట్టణానికి చెందిన ఎం.డి.తౌఫిక్‌కు బాల్యం నుంచి చదువుతో పాటు దేహదారుఢ్యంపై మక్కువ. తండ్రి దివంగత ఎం.డి.లియాఖ్ అలీ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి కాగా, తల్లి సలీమా బేగం గృహిణి. బీఏ పూర్తి చేసిన తౌఫిక్ గత ఆరేళ్లుగా వ్యాయామం చేస్తుండగా, జిల్లా స్థాయి పోటీల్లో మిస్టర్ జగిత్యాలగా నిలిచి ప్రతిభను చాటుకున్నాడు. శిక్షకుడు రామాంజేయులు వద్ద దేహదారుఢ్యం పెంపు కోసం మెలకువలు నేర్చుకుంటూ ప్రతి రోజు రెండు గంటలు సాధన చేస్తున్నాడు. ఎప్పటికైనా మిస్టర్ ఇండియాగా నిలవాలనే లక్ష్యమని పేర్కొన్నాడు.

ఉన్నత పోలీసు ఉద్యోగం కోసం



జగిత్యాల పట్టణానికి చెందిన బి.మణిసాయి బీఎస్సీ స్టాట్స్‌లో పట్టా సాధించడంతో పాటు, తనకు మొదటి నుంచి ఇష్టమైన దేహదారుఢ్యంపై దృష్టి సారించాడు. తండ్రి సత్యనారాయణ వ్యాపారి కాగా, తల్లి భారతి గృహిణి. దేహదారుఢ్యం పెంపొందించుకునేందుకు కేవలం ఏడాది నుంచి వ్యాయామం చేస్తున్న మణిసాయి జిల్లా స్థాయి పోటీల్లో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం అందుకున్నాడు. బాడీ ఫిట్‌నెస్‌తో పాటు తక్కిన అంశాల్లోనూ పట్టు సాధించి ఉన్నత పోలీసు ఉద్యోగంలో స్థిరపడటం లక్ష్యమని పేర్కొన్నాడు.

ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా వేణుమాధవ్

బీర్‌పూర్, న్యూస్‌టుడే: సారంగాపూర్ మండల ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా వేణుమాధవ్‌కు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఎంపీడీవో పుల్లయ్య కూతురు వివాహం ఉండటంతో వారం రోజులపాటు సెలవుపై వెళ్లారు.

పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా రాంరెడ్డి

సారంగాపూర్ : సారంగాపూర్ మండల పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడిగా వేముల రాంరెడ్డి(కోనాపూర్)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా అనుమల్ల నరేందర్(రేచపల్లి), అసోసియేట్ అధ్యక్షులుగా పింగిళి సుధాకర్‌రెడ్డి(రేచపల్లి), మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా బోగ నాగారాణి(కొత్తపల్లి)లను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కొత్త వంశీ(లచ్చక్క పేట), రుద్రవరపు దేవరాణి(సారంగాపూర్), కార్యదర్శులుగా దేవరం రాజేంద్రప్రసాద్(పోతారం), అసావత్ అనూష(కోనాపూర్)లను ఎన్నుకున్నారు.

భూపతిపూర్‌లో వ్యక్తి ఆత్మహత్య

రాయికల్, న్యూస్‌టుడే: మండలంలోని భూపతిపూర్ గ్రామంలో వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. రాయికల్ ఎస్ఐ శివకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అమరగొండ గంగరాజం(48) భార్య గత ఏడాది క్రితం మృతి చెందగా కొడుకు భూమేష్ దాతల సాయంతో బాసర ట్రిపుల్‌ఐటీలో చదువుతున్నాడు. ఇంట్లో గత కొంత కాలంగా ఒంటరిగా ఉంటున్న గంగరాజం భార్య మృతితో పాటు తన వద్ద ఎవరూ లేరనే ఒంటరితనం భరించలేక గత రెండు రోజుల క్రితం ఇంట్లోని వెనక గదిలో ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. బుధవారం ఇంట్లోంచి దుర్వాసన రావడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు గంగరాజం తమ్ముడు గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పలువురి బైండోవరు

రాయికల్ : చవితి, బక్రీద్ పండుగ నేపథ్యంలో రాయికల్ మండలంలోని ఆయిదుగురు వ్యక్తులను బుధవారం బైండోవరు చేసినట్లు ఎస్ఐ శివకృష్ణ తెలిపారు. గొలుసు దుకాణాలు నిర్వహించకుండా తహసీల్దారు చంద్రప్రకాష్ ఎదుట రూ.1లక్ష పూచీకత్తుకు బైండోవరు చేశామని పేర్కొన్నారు.

జగిత్యాల గ్రామీణం : నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తగా 14 మందిని తహసీల్దారు మధుసూదన్ ముందు బైండోవర్ చేసినట్లు జగిత్యాల రూరల్ ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. బైండోవర్ చేసిన వారిలో లక్ష్మీపూర్‌కు చెందిన ఏడుగురు, మోతెకు చెందిన ఏడుగురు ఉన్నట్లు పేర్కొన్నారు.

ఉపాధ్యాయులతోనే దేశభవిష్యత్తు

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయుల కృషి మరవలేనిదని తెరాస నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల మండలం మోరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సురేందర్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కాగా, అదే గ్రామం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జూపాక సుదర్శన్ పంద్రాగస్టు రోజున హరిత మిత్ర అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా అందుకోవడంపై పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంజయ్‌కుమార్ ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. అనంతరం గ్రామంలో హరితహారం కార్యక్రమంలో పాల్గొని 100 మొక్కలు నాటారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు పెండెం నాగలక్ష్మి, సర్పంచి పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు సునీతా, మోహన్‌రెడ్డి, లింగారెడ్డి, గంగారాం, గంగాధర్, రాజం, విద్యాకమిటీ ఛైర్మన్ హన్మండ్లు, ప్రధానోపాధ్యాయులు మురళిమనోహర్, మూర్తి పాల్గొన్నారు.



అవార్డు సాధించిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

కవులు, కళల కాణాచి తెలంగాణ

జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రం కవులు, కళాకారులు, కళలకు కాణాచి అని ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ జైశెట్టి రమణయ్య పేర్కొన్నారు. ఈనెల 28న జగిత్యాలలోని గీతాభవన్‌లో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ జాగృతి కవితాంజలి పోస్టర్‌ను బుధవారం జగిత్యాలలో ఆవిష్కరించారు. కవులకు ఆదరణ కల్పించాలనే ఉద్దేశంతో అన్ని జిల్లాల్లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కవి సమ్మేళనాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. 2వేల కవితలతో సంకలనం ముద్రించాలన్న ఎంపీ కవిత నిర్ణయం హర్షనీయమన్నారు. జాగృతి జిల్లా అధికార ప్రతినిధి భైరం హరికిరణ్, చెన్నాడి వెంకటరమణారావు, బూర్ల చంద్రశేఖర్, ఉలి, రవీంద్రనాథ్, తవుటు రాంచంద్రం, కొక్కుల రాజేశ్, తాటిపాముల రాజేందర్, ఉజగిరి జమున, కొండ యుగంధర్, మేకల ప్రవీణ్, నీలగిరి రాజేందర్‌రావు, ఎం.డి.జావీద్, శ్రీకాంత్, కీర్తిరెడ్డి, కొక్కులరాజు, నీలిమ, రాజు తదితరులున్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రమణయ్య తదితరులు

పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే: వినాయక చవితి, బక్రీద్ పండగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని రాయికల్ ఎస్ఐ శివకృష్ణ అన్నారు. బుధవారం రాయికల్ మండల కేంద్రంలోని వర్తక సంఘం భవనంలో మైనార్టీ నాయకులు, పలు పార్టీల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. అనుమతులు తీసుకున్న తర్వాతే ర్యాలీలు చేపట్టాలన్నారు.

సారంగాపూర్: వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఏఎస్ఐ బేగ్ పేర్కొన్నారు. బుధవారం సారంగాపూర్ పోలీసు స్టేషన్‌లో శాంతి సమావేశం నిర్వహించారు. అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

బీఈడీ నాలుగో సెమిస్టర్ పరీక్ష రుసుం గడువు 28

శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే : శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో బీఈడీ ద్వితీయ సంవత్సరం నాలుగో సెమిస్టర్ పరీక్ష రుసుం చెల్లింపు గడువు ఈనెల 28తో ముగియనుందని ఆర్సీవీఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రూ.500 అపరాధ రుసుంతో ఈనెల 31వరకు చెల్లించే అవకాశం ఉందన్నారు. పరీక్షలు సెప్టెంబర్, అక్టోబర్ మాసంలో జరగనున్నాయని పేర్కొన్నారు.

పీజీ ప్రవేశాల గడువు పొడిగింపు

శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే : కాకతీయ, శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో 2017-18 విద్యా సంవత్సరం పీజీ తొలి విడతలో సీటు పొందిన విద్యార్థులు కళాశాలల్లో చేరేందుకు ఈనె 26 వరకు గడువు పొడగించినట్లు శ్రీచైతన్య పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.సదాశివ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలన సమయంలో నూతన ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించని వారు ఇప్పుడు దాఖలు చేయాలని సూచించారు. లేదంటే బోధన రుసుం మినహాయింపు వర్తించదని పేర్కొన్నారు.

పోతారం రిజర్వాయరు నింపేవరకూ పోరాడతాం

- రైతులను అవమానిస్తే సహించేది లేదు
- తెదేపా రాష్ట్ర కార్యదర్శి మేడిపల్లి సత్యం



మల్యాలలో విలేకరులతో మాట్లాడుతున్న మేడిపల్లి సత్యం

మల్యాల, న్యూస్‌టుడే: ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి కొడిమ్యాల మండలంలోని పోతారం రిజర్వాయరు నింపే వరకూ రైతుల తరపున పోరాటం సాగిస్తామని తెదేపా రాష్ట్ర కార్యదర్శి మేడిపల్లి సత్యం అన్నారు. పోతారం రిజర్వాయరును పూర్తి చేసి ఎల్లంపల్లి నీటితో నింపాలని అఖిల పక్షాల ఆధ్వర్యంలో చేసిన మహాపాద యాత్రకు రైతుల మద్దతుతో అనూహ్య స్పందన లభిస్తే తెరాస నాయకులు రైతులను అవమానపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. తనను ఏమన్నా భరిస్తానని, రైతులను అవమానిస్తే సహించేదిలేదన్నారు. తమ మహా పాదయాత్రకు స్పందనగా జిల్లా పాలనాధికారి బుధవారం పోతారం రిజర్వాయరును పరిశీలించడం హర్షించదగినదే అయినా త్వరగా రిజర్వాయరును పూర్తి చేసి ఎల్లంపల్లి నీటితో నింపాలని కోరారు. పోతారం రిజర్వాయరు తెదేపా హయాంలోనే 90 శాతం పూర్తయిందని, ఎల్లంపల్లి ప్రాజెక్టు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణం జరిగిందని తెలిపారు. మల్యాల మండలంలోని కొంపల్లె చెరువు నింపడానికి ఎస్సారెస్పీ కాలువ నీటిని విడుదల చేయించలేని అధికార పార్టీ నాయకులు ప్రాజెక్టుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఎస్సారెస్పీ నీటితో కొంపల్లె చెరువును నింపడానికి 15 రోజుల్లోగా జీవో ఇప్పిస్తానని చెప్పిన జిల్లా మంత్రి ఈటలతో ఇప్పటి వరకూ జీవో జారీ చేయించకపోవడంతో మల్యాల మండలానికి ప్రధాన తాగునీటి వనరుగా వినియోగిస్తున్న కొంపల్లె చెరువు ఎటా ఎండిపోతోందని గుర్తు చేశారు. వారం రోజుల్లోగా కొంపల్లె చెరువులోకి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయించకపోతే తాము ఆందోళన చేపడ్తామన్నారు. తమ పార్టీ ఆందోళనల ఫలితంగానే గతంలో నారాయణపూర్ జలాశయాన్ని నింపారని, పంటలు ఎండిపోకుండా వరద కాలువకు ఎస్సారెస్పీ నీటిని వదిలారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బద్దం కిషన్‌రెడ్డి, నులుగొండ సురేష్, ముద్దం రమేష్, శనిగరపు తిరుపతి, భాస్కర్, శేఖర్, గంగారాం పాల్గొన్నారు.

రసవత్తరంగా రాష్ట్ర స్థాయి క్యారమ్ పోటీలు



క్యారమ్ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

జ్యోతినగర్, న్యూస్‌టుడే: రామగుండం ఎన్టీపీసీ పర్మినెంటు టౌన్‌షిప్‌లోని జ్యోతిక్లబ్‌లో మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి సీనియర్ క్యారమ్ పోటీల్లో క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. మూడో రోజు జరిగిన క్రీడల్లో ఎస్.రమేష్, ఎం.ఎ.హకీమ్ వేర్వేరుగా వివిధ బోర్డుల్లో ఒకే సారి అన్ని కాయిన్స్ పడగొట్టి ప్రత్యర్థులను అబ్బురపరిచారు. బుధవారం సాయంత్రం వరకు జరిగిన పోటీలో మెన్స్ సింగిల్స్ విభాగంలో ఎం.ఎ.హకీమ్, సయ్యద్ జహీర్అహ్మద్, ఎల్.సూర్యప్రకాశ్, ఎస్.నవీన్, ఎండి.అహ్మద్, కె.శ్రీనివాస్, కె.కృష్ణ, ఎస్‌కే.మహమ్మద్ ప్రీక్వార్టర్‌లో సత్తా చాటారు. రాత్రి 10.30 గంటల వరకు క్వార్టర్ ఫైనల్ పోటీలు జరుగుతున్నాయి. మెన్స్ డబుల్స్ విభాగంలో అహ్మద్/మహమ్మద్, సాహిల్/సూరజ్, నవీన్/లలిత్ స్వామి, హకీమ్/షారూఖ్‌ఖాన్, అబ్దుల్లా/మొయిజుల ప్రీక్వార్టర్‌లో సత్తా చూపారు. క్వార్టర్‌ఫైనల్ పోటీల్లో సత్తా చాటుతున్నారు. ఉమెన్ సింగిల్స్ విభాగంలో ఉషారాణి, ఎ.స్వాతి, సౌమ్య, ఓ.సునీత మొదటిరౌండ్‌లో విజేతలుగా నిలవగా, తిరుమల, ఆప్తాపున్నీసా, కె.పద్మజ రెండో రౌండ్‌లో విజేతలుగా నిలిచారు. మూడోరౌండ్, క్వార్టర్‌పైనల్స్ రాత్రివరకు కొనసాగుతున్నాయి. మెన్ వెటరన్ సింగిల్స్ విభాగంలో రెండో రౌండ్ పోటీలో ఎం.వి.రావు, ప్రసాద్, రవిశంకర్, శ్రీరాములు, ఎ.శ్రీనివాసరావు, సీతారామ్, షబ్బీర్అలీ, సుబ్రహ్మణ్యం, గిరిధర్, డీపీ.రాజు అత్యధిక స్కోర్ సాధించి విజేతలయ్యారు. కాగా రాత్రి వరకు పూర్తి స్థాయిలో అందరికి క్వార్టర్‌ఫైనల్స్ ముగుస్తాయని రాష్ట్ర క్యారమ్ అసోసియేషన్ అధ్యక్షులు హరనాథ్ తెలిపారు.

జాతీయ త్రోబాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

కరీంనగర్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే : కర్ణాటకలోని మాండ్యాలో ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ స్థాయి పోటీలకు జిల్లాకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు పోనుగంటి శ్రీనివాస్, జిట్టబోయిన శ్రీను తెలిపారు. ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో అండర్-19 విభాగంలో పాల్గొన్న ఎ.సాగర్(నగునూర్), ప్రత్యేష(లయోలా), పి.దనుష్ సిద్ధార్థ(ఐరిస్) పాఠశాలలకు చెందిన ప్రతిభ చూపి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు.



జాతీయ పోటీలకు ఎంపికైనా విద్యార్థులు

'ఈనాడు' ఫొటోగ్రాఫర్‌కు ప్రోత్సాహక బహుమతి



స్పీకర్ చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతి అందుకుంటున్న పి.శ్రీనివాస్

కరీంనగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ అసోసియేషన్ నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలో కరీంనగర్ 'ఈనాడు' ఫొటోగ్రాఫర్ పొన్న శ్రీనివాస్ ప్రోత్సాహక బహుమతి గెల్చుకున్నారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో జరిగిన కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. ఫ్రీలాన్సర్ గాలిపెల్లి రవివర్మ కూడా ప్రోత్సాహక బహుమతి అందుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రోత్సాహక బహుమతి అందుకుంటున్న రవి వర్మ

బీ-థర్మల్ విస్తరణకు కృషి

రామగుండం, న్యూస్‌టుడే: పట్టణంలోని జెన్‌కో బీ-థర్మల్ విద్యుత్తు కేంద్రం విస్తరణ కోసం తమ సంఘం కృషి చేస్తుందని ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలవనున్నట్లు తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.వి.జాన్సన్ తెలిపారు. బుధవారం పట్టణంలోని సంఘ కార్యాలయంలో కార్మికులతో నాయకులు సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో తమ సంఘాన్ని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ముందుగా బీ-థర్మల్ ప్రధాన ద్వారం నుంచి సంఘ కార్యాలయం వరకు కార్మికులు, ఉద్యోగులు బైక్ ర్యాలీ చేపట్టారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాశ్, నాయకులు రమేష్, శ్రీను రఘోత్తం, కిరణ్, స్థానిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జహంగీర్ అహ్మద్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

నిందితుల గుర్తింపునకు రష్యన్ సాంకేతికత

జగిత్యాల, మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్లలో లైవ్ స్కానర్ల ఏర్పాటు ◆ వారం రోజుల్లో అంతర్జాల అనుసంధానం

మెట్‌పల్లి, న్యూస్‌టుడే: నేరాలను నియంత్రించాలంటే నిందితుల గుర్తింపు ప్రధానం. నేరాలకు పాల్పడి తప్పించుకు తిరుగుతున్న వారిని గుర్తించి కటకటాల వెనక్కి పంపిస్తే నేరాల నియంత్రణ సులభమవుతుంది. ఈ నేపథ్యంలో పోలీసుశాఖ రష్యాదేశ సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి సారించింది. ఆ దేశంలో నిందితులను త్వరితంగా గుర్తించేందుకు వినియోగిస్తున్న లైవ్ స్కానర్లను మన రాష్ట్రంలో వినియోగించాలని పోలీస్‌శాఖ నిర్ణయించింది. ఈ పరికరంతో వేలి ముద్రలు సేకరించి వాటి ఆధారంగా నిందితుల చరిత్రను తెలుసుకోనున్నారు. ఈ క్రమంలో జగిత్యాల జిల్లాకు రష్యా నుంచి రెండు లైవ్ స్కానర్లను రప్పించారు. ఒకటి జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో, రెండోది రెవెన్యూ డివిజన్ కేంద్రమైన మెట్‌పల్లిలో పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేశారు. వీటితో పాటు రెండు మొబైల్ స్కానర్ టీంలను నియమించారు.



సేకరించిన వేలి ముద్రలు



మెట్‌పల్లిలో ఏర్పాటు చేసిన లైవ్ స్కానర్ సిస్టం

నిత్యం రాష్ట్రంలో హత్యలు, చోరీలు, చైన్ స్నాచింగ్‌లు, దారి దోపిడీలతో పాటు అనేక నేరాలు జరుగుతున్నాయి. ఇందుకు తగ్గట్టుగానే రాష్ట్రంలో నిందితులున్నారు. దీంతో ఏదేని నేరం జరిగినపుడు వారిని గుర్తించడానికి పోలీసులకు చాలా సమయం పట్టేది. నేరాలకు పాల్పడ్డవారు పట్టుబడినప్పుడు వారి వేలి ముద్రలు కాగితాలపై సేకరించి పోలీస్ స్టేషన్‌లలో భద్రపరిచేవారు. ఎక్కడైనా నేరం జరిగినప్పుడు కాగితాలపై భద్రపరిచిన వేలిముద్రలతో సరిపోల్చి పాత నేరస్తుడా? కాదా? అని గుర్తించేవారు. ఇప్పటి వరకు పోలీసులు ఈ పద్ధతినే ఉపయోగించారు. ఈ ప్రక్రియ వల్ల నిందితుల గుర్తింపునకు చాలా జాప్యం జరిగేది. నేరం చేసిన వారు కూడా పట్టుబడకుండా తప్పించుకునే వారు. ఒక వేళ పట్టుబడినా ఇతర నేరాల గురించి తెలిసేది కాదు. దీంతో సంవత్సరాల తరబడి నిందితులు దొరికేవారు కాదు. ఇప్పుడు లైవ్ స్కానర్లతో చిటికెలో నిందితులను గుర్తించనున్నారు. అనుమానాస్పద వ్యక్తులు తారసపడ్డప్పుడు మొబైల్ టీం కానిస్టేబుల్ తనదగ్గరున్న మొబైల్ లైవ్ స్కానర్ ద్వారా వేలిముద్రలు సేకరిస్తాడు. నేరస్తుడని తేలితే వెంటనే పట్టుకుంటారు.



వేలిముద్రలు సేకరించే లైవ్‌స్కానర్

కొనసాగుతున్న నిక్షిప్తం

గతంలో జిల్లాలో నేరాలకు పాల్పడ్డ నేరస్తుల నుంచి సేకరించి పోలీస్ స్టేషన్లలో భద్రపరిచిన వేలి ముద్రలను కంప్యూటర్‌లో నిక్షిప్తం చేసే ప్రక్రియ కొనసాగుతోంది. అనంతరం సేకరించిన వేలి ముద్రలను లైవ్ స్కానర్ల ద్వారా అంతర్జాలంతో అనుసంధానం చేస్తారు. నిందితుడు పట్టుబడ్డప్పుడు అతని చేతి వేళ్లు లైవ్ స్కానర్‌లో పెట్టిస్తారు. అప్పటికే అంతర్జాలంలో నిక్షిప్తం చేసిన వేలి ముద్రలతో పోల్చుకుంటారు. వేలిముద్రలు సరిపోతే సదరు నేరస్తుడు రాష్ట్రంలో ఏయే నేరాలతో సంబంధముందో ఆ నేర చరిత్ర అంతా నిమిషంలో తెలిసి పోతుంది. లైవ్ స్కానర్ వినియోగించడం, నేరస్తుడు పట్టుబడ్డప్పుడు వేలిముద్రలు సేకరించడంపై కొందరు కానిస్టేబుళ్లకు శిక్షణ ఇచ్చారు. వారం రోజుల్లోపు లైవ్ స్కానర్‌ల సేవలను వినియోగించుకునేందుకు పోలీసు అధికారులు సిద్ధమవుతున్నారు.

గుర్తింపు సులువు



అనంతశర్మ, జగిత్యాల జిల్లా ఎస్పీ

జిల్లాలో నేరాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నాం. వేలి ముద్రల ద్వారా నిందితుల గుర్తింపునకు రష్యా నుంచి లైవ్ స్కానర్లను రప్పించాం. వాటిని జగిత్యాల, మెట్‌పల్లి పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేశాం. వీటితో పాటు రెండు మొబైల్ లైవ్ స్కానర్ టీంలను ఏర్పాటు చేశాం. ప్రస్తుతం కంప్యూటర్‌లో వేలిముద్రల నిక్షిప్తం జరుగుతోంది. ఈ వారంలో లైవ్ స్కానర్లను అంతర్జాలంతో రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేస్తాం. భవిష్యత్తులో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో లైవ్ స్కానర్లు ఏర్పాటు చేస్తాం. అంతర్జాలంలోని వేలిముద్రలతో సరిపోల్చడం ద్వారా నిందితుల నేర వివరాలు స్వల్పవ్యవధిలో తెలుస్తాయి.



ధర్నా చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

రెండు పడక గదుల ఇళ్లు కేటాయించాలని ధర్నా

భగత్‌నగర్, న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మికులకు సమస్యలు పరిష్కరించాలని, రెండు పడక గదుల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ తెలంగాణ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాయకులు బుధవారం కరీంనగర్‌లోని జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో 2 లక్షలకు పైచిలుకు కార్మికులు భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్నారని అన్నారు. కార్మికులు పని ప్రదేశాల్లో ప్రమాదానికి గురైతే వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. కార్మిక శాఖలో చనిపోయిన కార్మికుల క్లైంలు పెండింగ్‌లో పెడుతున్నారని చెప్పారు. కార్మికులకు సొంత ఇళ్లు లేవని, వారందరికీ రెండు పడక గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కార్మికుల అడ్డాల వద్ద మూత్రశాలలు, మరుగుదొడ్లు, షెడ్లు నిర్మించి మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు, సంక్షేమ బోర్డులో ప్రతి కార్మికున్ని నమోదు చేసుకోవాలని, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు యు. శ్రీనివాస్, బీసీ డబ్ల్యూయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ. మల్లారెడ్డి, బి. ఆంజనేయులు, ఎ. చంద్రయ్య, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

24న దాశరథి, దేవులపల్లి జయంతి ఉత్సవాలు

కరీంనగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : కరీంనగర్ ఫిలిం సొసైటీ, తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 24న సాయంత్రం 6 గంటలకు ఫిలింభవన్‌లో దాశరథి రంగాచార్య జయంతి, దేవలపల్లి రామానుజరావు శత జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కఫిసో అధ్యక్ష, కార్యదర్శులు మాడిశెట్టి గోపాల్, పొన్నం రవిచంద్ర తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, వక్తలుగా గంద్ర లక్ష్మణ్‌రావు, వారాల ఆనంద్‌లతో పాటు కఫిసో సలహాదారు నరెడ్ల శ్రీనివాస్ అతిథిగా పాల్గొంటారని చెప్పారు.



నిమ్మపల్లిలో విచారణ చేస్తున్న డీఎస్పీ చంద్రశేఖర్

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుపై డీఎస్పీ విచారణ

నిమ్మపల్లి (కోనరావుపేట), న్యూస్‌టుడే: కోనరావుపేట మండలం నిమ్మపల్లిలో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుపై వేములవాడ డీఎస్పీ అవధాని చంద్రశేఖర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బహిరంగ విచారణ చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ఇస్లావత్ సాగర్ అనే గిరిజనుడిని ఇదే గ్రామానికి చెందిన మానుక రాజు అనే వ్యక్తి కులం పేరుతో దూషించి దాడి చేసినట్లు ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు బహిరంగ విచారణ చేపట్టి కేసుకు సంబంధించిన వివరాలను నమోదు చేసుకున్నారు. సాక్షులు చెప్పిన వివరాలను పరిగణలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు. ఆయన వెంట ఎస్సై రమేశ్‌నాయక్, ఉప సర్పంచి పూడూరి ప్రవీణ్ కుమార్, నీటి సంఘం అధ్యక్షులు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాములునాయక్, గౌడ సంఘం నాయకులు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

26న బీఎస్ఎన్ఎల్ పింఛనర్ల సమావేశం

చైతన్యపురి, న్యూస్‌టుడే : ఈనెల 26 కరీంనగర్‌లో స్థానిక ఫిల్మ్‌భవన్‌లో తెలంగాణ రాష్ట్ర భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ పింఛనర్ల ఎగ్జిక్యూటివ్ సమావేశం జరగనున్నట్లు సంఘం అధ్యక్షుడు కె. లక్ష్మిరాజం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి అలిండియా జనరల్ సెక్రటరీ జి. నటరాజన్, విరోజన్, రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని పింఛనర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చెప్పారు.

3 కిలోల గంజాయి పట్టివేత

గోదావరిఖని, న్యూస్‌టుడే: గోదావరిఖనిలో అక్రమంగా రవాణా చేస్తున్న 3 కిలోల గంజాయిని ఒకటో పట్టణ పోలీసులు బుధవారం సాయంత్రం స్థానిక గంగానగర్ వద్ద స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన బందం శిల్వ(33) ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ జీవిస్తున్నాడు. ఇటీవల జల్సాలకు అలవాటు పడ్డ శిల్వ గంజాయి విక్రయాలు ప్రారంభించాడు. వరంగల్ నుంచి కిలో గంజాయి రూ.4 వేల చొప్పున కొనుగోలు చేసి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి రూ.100 చొప్పున మంచిర్యాల, గోదావరిఖని ప్రాంతాల్లో విక్రయిస్తున్నాడు. ఈ క్రమంలోనే వరంగల్ నుంచి 3 కిలోల గంజాయిని కొనుగోలు చేసుకుని గోదావరిఖనిలో విక్రయించేందుకు వచ్చిన శిల్వ గంగానగర్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో పోలీసులు పట్టుకొని విచారించారు. అతని వద్ద ఉన్న బ్యాగును సోదా చేయడంతో 3 కిలోల గంజాయి లభించింది. చిన్న చిన్న ప్యాకెట్లు కూడా లభించాయి. వెంటనే అతన్ని అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ కృష్ణ తెలిపారు. రూ.30 వేల విలువ చేసే గంజాయిని మార్కెట్‌లో విక్రయించేందుకు ప్రయత్నించిన శిల్వపై కేసు నమోదు అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఎస్ఐలు రమేశ్ బాబు, దేవయ్యలతో పాటు హెడ్ కానిస్టేబుల్ రామయ్య, కానిస్టేబుళ్లు ఏలియా, జంపయ్య, సదయ్యలు నిందితున్ని పట్టుకోవడంలో కృషి చేశారని వెల్లడించారు.



నిందితుడి అరెస్టు చూపుతున్న సీఐ కృష్ణ

అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

నల్లగొండ (కొడిమ్యాల), న్యూస్‌టుడే: మండలంలోని నల్లగొండ గ్రామ శివారులోని గుట్ట ప్రాంతంలో కదిరె అంజయ్య అలియాస్ అంజిరెడ్డి(64) అనారోగ్యంతో బాధపడుతూ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లచ్చయ్య తెలిపిన వివరాల మేరకు రాజన్న సిరిసిల్లా జిల్లా కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి గ్రామానికి చెందిన అంజిరెడ్డి తన ఆరు ఎకరాల పొలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. అంజిరెడ్డి గత నాలుగేళ్లుగా కొలనోస్కోపి అనే వ్యాధితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాడు. ఎన్ని ఆసుపత్రులు తిరిగిన వ్యాధి నయం కాలేదు. దీంతో మనస్తాపానికి గురైన అంజిరెడ్డి మంగళవారం ఉదయం పది గంటలకు ఇంట్లో నుంచి బయటకు వచ్చాడు. సాయంత్రం తన స్నేహితుడికి ఫోన్ చేసి తాను నల్లగొండ గుట్ట ప్రాంతంలో ఆత్మహత్య చేసుకోబోతున్నానని తన కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వాలని తెలిపాడు. అనంతరం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు హెడ్‌కానిస్టేబుల్ లచ్చయ్య తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు గుట్ట ప్రాంతంలో వెతికినా అంజిరెడ్డి జాడ దొరకక పోవడంతో బుధవారం ఉదయం మరోసారి వెతకగా మృతదేహం లభ్యమయింది. మృతుడి భార్య వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య తెలిపారు. మృతునికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉండగా ఇద్దరికీ వివాహాలయ్యాయి.



ఆత్యహత్య చేసుకున్న అంజిరెడ్డి

సార్వత్రిక ఎస్సెస్సీ ఇంటర్ వరం

కరీంనగర్ విద్యా విభాగం, న్యూస్‌టుడే : చదువులను మధ్యలో మానేసి ఉన్నత చదువులు చదువుకోవాలనే ఆసక్తి గలవారికి సార్వత్రిక ఎస్సెస్సీ, ఇంటర్ ప్రవేశాలు ఓ వరంగా నిలుస్తున్నాయని జిల్లా విద్యాధికారి పి. రాజీవ్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన ఉమ్మడి జిల్లాల ఓపెన్ స్కూల్ ఏఐ కో-ఆర్డినేటర్ల ఓరియేంటేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటర్, ఎస్సెస్సీలో ప్రవేశాలను పొందిన అందులో ఉత్తీర్ణులైన వారు పై చదువులతో పాటు వివిధ ఉద్యోగాలకు, పదోన్నతులు పొందవచ్చని చెప్పారు. రెగ్యులర్ చదువుల సర్టిఫికెట్లతో ఇవి సమానంగా ప్రభుత్వ గుర్తింపును కల్పిస్తూ ఉత్తర్వులను జారీ చేసిందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ ఉప విద్యాధికారి పి. ఆనందం, రాష్ట్ర పరిశీలకులు సి. హెచ్. వెంకటేశ్వర్‌రావు, జిల్లా కో-ఆర్డినేటర్, ఏఐ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవేశాలకు సంబంధించిన గోడప్రతులు, కరపత్రాలను డీఈవో ఆవిష్కరించారు.

పెచ్చులూడితే అంతే...



పైన అంతస్తు వరండాలో పెచ్చులూడిన దృశ్యం

జగిత్యాల జిల్లా కేంద్ర ఆసుపత్రిలో పలు వార్డులు, వరండాలు ప్రమాదకరంగా మారాయి. స్లాబు పెచ్చులూడి కిందపడుతుండటంతో రోగులు భయంతో వణుకుతున్నారు. వార్డుల్లో, వరండాల్లో రోగులకు సంబంధించిన మంచాలు ఉండటం పైన స్లాబు పెచ్చులూడే పరిస్థితులు ఉన్నప్పటికీ వైద్యాధికారులు పట్టనట్లు ఉండటం నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

-చిత్రాలు: జి.సంతోష్, జగిత్యాల



ప్రమాదకరంగా ఉన్న ప్రసూతి వార్డు



వర్షానికి తడిసిన జనరల్ వార్డు గోడలు

ఉపాధ్యాయుడు.. పర్యావరణ హితుడు


సృజనాత్మక బోధనలో ఆదర్శం సుదర్శన్

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: ఆ ఉపాధ్యాయుడు విద్యార్థులకు సులభతరమైన బోధన చేస్తూనే.. మరో వైపు తనకు వచ్చిన వేతనంలో పిల్లల విద్యకు, పర్యావరణ పరిరక్షణ కోసం ఖర్చు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.. ఆ ఉపాధ్యాయుడి సేవను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది పర్యావరణ మిత్ర అవార్డును అందజేసింది. జగిత్యాల మండలం మోరపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జూపాక సుదర్శన్‌పై 'న్యూస్‌టుడే' కథనం.



బోధనోపకరణాలతో విద్యార్థులు

పెగడపల్లి మండలం మద్దులపల్లె గ్రామానికి చెందిన జూపాక సుదర్శన్ 2000 సంవత్సరంలో ఉపాధ్యాయ ఉద్యోగం రాగా.. తొలుత రాయికల్ మండలం భూపతిపూర్‌లో పనిచేశారు. ఆ తర్వాత బదిలీపై జగిత్యాల మండలం మోరపల్లి ప్రాథమిక 2009లో పాఠశాలలో చేరారు. విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థం కావాలంటే బోధనోపకరణలతో వివరించాలని నిర్ణయించుకున్నారు. అందుకు తగ్గా చిత్రాలు తయారు చేశారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా గుండె, జీర్ణకోశం, మెదడు బొమ్మలు రూపొందించారు. ప్రతి పాఠానికి బోధనోపకరణం తయారు చేసి విద్యార్థులు బోధించడంతో విద్యార్థులు పాఠం చదవకుండానే విషయాన్ని అర్థం చేసుకుంటున్నారు.



సుదర్శన్

☛ సుదర్శన్‌కు వచ్చే వేతనంలో . ప్రతి నెల సేవా కార్యక్రమాల కోసం కొంత వెచ్చిస్తున్నారు. పాఠశాలలో చదువుతున్న పేద, అనాథ విద్యార్థులకు ప్రతి ఏటా రూ.30 నుంచి రూ.50 వేలకు వరకు ఖర్చు చేస్తున్నారు. ఒక్క మొక్కలేని పాఠశాలలో పచ్చదనంతో నింపారు. మూడేళ్లలో పాఠశాలలో 300కుపైగా మొక్కలు నాటారు. వాటి సంరక్షణ బాధ్యత తానే తీసుకుని విద్యార్థులతో కలిసి నీళ్లు పోస్తున్నారు.

☛ మోరపల్లి ఉపాధ్యాయుడి సేవను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పంద్రాగస్టు రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా హరితమిత్ర పురస్కారం అందుకున్నారు. రాష్ట్ర అవార్డుతోపాటు 2015లో మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, 2016లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కాగా రూ.10,116 ప్రోత్సాహకం సొమ్మును పేద పిల్లల విద్యకోసం అందజేశారు.

యువత.. ఉద్యాన భవిత

● సంప్రదాయ బాట వీడితే లాభాల పంట

● జిల్లాలో సత్ఫలితాలు సాధిస్తున్న యువకులు



గులాబీ తోట

జగిత్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి అవే పంటలు.. అవే పద్ధతులు.. ఫలితంగా దిగుబడి తగ్గడం నష్టపోవడం.. చాలా మంది రైతులు నూతనత్వం అందిపుచ్చుకోలేకపోతున్నారు. మూస పద్ధతులను అవలంబిస్తూ అవస్థలు పడుతున్నారు.. మూస బాట వీడి ఉద్యాన బాట పట్టిన కొందరు యువ రైతులు లాభాలు ఆర్జిస్తూ ఇతర రైతులకు మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఉద్యాన పంటల సాగు విస్తీర్ణంలో జగిత్యాల జిల్లా అగ్రస్థానంలో నిలుస్తోంది. గులాబీసాగు, హరితగృహంలో కూరగాయలు, పందిళ్లపై తీగజాతి మొక్కల పెంపకం, జంటసాళ్లు, ఎత్తుమడుల పసుపు, చుక్కలసాగు తదితరాలను ఆచరిస్తూ ఫలవంతంగా ముందుకు వెళ్తున్న పలువురు యువ రైతుల విజయగాధను వీక్షిస్తే..





గులాబీ మొక్కలపై నీటిఫాగింగ్

జిల్లాలో తొలిసారిగా గులాబీసాగు

- భీమనాతి అశోక్, ధర్మపురి



జగిత్యాల జిల్లాలో తొలిసారిగా గులాబీసాగును చేపట్టాను. ఉద్యానశాఖ ద్వారా రాయితీని తీసుకుని మూడు ఎకరాల విస్తీర్ణంలో నాలుగు హరితగృహాలను నిర్మించి అందులో గులాబీ మొక్కలను పెంచుతున్నాను. ఎకరాకు 35 వేల మొక్కల చొప్పున పుణె నుంచి గులాబీ మొక్కలను తెప్పించి నాటాను. ఒకసారి మొక్కలను నాటితే 8 సంవత్సరాల వరకు మొక్కల నుంచి నిరంతరం పూలదిగుబడిని పొందవచ్చు. డచ్చురకం కలిగిన పూలను ప్యాకింగ్‌చేసి హైదరాబాద్ మార్కెట్‌కు పంపించే ఏర్పాట్లు చేశా. ప్రతి పువ్వుకు సరాసరిగా 5-12 వరకు ధర పలుకుతుంది, ఏడాదంతా ప్రతిరోజు పూలను తెంపి మార్కెటింగ్ చేయవచ్చు. మొక్కలకు బిందుసేద్యం, ఫాగింగ్ పద్ధతిని నిరంతరం, వాతావరణాన్ని నియంత్రించడం చేస్తున్నాం. నాటిన మొక్కలను బట్టి ఎకరాకు ఏడాదికి రూ.7.5 లక్షల వరకు ఆదాయం వస్తుంది. ఇతర పూలు, కూరగాయల మాదిరిగా హెచ్చుతగ్గులు కాకుండా గులాబీలకు నిరంతర మార్కెటింగ్ అవకాశం ఉండటం కలిసివస్తుంది.



పాలీహౌజ్‌లో కాలీఫ్లవర్

పాలీహౌజ్‌లో తొలిసారిగా కాలీఫ్లవర్‌పైరు

- ఇప్ప శ్రీనివాస్, రైతు, సిరిపూర్



నేను 20 గుంటల విస్తీర్ణంలో పాలీహౌజ్‌ను నిర్మించగా ముందుగా క్యాప్సికం, కీరదోసను పండించి విక్రయించాను. దోసకాయలు, క్యాప్సికంను మెట్‌పల్లి, జగిత్యాల, కోరుట్ల ప్రాంతాల్లో విక్రయించడంతో కొన్ని నెలల్లోనే రూ. 2 లక్షల వరకు ఆదాయం వచ్చింది. ప్రస్తుతం పాలీహౌజ్‌లో తొలిసారిగా కాలీఫ్లవర్ మొక్కలను పెంచుతున్నాను. హైదరాబాద్ నుంచి కాలీఫ్లవర్ నారును తెప్పించి 20 గుంటల విస్తీర్ణంలో 10 వేల మొక్కలను నాటాను. వీటినుంచి కనీసం 9,500 పువ్వులపైగా కాలీఫ్లవర్ దిగుబడి వచ్చే అవకాశముండగా మార్కెట్లో సరాసరిగా ముప్పావు కిలోపైగా తూగుతుంది. మార్కెట్‌లో హోల్‌సేల్‌గా విక్రయించినా కనీసం కిలోకు రూ. 30కి పైగానే వస్తుంది. 70 క్వింటాళ్లకు పైగా దిగుబడి వచ్చే అవకాశముండగా రూ.2.10 లక్షల వరకు ఆదాయం వస్తుంది. ఇందులో రూ. 40 వేల వరకు ఖర్చుపోగా మిగిలినది నికరాదాయంగా ఉంటుంది. కూరగాయల విత్తనాల రాయితీని కొనసాగించాలి.

మార్పులతో ప్రయోజనాలు

- మిట్టపల్లి జలంధర్, రైతు మొగిలిపేట



ఇన్నాళ్లూ అనుసరిస్తున్న పద్ధతుల్లోనే చిన్నచిన్న మార్పులతో మంచి ప్రయోజనాలను పొందవచ్చు. 50 గుంటల విస్తీర్ణంలో ఎత్తుగా బోదెలను తయారు చేసుకుని బిందుసేద్య పైపులను అమర్చిన తరువాత ప్లాస్టిక్ కవర్లను పరచి, కవర్ల రంధ్రాల్లో విత్తనాలను నాటి నీరిస్తున్నాం. విత్తనాలు మొలకెత్తి పెరుగుతున్నాయి, కలుపు ఉద్ధృతి ఏమాత్రం ఉండదు. కవర్ల కింద తేమ నిలుస్తుంది, తీగజాతి మొక్కలను పందిళ్లపైకి పాకిస్తుండటంతో సాధారణ పద్ధతికన్నా 40 శాతం అధిక దిగుబడి వస్తోంది. కాలీఫ్లవర్, బీర, కాకర తదితర కూరగాయలను వేస్తుండగా మక్క, పసుపులోనూ వందశాతం బిందుసేద్యం పాటిస్తున్నాం.



మల్చింగ్ చేసిన తోట

ఎత్తుమడులు జంటసాళ్లతో....

- బద్దం అంజిరెడ్డి, రైతు



నేను ఎకరం విస్తీర్ణంలో పాలీహౌజును నిర్మించుకుని కూరయాలను పండిస్తున్నాను. పాలీహౌజుల్లో పెంచినపుడు చీడపీడల ఉద్ధృతి తక్కువగా ఉంటుంది. బిందుసేద్యంతో నీరు, ఎరువులను ఇవ్వడంతో అధిక, నాణ్యమైన కూరగాల దిగుబడి వస్తుండగా వీటికి మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది. పసుపులోనూ జంటసాళ్లు, ఎత్తుమడుల పద్ధతిన మక్కతో కలిసి మిశ్రమ పంటగా వేయగా రెండుపైర్లు కూడా ఏపుగా పెరిగాయి. పసుపులో ఎత్తు మడులపై విత్తి బిందుసేద్యం అమర్చడం వల్ల తేమగా ఉంటుంది కానీ నీరు నిల్వకుండా ఉండి దుంపలు చీడపీడలు ఆశించకుండా బలంగా ఊరుతున్నాయి. 20-30 శాతం వరకు అధికంగా పసుపు దిగుబడి వస్తోంది.



ఎత్తుమడులపై ఏపుగా పెరిగిన పసుపు, మక్క



పందిళ్లపై పెంచిన బీరతోట

రాయితీని వినియోగించుకుని పందిళ్లసాగు

- కోట లింగయ్య, యువరైతు



నేను ఉద్యానశాఖ ద్వారా రాయితీ తీసుకుని 20 గుంటల విస్తీర్ణంలో స్తంభాలను పాతి, వైర్లను అల్లి పందిరి కూరగాయల సాగును చేపట్టాను. ప్రస్తుతం 10 గుంటల్లో కాకర, 10 గుంటల్లో బీర ఉండగా అతితక్కువ రోజుల్లోనే పంట చేతికి వస్తోంది. కూరగాయల తీగలు ఎత్తుకు పాకడంతో చీడపీడలు తక్కువగా ఉన్నాయి, కాయల పరిమాణం పెద్దదిగా, నాణ్యతగా వస్తోంది. ప్రతిరోజూ 35-50 కిలోల కూరగాయలను తెంపి విక్రయిస్తుండగా ప్రతిరోజూ నికరాదాయం కూరగాయల ద్వారా సమకూరుతోంది. నేలపై కూరగాయలను వేసినపుడు చీడపీడల ఉద్ధృతి ఎక్కువగా ఉంటుంది, కాయలను తెంపడం కష్టమవుతుంది. తెంపిన కూరగాయలను ఏకమొత్తంగా విక్రయించినా కూడా మాకు లాభంగానే ఉంటోంది. ఇతర వాణిజ్య, ఆహార పంటలకన్నా కూరగాయల సాగు లాభదాయకంగా ఉంటున్నా ధరలు నిలకడగా ఉండేలా చర్యలు తీసుకుంటే రైతులకు మరింత ప్రోత్సాహకరంగా ఉంటుంది.

బిందువే సింధువుగా....

- నలువాల నగేశ్, యువరైతు



మేము 15 గుంటల పందిరిసాగు చేపట్టగా రోజుకు రూ. 1,500 విలువైన కాకర కాయలను అమ్ముతున్నాను. మేము అన్నిరకాల పంటలకు కూడా బిందుసేద్యం పాటిస్తున్నాం. సాధారణ పద్ధతికన్నా మక్క, పసుపు, కూరగాయలు తదితర పంటలకు బిందుసేద్య పరికరాలను అమర్చడం వల్ల 40 శాతం వరకు నీటి పొదుపు సాధ్యపడుతోంది. మొక్కల మొదళ్ల వద్దనే నీరు పడుతుంది కాబట్టి కలుపు మొక్కల సమస్య తగ్గుతుంది. నీటిలో కరిగే రసాయన ఎరువులను గొట్టాల ద్వారానే అందిస్తుండటం వల్ల ఎరువుల వృథాతగ్గి పూర్తిగా మొక్కలకు అందుబాటులోకి వస్తున్నాయి. తేమ నిరంతరం ఉండి 10-33 శాతం వరకు దిగుబడి పెరిగింది. కూరగాయల సాగుకు ప్రోత్సాహం బాగుండగా ధరల్లో నిలకడుండాలి.



బిందుసేద్య పరికరాలు

బిందుసేద్యంలో రాష్ట్రంలోనే ముందంజ

- జె.ప్రతాప్‌సింగ్, జిల్లా ఉద్యానశాఖ అధికారి



జగిత్యాల జిల్లాలో ఇప్పటి వరకు రైతులకు రాయితీపై బిందుసేద్య పరికరాలను పెద్దఎత్తున ఇవ్వగా రాష్ట్రంలోనే జిల్లాలో అత్యధికంగా 35 వేల ఎకరాల్లో బిందుసేద్యం అనుసరిస్తున్నారు. ఇప్పటికే 11 ఎకరాల్లో పాలీహౌజ్‌లను రైతులు నిర్మించుకోగా మరికొన్ని వివిధ దశల్లోఉన్నాయి. జిల్లాలో మామిడి, పసుపు, మిరప, ఉల్లి, కూరగాయలు, పూలు, ఇతర పండ్లతోటల సాగు ప్రతిసంవత్సరం పెరుగుతుండగా జిల్లా ప్రజల అవసరాలకు తగినట్లు కూరగాయల విస్తీర్ణం మరింతగా పెరగాల్సిఉంది. దీనికిగాను రైతులకు పలురకాల రాయితీలను ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. రైతులు ఒకేసారి మార్కెట్‌కు వచ్చేలా పంటలను విత్తకుండా అన్‌సీజన్‌లో వచ్చేలా లేదా కొద్దికొద్దిగా మార్కెట్‌కు వచ్చేలా నాటుకుంటే ధరల హెచ్చుతగ్గులున్నా కలిసివస్తుంది.

మలివయసులోనూ ప్రకృతిపై మమకారం

● చేనేత కార్మికుడి కళాచాతుర్యం ● 20 ఏళ్లుగా మట్టి విగ్రహాల తయారీ



వెన్న చిలుకుతున్న యశోద, పక్కనే చిన్ని కృష్ణుడి విగ్రహం

మల్యాల, న్యూస్‌టుడే: 67 ఏళ్ల వయస్సులో ప్రకృతి పరిరక్షణకు ఏటా వినాయకుడి మట్టి విగ్రహాలను తయారు చేస్తూ ఆ నేత కార్మికుడు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. కేవలం మట్టితో వినాయకుడి విగ్రహాలనే కాకుండా పలు రకాల విగ్రహాలను కూడా సొంతంగా రూపొందిస్తూ కళా చాతుర్యంతో ఆకట్టుకొంటున్నారు. సుమారు 20 ఏళ్లుగా తన ఇంటి ఆవరణలో మట్టితో వినాయకుడి విగ్రహంతో పాటు సందేశాత్మక విగ్రహాలను తయారు చేస్తూ అందంగా అలంకరిస్తూ ప్రకృతి ప్రేమికుడిగా ప్రశంసలు అందుకొంటున్నారు. మల్యాల మండల కేంద్రానికి చెందిన కుర్రె రాజమల్లు మంచి కళాకారుడు. వినాయక చవితికి నెల ముందుగానే చెరువులో మట్టిని తెచ్చి వినాయకుడి రూపాన్ని తయారు చేస్తారు. గతంలో స్వచ్ఛభారత్, హరితహారాన్ని ప్రతిబింబించేలా వినాయకుడితో పాటు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి కేసీఆర్ మట్టి విగ్రహాలను కూడా తయారు చేసి ప్రతిష్ఠించారు. స్టేజీపై పలు రకాల సెట్టింగులనూ ఆయనే ఏర్పాటు చేసుకొంటారు. ఈ ఏడు యశోద వెన్న చిలుకుతుండగా పక్కనే శ్రీకృష్ణున్ని రోలుకు కట్టినట్లు తయారు చేసి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వినాయకుడిని కూడా తయారు చేసి ప్రతిష్ఠించడానికి సిద్ధం చేశారు.

మట్టి విగ్రహాలను ఆరాధిస్తేనే పుణ్యం:

కుర్రె రాజమల్లు, నేత కార్మికుడు మల్యాల

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు వేసే రసాయనాల వల్ల పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుంది. వాటిని జలాశయాల్లో నిమజ్జనం చేస్తే అందులో జీవరాసులకూ ప్రమాదమే. అందువల్లే మట్టి విగ్రహాలను తయారు చేసి వాటినే పూజించిన తర్వాత నిమజ్జనం చేసినా ఎలాంటి హాని కలగదు. సుమారు 20ఏళ్లుగా నేను మట్టి విగ్రహాలనే తయారు చేస్తూ ప్రతిష్ఠిస్తున్నాను. గతంలో మట్టి విగ్రహాలను తయారు చేసి విక్రయించేవాడిని. గత కొన్నేళ్లుగా సందేశాత్మకంగా విగ్రహాలను రూపొందించి ఆకర్షణీయంగా అలంకరించిన వేదికపై ప్రతిష్ఠించడం వల్ల స్థానికులు ప్రత్యేకంగా చూడటానికి వస్తున్నారు.



వినాయకుడి విగ్రహానికి తుది మెరుగులు దిద్దుతున్న రాజమల్లు

అతివ..విజేత



మొక్కలకు నీటిని అందించడంలోనూ కూలీలుగా మహిళలు

● అన్నింటా భాగస్వామ్యం.. పథకాలు విజయవంతం

● 16లక్షల మొక్కలను నాటిన మహిళా సభ్యులు

సారంగాపూర్, న్యూస్‌టుడే: మహిళలు వంటింటికే పరిమితమవ్వకుండా అన్ని రంగాల్లో సత్తా చాటుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒకప్పుడు ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడిన కుటుంబాలు స్వశక్తి సంఘాలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదిగి ఇతరులకు అప్పులు ఇచ్చే స్థితికి చేరుకున్నారు. సామాజిక అంశాలపైనా దృష్టి సారించి ఇప్పటికే ధాన్యం కొనుగోళ్లలో ముందంజలో నిలిచారు. మరుగుదొడ్ల నిర్మాణానికి అవగాహన కల్పించడమే కాకుండా స్వశక్తి సంఘాల ద్వారా రుణాలు అందించి ప్రోత్సహించి నిర్మాణాలను పూర్తి చేయించి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపారు. హరితహారంలోనూ భాగస్వామ్యంతో ప్రజలకు మొక్కలను నాటడంపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటేలా చూస్తున్నారు. జిల్లాలో 1.32 కోట్ల మొక్కలను నాటడం లక్ష్యం కాగా ఇందులో స్వశక్తి మహిళా సంఘాలకు 16 లక్షల మొక్కలు నాటారు. జిల్లా వ్యాప్తంగా హరితహారంలో మహిళా భాగస్వామ్యంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.



ఇంటింటా మొక్కలను పంపిణీ చేస్తున్న మహిళా సంఘ సభ్యులు

సభ్యురాలికి పది మొక్కలు నాటే బాధ్యత

జిల్లాలోని 15 పాత మండలాల్లో 577 గ్రామ సమైక్య సంఘాలు ఉండగా 13,726 స్వశక్తి సంఘాలు ఉన్నాయి. ఆయా సంఘాలలో 1,60,593 మంది స్వశక్తి మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఒక్కో సభ్యురాలు కనీసం పది మొక్కలను నాటే బాధ్యతను ఉన్నాతాధికారులు అప్పగించారు. ప్రతి సభ్యురాలు పది మొక్కలను ఇళ్లలో నాటించేలా ప్రణాళికలు తయారు చేశారు. జిల్లా వ్యాప్తంగా స్వశక్తి సంఘాల ద్వారా 16లక్షల మొక్కలను నాటేందుకు లక్ష్యం కాగా ఇప్పటికే 15,84,399 మొక్కలను నాటారు. ప్రతి సభ్యురాలు గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ ఒక్కో ఇంట్లో కనీసం అయిదు నుంచి పది మొక్కలను అందిస్తూ వారిని నాటేలా కృషి చేశారు. జిల్లాలో స్వశక్తి మహిళా సంఘాల ద్వారా పంపిణీ చేసిన మొక్కలను జియో ట్యాగింగ్ కూడా పూర్తి చేసి ఆదర్శంగా నిలిచారు. జిల్లాలో డీఆర్డీడీఏ పీడీ లక్ష్యం పూర్తి చేయడంతో మళ్లీ ప్రతి మహిళా సభ్యురాలికి అదనంగా మరో అయిదు మొక్కలు నాటేలా ప్రణాళిక తయారు చేసి నాటించేలా చూస్తున్నారు.



జిల్లా స్థాయిలో అవార్డు అందుకుంటున్న మహిళా సభ్యులు

జిల్లాలో స్వశక్తి సంఘాల ద్వారా మండలాల్లో నాటిన వివరాలు ఇలా..

మండలం	స్వశక్తి సంఘాలు	సభ్యులు	నాటిన మొక్కలు
కోరుట్ల	786	9140	84631
మేడిపల్లి	823	10107	92960
పెగడపల్లి	840	8735	115550
జగిత్యాల	1195	14803	122370
కొడిమ్యాల	836	9746	107200
రాయికల్	1104	12856	131300
మల్యాల	923	11035	86230
సారంగాపూర్	840	9919	91850
కథలాపూర్	762	9913	74970
గొల్లపల్లి	958	10980	99460
వెల్గటూర్	1103	12206	80800
మల్లాపూర్	893	11382	132030
మెట్‌పల్లి	823	9018	83942
ధర్మపురి	1265	13692	150000
ఇబ్రహీంపట్నం	575	7061	74220

మహిళా భాగస్వామ్యంతో విజయవంతం

-అరుణశ్రీ, డీఆర్డీడీఏ, పీడీ



జిల్లాలో స్వశక్తి సంఘాలకు కేటాయించిన లక్ష్యాన్ని ప్రతి మహిళా సభ్యురాలు స్ఫూర్తిగా తీసుకుని విజయవంతం చేస్తున్నారు. గతంలో మరుగుదొడ్ల నిర్మాణం, ధాన్యం సేకరణపూర్తి స్థాయిలో సహకారం అందించి ఆదర్శంగా నిలిచారు. ప్రస్తుతం జిల్లాలో 16లక్షల మొక్కలను నాటడం లక్ష్యం కాగా ఇప్పటికే లక్ష్యం చేరుకోగా మరిన్ని నాటేలా చర్యలు తీసుకుంటున్నాం.

మొక్కల సంరక్షణలేక వాతావరణలో పెను మార్పులు

- మానస, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు



మొక్కల సంరక్షణ లేకపోవడంతో వాతావరణ సమతుల్యం దెబ్బతినడంతో జంతువులు, పక్షులు, మానవ జాతికి ప్రధానంగా నీరు ఎంతగానో అవసరం. పర్యావరణ పరిరక్షణకు 30శాతం మొక్కలు ఉండగా ప్రస్తుతం అలా లేకపోవడంతో సకాలంలో వర్షాలు కురవక అవస్థలు పడాల్సి వస్తుంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ప్రతి మహిళ కనీసం అయిదు నుంచి పది మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

రణరంగం

ప్రజాభిప్రాయసేకరణలో తెరాస, కాంగ్రెస్ వర్గీయుల ఘర్షణ

✦ కుర్చీలు విసురుకున్న వైనం ✦ కాళేశ్వరం ప్రాజెక్టుతో ఉత్తర తెలంగాణ సస్యశ్యామలం: ఎంపీ



ప్రాజెక్టు నిర్మాణానికి సంఘీభావం తెలుపుతున్న ప్రజాప్రతినిధులు, ప్రజలు

పెద్దపల్లి : ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి కోనసీమను మించేలా ఉత్తర తెలంగాణను కాళేశ్వరం ప్రాజెక్టుతో తీర్చి దిద్దుతామని పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ అన్నారు. ప్రాజెక్టులపై అవగాహనారాహిత్యంతో ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని ఆరోపించారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీలో కాళేశ్వరంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేస్తున్నపుడు టీఎంసీలు అంటే తెలియని కాంగ్రెస్ నాయకులు అవివేకంతో సభను అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రాఘవపూర్‌లోని రెడ్డి గార్డెన్స్‌లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. సభకు ఇన్‌ఛార్జి పాలనాధికారి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుసంధానమైన సిరిపురం బ్యారేజీ, అన్నారం, గోలివాడ పంప్‌హౌస్‌ల పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో ఎంపీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా భూసేకరణ జరిగి ప్రాజెక్టు పనులు జరుగుతుంటే కాంగ్రెస్ నాయకులు పనులను అడ్డుకుంటూ ప్రజా ఆగ్రహానికి గురవుతున్నారన్నారు.

కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మంథని ఎమ్మెల్యే పుట్ట మధుకర్, ఐడీసీ ఛైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భానుప్రసాదరావు, రామగుండం మేయర్ లక్ష్మీనారాయణ, పెద్దపల్లి నగర పంచాయతీ ఛైర్మన్ ఎలువాక రాజయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ రఘువీర్ సింగ్, కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజినీర్ రవిదాస్, ఆర్డీవో అశోక్‌కుమార్, పద్మయ్య, నీటిపారుదల శాఖ సీఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాభిప్రాయ సేకరణలో బాహాబాహీ

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో కాంగ్రెస్, తెరాస నాయకుల పరస్పర వాదనలతో ఉద్రిక్తంగా మారింది. సజావుగా సాగుతున్న సమావేశం..ఒక్కసారిగా వేడెక్కింది. భూ నిర్వాసితుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాంభట్ల శ్రీనివాస్ ప్రసంగాన్ని తెరాస వర్గీయులు అడ్డుకోవడంతో ఘర్షణకు ఆజ్యం పోసినట్లయింది. శ్రీనివాస్ సభావేదిక పైనే బైఠాయించారు. ఇన్‌ఛార్జి పాలనాధికారి సంయమనం పాటించాలని ఇరువర్గాలను కోరారు. ఒక్కసారిగా సభాప్రాంగణం రణరంగంగా మారింది. పరస్పరం కుర్చీలను విసిరేసుకుంటూ నినాదాలు చేసుకుంటూ దాడులకు దిగారు. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు శ్రమించారు. ఒక దశలో ఇద్దరు ఎమ్మెల్యేలు శాంతించాలని కోరినా పరిస్థితి అదుపులోకి రాలేదు. మాజీ మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు కాంగ్రెస్ వర్గీయులను పోలీసులు చెదరగొట్టారు. ఈ క్రమంలో పోలీసులతో శ్రీధర్‌బాబు వాగ్వాదానికి దిగారు. మరోవైపు భూనిర్వాసిత కమిటీ శ్రీనివాస్‌పై కొంతమంది దాడి చేశారు. పరిస్థితి అదుపు తప్పడంతో అతి కష్టం మీద పోలీసులు ఆందోళనకారులను వ్యానులో పెద్దపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దాడిలో శ్రీరాంభట్ల శ్రీనివాస్‌కు తీవ్రగాయాలవడంతో కరీంనగర్ అపోలో ఆసుపత్రికి తరలించారు.

పోలీస్‌స్టేషన్‌లో హైడ్రామా

మాజీ మంత్రి శ్రీధర్‌బాబు వర్గీయుల అరెస్టుతో పెద్దపల్లి పోలీస్‌స్టేషన్‌లో హైడ్రామా నెలకొంది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ వర్గీయులు, నిర్వాసిత మహిళలు పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని రహదారి పై బైఠాయించారు. ఎవరిని స్టేషన్‌లోకి అనుమతించకపోవడంతో రోడ్డు పైనే వేచి చూశారు. పెద్దపల్లి డీసీపీ విజేందర్ రెడ్డి, ఏసీపీ సింధుశర్మ, సీఐ మహేశ్‌లు మాజీ మంత్రి శ్రీధర్‌బాబుతో సహా 150 మంది కాంగ్రెస్ కార్యకర్తల వివరాలు తీసుకొని నోటీసులు అందజేసి అనంతరం విడిచిపెట్టారు. కాగా ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మంథని ఎమ్మెల్యే పుట్ట మధు, మాజీ మంత్రి శ్రీధర్‌బాబులు విలేకరుల సమావేశం నిర్వహించి ఎవరికి వారే ప్రాజెక్టు గురించి వాదోపవాదనలు, భిన్నాభిప్రాయాలు వెల్లడించారు.



కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులను వ్యాన్‌లో తరలిస్తున్న పోలీసులు

వేగంగా పంపుహౌజ్ పనులు

కొడిమ్యాల, న్యూస్‌టుడే: కొడిమ్యాల మండల కేంద్రంలో చేపట్టిన శ్రీపాద ఎల్లంపెల్లి ప్రాజెక్ట్ పంపుహౌజ్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని జగిత్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. బుధవారం కలెక్టర్ శరత్ పంపుహౌజ్ సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంపుహౌజ్ పనులు ఒప్పందం ప్రకారం డిసెంబర్ 31లోగా పూర్తికావాల్సి ఉండగా దీనిపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ పనులు వేగవంతం చేయగా గుత్తేదారు అక్టోబరు 31వరకు పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. విద్యుత్తు స్తంభాలు వేయడంలో కొంత జాప్యం జరుగుతోందని అధికారులు తెలుపగా విద్యుత్తుశాఖ అధికారులతో మాట్లాడి సమస్యలు లేకుండా చూస్తానని కలెక్టర్ అన్నారు. మేడారం పంపుహౌజ్ వద్ద ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయని ఆ పనులు పూర్తయ్యేలోగా కొడిమ్యాల పంపుహౌజ్ పనులు పూర్తిచేసి సిద్ధంగా ఉంచాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియను త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. దీంతో ఈ ప్రాంతం ప్రజల, రైతుల తాగు, సాగు నీటి కష్టాలు తొలగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో నరేందర్, తహసీల్దార్ రవీందర్‌రావు, ఆర్ఐ అఖిలేష్, ఎల్లంపెల్లి ప్రాజెక్ట్ ఈఈ శివకుమార్, డిఈఈ రఫీ, సర్పంచి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఎస్.శ్రీనివాస్, తెదేపా మండలాధ్యక్షుడు జి.నర్సయ్య, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పంపుహౌజ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ శరత్

జిల్లాలో నాటిన మొక్కలు 81.46 లక్షలు

జగిత్యాల, న్యూస్‌టుడే: జిల్లాలో హరితహారం కింద ఇప్పటి వరకు 81.46 లక్షలు మొక్కలు నాటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. బుధవారం రాత్రి ఆర్డీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 1.32 కోట్ల మొక్కలు నాటాలన్న లక్ష్యంగా నిర్ణయించి 60 శాతం సాధించామని మిగిలిన లక్ష్య సాధనకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ ఇప్పటి వరకు 7.58 లక్షలు, అటవీశాఖ 28.95 లక్షలు, రెవెన్యూ శాఖ 16.80 లక్షలు, అబ్కారీశాఖ 3.47 లక్షలు మొక్కలు నాటాయని జిల్లాలోని ప్రతి పట్టణం, ప్రతి గ్రామాల ప్రవేశం, నిష్క్రమించే రహదారుల్లో మొక్కలు నాటాలని ఎస్సారెస్పీ కాకతీయ కాలువపై తాటిపల్లి వరకు మొక్కలు నాటే కార్యక్రమం వెంటనే చేపట్టాలన్నారు. 40 వేల నాటి లక్ష్యం పూర్తి చేసిన గ్రామపంచాయతీల వివరాలను సమర్పించాలని కలెక్టర్ అన్నారు. డీఆర్వో శ్యాంప్రకాశ్, డీఆర్డీవో అరుణశ్రీ, డీఎఫ్‌వో రమేష్, డీటీవో రాజన్న, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, పురపాలక కమిషనర్లు పాల్గొన్నారు.

ఆరోపణలున్న వ్యక్తిని లద్దాఖ్ పంపిస్తారా?

సిరిసిల్ల(విద్యానగర్), న్యూస్‌టుడే: నేరెళ్ల సంఘటనలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్పీని సస్పెండ్ చేసి చేతులు దులుపుకొన్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్ విమర్శించారు. సిరిసిల్లలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేరెళ్లలో ఇసుక లారీల దహనానికి సంబంధంలేని అమాయకులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టిన ఎస్పీ విశ్వజిత్ కంపాటిని సస్పెండ్ చేయకుండా గౌరవంగా సత్కరిస్తున్నారన్నారు. అమరవీరుల స్మారకార్థక సమావేశానికి లద్దాఖ్ ప్రాంతానికి ఎస్పీని పంపించడం శోచనీయమన్నారు. జులై 3ననే ఎస్పీని లద్దాఖ్ పంపించడానికి ఉత్తర్వులు వచ్చాయనీ, జులై 4న నేరెళ్ల అమాయకులను అరెస్టు చేశారన్నారు. ప్రభుత్వం అక్రమంగా చేపడుతున్న కార్యక్రమాలకు సహకరిస్తేనే లద్దాఖ్ పంపించే ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసిందన్నారు. ఎస్పీ చర్యలపై ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ఎస్పీని లద్దాఖ్‌కు పంపించే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడెపు రవీందర్, నాయకులు అన్నల్‌దాస్ వేణు, గుండెల్లి వేణు, కంచెర్ల పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీని లద్దాఖ్ పంపించే ఆర్డర్ కాపీని చూపిస్తున్న సంజయ్

కరాటే అసోసియేషన్ కార్యదర్శిగా రాజిరెడ్డి



కరీంనగర్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే : కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా అనుబంధమైన తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా కరీంనగర్‌కు చెందిన గౌరు రాజిరెడ్డిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ ఒలంపిక్ కమిటీతో పాటు కామన్ వెల్త్ కరాటే ఫెడరేషన్, ఆసియా కరాటే ఫెడరేషన్ గుర్తింపు గల అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా నియామకం కావడం సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు చల్మెడ లక్ష్మినర్సింహారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వసంత్‌కుమార్, కోశాధికారి రామస్వామి, ఒలంపిక్ సంఘం బాధ్యులు జనార్దన్‌రెడ్డి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

జగిత్యాల ధరూర్‌క్యాంపు, న్యూస్‌టుడే: ప్రస్తుత విద్యా సంవత్సరంలో నూతనంగా ఏర్పాటు చేసిన జగిత్యాల ధరూర్‌క్యాంపులోని అర్బన్ రెసిడెన్షియల్ (బాలుర) పాఠశాలలో అర్హులైన బాలురకు ఉచిత ప్రవేశాలను కల్పించనున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారి ఎం.శ్యామ్‌సుందర్ తెలిపారు. 65 సీట్ల వరకు ఖాళీగా ఉన్నాయని, చదువు మధ్యలో మానేసినవారు, కుటుంబ ఆర్థిక పరిస్థితి వల్ల బడికెళ్లనివారు, ఇతర కారణాల వల్ల బడికెళ్లనివారు అర్హులన్నారు. 6-14 సంవత్సరాల్లోపు వయసుగల బాలురకు ప్రవేశాన్ని కల్పించి ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ అవకాశం వినియోగించుకోవాలని సూచించారు.

భూసేకరణ వేగం పెంచాలి

జగిత్యాల, న్యూస్‌టుడే: ప్రాజెక్టులు, ప్రభుత్వ అవసరాలకు కావాల్సిన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ ఆదేశించారు. బుధవారం రాత్రి రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష జరిపారు. అటవీ భూముల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మాదిగకుంట, పద్మనాయక వృద్ధాశ్రమమం భూముల విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు సంబంధించిన భూముల విషయమై ప్రకటనలు జారీ చేయాలని సదర్‌మాట్, బోలి చెరువు పరిహారం చెల్లింపుకు సిద్ధం కావాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేయతల పెట్టిన విత్తనశుద్ధి కేంద్రానికి సంబంధించిన భూముల ప్రతిపాదనలు సిద్ధంచేసి ప్రభుత్వానికి పంపించాలన్నారు. డీఆర్వో శ్యాంప్రకాశ్, డీఎఫ్‌వో రమేష్, నీటి పారుదల శాఖ ఈఈ నారాయణ రెడ్డి, ఎల్లంపల్లి ఈఈ శివకుమార్, ఆర్డీవో డాక్టర్ నరేందర్ పాల్గొన్నారు.

శ్రీరామ్‌సాగర్‌కు కొనసాగుతున్న వరద

జగిత్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: శ్రీరామ్‌సాగర్ జలాశయానికి వరదనీటి రాక కొనసాగుతోంది. సోమవారం సాయంత్రం 6 గంటలకు 46,786 క్యూసెక్కుల చొప్పున వరదనీరు రాగా బుధవారం ఉదయం 6 గంటల వరకు 27,405 క్యూసెక్కులకు తగ్గింది. బుధవారం సాయంత్రం 6 గంటల వరకు 16,336 క్యూసెక్కుల చొప్పున వరదనీరు ప్రాజెక్టులోకి వచ్చిచేరుతోంది. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 1091 అడుగులుకాగా సాయంత్రం 6 గంటలకు 1068 అడుగుల నీటిమట్టం ఉంది. ప్రాజెక్టు గరిష్ఠ నీటినిల్వ సామర్థ్యం 90.313 టీఎంసీలుండగా ప్రస్తుత వరదతో నీటినిల్వ 25.292 టీఎంసీలకు చేరింది.

ఆ స్వామికి మాంసమే నైవేద్యం


పూజలు అందుకుంటున్న స్వామివారు


రుద్రంగి ఆలయ ముఖద్వారం

శ్రావణ మాసం, దసరా రోజున రుద్రంగిలో ప్రత్యేకం ● రాష్ట్రంలో ఎక్కడా లేని ఆచారం

రుద్రంగి, న్యూస్‌టుడే

భక్తులు సాధారణంగా స్వామివారికి పూలతో పూజలు చేసి పండ్లు, ఫలహారాలు నైవేద్యంగా సమర్పిస్తారు. పూజలు చేసినప్పుడు భక్తులు కొందరు ఉపవాసం ఉంటారు. నియమ నిష్టలతో మాంసాహారానికి దూరంగా ఉండటం చూస్తుంటాం. రుద్రంగిలో మాత్రం ఇందుకు పూర్తి భిన్నం. రుద్రంగి ప్రహ్లాద పర్వతంపైన వెలసిన లక్ష్మీనరసింహస్వామికి శ్రావణ పౌర్ణమి తరవాత తప్పనిసరిగా మాంసం నైవేద్యంగా పెట్టి మొక్కులు చెల్లించుకుంటారు. ఒకవేళ ఆ సమయంలో వీలుకాని వార దసరా రోజున తప్పనిసరిగా మాంసం నైవేద్యంగా చూపిస్తుండటం ఇక్కడ ప్రత్యేకత. ఇది విని చాలా మంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నా స్థానికులు మాత్రం ఏళ్ల తరబడి వస్తున్న ఆచారంగా చెబుతుండటం గమనార్హం.

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని వేములవాడ -కోరుట్ల ప్రధాన రహదారి పైన శ్రీ ప్రహ్లాద పర్వతంపై స్వయంభువుగా వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణ మాసంలో శ్రావణ పౌర్ణమి తర్వాత వచ్చే రెండు బుధవారాలు, రెండు శనివారాలు స్వామివారికి మాంసం నైవేద్యం సమర్పిస్తారు. రాష్ట్రంలోని ఏ ఆలయంలో లేని విధంగా ఈ ఆలయంలో సుమారు 200 సంవత్సరాల క్రితం నుంచి ఆచారంగా వస్తుంది. రుద్రంగి మేజర్ పంచాయతీలో సుమారు 15 వేల మంది జనాభా ఉన్నారు. ఏటా శ్రావణ మాసంలో మొదటి 15 రోజులు నియమాలు పాటిస్తూ ఉపవాసాలు ఉంటారు. 15 రోజుల తర్వాత నుంచి గ్రామంలో ప్రతి ఇంటి నుంచి స్వామివారికి ఒడి బియ్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకుంటారు. శ్రావణ మాసంలో రెండు బుధవారాలు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. స్వామివారికి మాంసం నైవేద్యంగా పెట్టి గుడి వెనుక గుట్టపైన భక్తులకు ప్రసాదం అందజేస్తారు. శ్రావణ మాసంలో స్వామివారికి మొక్కులు చెల్లించుకోలేనివారు దసరా రోజు తప్పకుండా నైవేద్యం చూపిస్తారు.

మాంసం నైవేద్యం ఎలా...

సింగరయ్య స్వయంభుగా ఏర్పడిన స్వామివారిని ప్రతి నిత్యం అభిషేకించి, పూజలు చేసి స్వామివారికి నైవేద్యం పెట్టేవారని పెద్దలు చెబుతున్నారు. కాగా సింగరయ్య మాంసం తినే అయ్యవారు కావడంతో ప్రతి రోజు స్వామికి కల్లు, చేపలు తీసుకువచ్చి నైవేద్యం పెట్టేవారు. ఇది ఇలా ఉండగా గ్రామంలోని తక్కిన అయ్యవారులు అప్పటి సంస్థానాధీశులు ఇటిక్యాల సత్యనారాయణ దగ్గరకు వెళ్లి స్వయంభుగా వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామికి మాంసం, కల్లు నైవేద్యం పెడుతున్నట్లు సింగరయ్య మీద ఫిర్యాదు చేశారు. దీంతో సంస్థానాధీశులు భటులను పంపించడంతో పాటు మార్గమధ్యలో తాను ఉండి స్వామివారికి నైవేద్యంగా తీసుకువెళుతున్న సింగరయ్యను అడ్డగించారు. సింగరయ్య చేతిలో ఒక బుట్టలో చేపలు, మరో చేతిలో సొరకాయ, బుర్రలో కల్లు ఉన్నాయి. అప్పుడు సింగరయ్య మనస్సులో స్వామి నిరుపేదనైన నేను నీకు ఏ నైవేద్యం పెట్టగలను. ఇప్పుడు పెద్దలు నన్ను నిలువరిస్తున్నారు. నీ మీదే భారం వేస్తున్నాను అని వేడుకున్నారని పెద్దలు చెబుతున్నారు. నీచేతిలోవి ఎంటి అని సింగరయ్యను సంస్థానాధీశులు అడుగగా బుర్రలోవి పాలు అని చెప్పాడు. సింగరయ్య చేతి నుంచి బుర్రను తీసుకొని వాసన చూడగా బుర్రలోని కల్లు మంచి మీగడపాలుగా మారిపోయాయి. అలాగే బుట్టలోనివి ఏంటి అని ప్రశ్నించగా మంచి మల్లెలు అని తెలపగా దానిని తెరచి చూడగా మల్లెలుగా కనిపించాయట. స్వామివారు సింగరయ్య భక్తికి మెచ్చి ఆయన నోటి నుంచి వచ్చిన విధంగా కల్లును పాలుగా మార్చడంతో పాటు, చేపలను మంచి మల్లెలుగా మార్చారని చెబుతుంటారు. అప్పటి నుంచి నేటి వరకు అయ్యవారులే స్వామివారికి సేవలో కొనసాగుతున్నారు. కాగా గ్రామస్థులు స్వామివారికి నైవేద్యం పెట్టాలనుకునే భక్తులు మాంసం నేరుగా అయ్యవారికి అందజేస్తారు. అయ్యవార్లు వాటిని వండి అన్నంతో కలిపి స్వామివారికి నైవేద్యం పెట్టి గుడి పైన ఉన్న పెద్ద గుహలో భక్తులకు ప్రసాదం అందజేస్తారు.


ఆలయం వెనుక స్వామివారి ప్రసాదం తయారు చేస్తున్న దృశ్యం (స్టీలు గిన్నెలో మాంసం కూర)


అన్నంలో మాంసం కూర కలిపి భక్తులకు ప్రసాదం అందజేస్తున్న దృశ్యం

మా పూర్వీకుల నుంచి వస్తుంది



- పరాకుశం లక్ష్మీనర్సయ్య, అయ్యవారు

నా చిన్నతనంలో నుంచే మా పూర్వీకులు స్వామివారికి మాంసం నైవేద్యం పెడుతున్నారు. నేను గత 20 సంవత్సరాలుగా స్వామివారికి సేవ చేస్తున్నాను. చాలా మహిమ కలిగిన స్వామి. గ్రామంలో బయట దేశాలకు వెళ్లాలి అనుకునే వారు, దేశం నుంచి వచ్చిన వారు అందరూ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. శ్రావణ మాసంలో శనివారాల కంటే రెండు బుధవారాలు భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది.

ఇక్కడ మాత్రమే అవకాశం



- పిప్పరి మోహన్, ఆలయ ఛైర్మన్

శ్రావణ మాసంలో మాత్రమే స్వామివారికి మాంసం నైవేద్యం పెట్టడం జరుగుతుంది. ఇప్పుడు వీలులేని వారు మాత్రం దసరా రోజు స్వామివారికి నైవేద్యం సమర్పిస్తారు. ఆలయాన్ని చాలా మంది సహకారంతో అభివృద్ధి చేశాము. రుద్రంగిలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని ఉత్సవ మూర్తులు మాత్రమే భక్తుల ఇంటికి నేరుగా వెళ్లి ఒడిబియ్యం స్వీకరిస్తారు. ఇందుకు మేము నామమాత్రంగా రూ.500 ఫీజు వసూలు చేస్తున్నాము. ఈ అవకాశం కేవలం ఇక్కడ మాత్రమే ఉంది.

ఈ ఆలయంలోనే ఉంది



- అల్లె శంకర్, కవి, రుద్రంగి

నేను రుద్రంగి శ్రీలక్ష్మీనరసింహస్వామిపై పలు శతకాలు రచించాను. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా స్వామివారికి నైవేద్యంగా మాంసం సమర్పించడం కేవలం మన రుద్రంగి ఆలయంలోనే ఉంది. నేను రచించిన శతకాలను ఇంకా ముద్రించలేదు. నాకు దాతలు సహకరిస్తే వాటిని ముద్రించి ప్రజలకు అందుబాటులో ఉంచుతాను. అలాగే ఆలయానికి సంబంధించిన పలు అంశాలను పలువురి సహకారం తీసుకుని వెబ్‌సైట్‌లో ఏర్పాటు చేయాలని కూడా అనుకుంటున్నాను. త్వరలోనే వాటిని పూర్తి చేస్తాం.

విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పెంపే లక్ష్యం

జిల్లా పాలనాధికారి సర్ఫరాజ్ అహ్మద్

భగత్‌నగర్(కరీంనగర్), న్యూస్‌టుడే : విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా పాలనాధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఉపకారవేతనాలు మంజూరు చేస్తోందని, దరఖాస్తు ప్రక్రియను దసరా సెలవుల్లోగా పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం కరీంగనగర్‌లోని ఆడిటోరియంలో 'స్వచ్ఛ భారత్- స్వచ్ఛ విద్యాలయం' పేరుతో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రపంచంలో అత్యధిక మందికి వచ్చేవి అంటువ్యాధులేనని, వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడమే ఇందుకు కారణమని అన్నారు. విద్యార్థులు సబ్బుతో చేతులు, కాళ్లు శుభ్రం చేసుకునేలా ఉపాధ్యాయులు అవగహన కల్పించాలన్నారు. పాఠశాల గోడలపై విద్యార్థులకు అవగాహన కలిగించేలా చిత్రాలు గీయించాలని సూచించారు. జిల్లాలోని 62 పాఠశాలలో లఘుచిత్రాలు ప్రదర్శించడానికి ప్రొజెక్టర్లు సమకూర్చుకోవాలన్నారు. మైనార్టీలకు 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు, బీసీలలో 9 నుంచి 10వ తరగతి వరకు, ఎస్సీ, ఎస్టీలలకు 5 నుంచి 10వ తరగతి వరకు ఉపకారవేతనాలను మంజూరని వివరించారు. అక్టోబర్ 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంని, కానీ దసరా సెలవుల్లోపు ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని ఆదేశించారు. యూనిసెఫ్ ప్రతినిధి మణికంఠ వ్యక్తిగత పరిశుభ్రతను వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్‌రావు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పెరుక యాదయ్య, బీసీ అభివృద్ధి అధికారి సరోజ, మైనార్టీ అభివృద్ధి అధికారి అహ్మద్ అలీ, విద్యాశాఖాధికారి రాజీవ్, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి అధికారి అంబాజీ, డీఆర్‌డీఏ అధికారి కిషన్ స్వామిలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి సర్ఫరాజ్ అహ్మద్


పాల్గొన్న ఎంఈవోలు, ఉపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమాధికారులు


గోధుమ నారును నిమజ్జనానికి తీసుకువెళుతున్న యువతులు

వేడుకగా తీజ్ ఉత్సవాలు

వీర్నపల్లి, న్యూస్‌టుడే: వీర్నపల్లి మండలం మద్దిమల్ల తండాలో బుధవారం సాయంత్రం తీజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గిరిజనుల ఆరాధ్యదైవమైన మేరామా సేవాబాయికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించుకున్నారు. తండా శివారులో ప్రత్యేక పందిళ్లను ఏర్పాటు చేశారు. వెదురు బుట్టలలో యువతులు గోధుమ గింజలను వేశారు. తొమ్మిది రోజులపాటు ఉపవాస దీక్షలు చేపట్టారు. ప్రతీరోజు భక్తిశ్రద్ధలతో నీటిని పోస్తూ పూజలు జరిపారు. గోధుమనారు ఏపుగా పెరిగితే వారి కోరికలు తీరుతాయని యువతుల ప్రగాఢ నమ్మకం. చివరి రోజున బుట్టలను కిందకు దింపి పండగను జరుపుకున్నారు. గిరిజన మహిళలు, యువతీయువకులు సంప్రదాయ నృత్యాలతో అలరించారు.

ప్రతిభ

Junior Inter

STUDY PLAN

CHEMISTRY

A top ranker says that clear cut strategy, clarity of concepts, memorising the formulae and focussed preparation are essential for grand success. Systematic planning helps to get good score in competitive exams. By doing so one can reach the goal easily.

The 'brain of chemistry' is..

Writer: A.N.S. Sankara Rao, Subject Expert



Read Chemistry regularly early in the morning in order to retain chemistry for ever. Identify most repeated VSAQs (2 Marks), SAQs (4 Marks), LAQs (8 Marks) from previous I.P.E. papers. It is comfortable to answer in LAQs, SAQs and VSAQs order for 100% score in B.I.E. Most of the times some of the VSAQs are not repeated from few lessons, so one must learn all VSAQs given at chapter end, intext, inbox and solved questions.

For Very Short Answer Questions

(SAQs - 2 Marks)

Put more efforts on States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium & Acids-bases, Alkali & Alkaline earth metals, Group 13 & 14 elements, Environmental Chemistry and Organic Chemistry.

For Short Answer Questions

(SAQs - 4 Marks)

Learn questions from States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium and Acids - Bases, H_2 & Its compounds, 13th & 14th groups, Chemical bonding and Organic Chemistry.

For Long Answer Questions

(LAQs - 8 Marks)

3 LAQs are coming only from Atomic Structure, Classification of elements, Chemical bonding and Organic Chemistry.

Atomic Structure

(8 Marks)

★ **For I.P.E.:** LAQs 1) 4 Quantum numbers 2) Postulates, limitations of Bohr's model of H atom, line spectrum of H atom.

★ **For competitive exams:** Rydberg's equation, work function, K.E., P.E., T.E., de Broglie, Heisenberg's uncertainty principle related problems and concepts. Quantum numbers, shapes of orbitals, quantum mechanical model, radial nodes and angular nodes.

Classification of Elements And Periodicity in Properties

(8 Marks)

★ **For I.P.E:** LAQs 1) $I.E._1$ & $I.E_2$, Comparison, Factors effecting 2) s, p, d, f block elements 3) Periodic property def. & their variation in group & period- I.E, E.N., E.G.E., atomic radius, nature of oxides.

★ **For competitive exams:** Criss - Cross rule, position of elements, valency, types of radii, iso electronic and all the periodic properties (exceptions trends in groups, periods and both).

Chemical Bonding And Molecular Structure

(4 + 4 or 8 Marks)

We can consider this lesson as back bone of entire chemistry. Clarity of each & every concept is very important for all types of exams.

★ **For I.P.E:** LAQs 1) Hybridisation (def. & sp, sp^2, sp^3 types) 2) MOED of O_2 & N_2– their bond order & magnetic nature.

SAQs: 1) Hybridisation of PCl_5 & SF_6

2) Hydrogen bond, types

3) Dipole moment def., applications

4) Dative bond def., examples



5) Postulates of VSEPR theory.

★ **For competitive exams:** Complete MOT, VSEPR Theory, formal charge, hybridisation, Hydrogen bond, Fajan's rules, dipole moment, no. of lone pairs - bond pairs and bond parameters.

States of Matter : Gases and Liquids

(2 + 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Postulates of Kinetic molecular theory of gases 2) Deduction of gas laws: Avogadro, Boyle, Charle's, Dalton, K.E, Graham's law 3) Derivation of ideal gas equation 4) Graham's law (def. & problem) 5) Dalton's law (def. & problem) 6) 3 types of speeds (def. & problem) and solved problems 4.4 to 4.6.

★ **VSAQs:** 4, 10, 15, 18, 19, 22, 32 to 35, 42, 43, 45 and 4.7 to 4.10

★ **For competitive exams:** Vander Waal's equation, K.E., problems on 3 types of speeds, Graham's Law, Dalton's law and concepts of viscosity, Surface tension.

Stoichiometry

(2 + 4 Marks)

Stoichiometry is heart of chemistry. Art of learning physical chemistry lessons and some of the Inorganic chemistry lessons are well linked with this lesson.

★ **For I.P.E:** SAQs: 1) Balancing of redox reactions in acid medium & basic medium 2) E.F. & M.F. related problems.

★ **VSAQs:** 1, 3, 5 to 8, problems on w-w, w-v, v-v and equivalent weights solved problems: 5.1, 5.2, 5.4, 5.6 to 5.9, 5.14 law of definite proportions, law of multiple proportions.

★ **For competitive exams:** Significant figures, accuracy, precise, oxidation numbers, M, N, m, x, Eq. Wts, E.F., M.F., oxidising and reducing agents, mole concept, stoichiometric calculations.

Thermodynamics

(4 or 2 + 2 marks)

★ **For I.P.E.:** SAQs: 1) Hess's law 2) $C_p - C_v = R$ 3) Problems on types of Enthalpies.

★ **VSAQs:** 2, 14, 22, 25, 29, 32, 37 and intext questions 6.3, 6.4, 6.11, 6.12

★ **For competitive exams:** State function, path function, 1st, 2nd, 3rd laws of thermodynamics, entropy, enthalpy of formation, combustion, H, E, G related problems, criteria of spontaneity (ΔG, ΔH, ΔS linked), extensive and intensive properties.

Chemical Equilibrium & Acids - Bases

(2 + 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Lechatlier's principle (def. & synthesis of SO_3 & NH_3) 2) K_C, K_P relation for SO_3, NH_3 equilibria 3) Lewis theory 4) Buffer solutions (def, types, examples, buffer action, problems) 5) Salt Hydrolysis def. & nature of 3 types of salt solutions 6) Solubility - Solubility product - common ion effect and intext questions 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **VSAQs:** 1, 4, 5, 7, 11, 12, 13, 24, 26, 30, 31, 69. Intext Questions: 7.2, 7.5, 7.7, 7.11, 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **For competitive exams:** Q_C & K_C, K_C & K_P relation, problems on pH, K_w, K_a, K_b, K_c, Ksp, buffer solutions and salt hydrolysis of different salts.

Hydrogen & Its Compounds

(4 Marks)

★ **For IPE:** SAQs: 1) Utility of H_2 as fuel 2) Temporary & Permanent hardness of water calgon (or ion exchange method). 3) All types of hydrides 4) Oxidising and reducing properties of H_2O_2. 5) Preparation of H_2O_2 by auto oxidation method & electrolytic method.

★ **VSAQs:** There is a possibility of asking two 2 marks questions like What is syn gas/ Coal gasification/ Auto protolysis/ Uses of D_2O/ M.P., B.P. of D_2O/ 3 isotopes of H/ Use of H_2 in welding of high melting metals/ Water is amphoteric in Bronsted sense/ Why B.P. of H_2O is greater than H_2S?

★ Chapter end questions: 1, 2, 4, 5, 9, 10, 11, 15, 16, 19, 33.

★ **For competitive Exams:** Types of hydrides, problems on H_2O_2 & Hardness of water. Comparison of physical properties of H_2 & D_2, H_2O & D_2O, Calgon & ion exchange methods.

Alkali & Alkaline Earth Metals

(2 + 2 Marks)

★ **For IPE:** VSAQs: Biological importance of Ca^{+2}, Mg^{+2}, Na^+, K^+, Lesson end questions: 3, 4, 5, 6, 11, 12, 14 to 28, 33, 34, 36, 37, 42, 43. Why is KO_2 is paramagnetic? What is the Oxi. state of K in KO_2?

★ **For competitive exams:** Order of hydrated ions size, order of density, SRPs, reducing strength, solubility, lattice enthalpies of IA metals, Na-K pump, IA, IIA metal solutions in NH_3 (liq.), Uses of Cu-Be, Mg-Al alloys, Mg CO_3. It is advisable to make notes of key points & trends of periodic properties (especially anamalous properties) of 1st to 18th groups.

Group -13 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Borax bead test 2) Structure of Diborane 3) Preparation & Chemical Properties of B_2H_6.

★ **VSAQs:** 1) Formula of borazine & Its common name. 2) Inert pair effect def. Stability of Tl^{+1} Salts. 3) Hybridisation of B in Borazine & Diaborane.

4. Structure of Borazole & Orthoboric acid.

★ **For competitive exams:** Physical properties, Inert pair effect, structural aspects of diborane, borax, boric acid, chemical properties of diborane, borax bead test, in text, inbox questions.

Group - 14 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Difference in properties of diamond and graphite 2) Write a short note on allotropy, catenation, inert pair effect, green house effect.

★ **VSAQs:** 1 to 31, 34d, 41, 42, 43c, 44, 45a, b, 48, 50 a, b, c, uses of Zeolites, silicones, what are fullerenes? CCl_4 doesn't dissolve in water but $SiCl_4$ dissolves. Why?

★ **For competitive exams:** Inert pair effect, uses & structures of Silicates, Silicones, Zeolites, pH of $H_2CO_3/H_2CO_3^-$ system, structure of fullerene, Types of Oxides, hydrolysis of compounds.

Environmental Chemistry

(2 + 2 Marks)

★ **For I.P.E.:** VSAQs: Sink, receptor, BOD, COD, pollutant, contaminant, TLV, Eutrophication, BOD values of clean and polluted water, DO (def. values of cold water & air), green house effect, acid rains (def., gases, causes, ill effects), chapter end questions 23, 29, 1, 2, 6, 15, 17.

★ For competitive exams: All key points.

Organic Chemistry

(2 + 4 + 4 or 2 + 8 = 10 Marks)

Organic chemistry is the 'brain of chemistry' as it is well connected to fundamentals of other lessons like chemical bonding. Highest weightage is given to this lesson. Once the logic of this lesson is known, one can score good marks in all types of exams. It is very essential to learn all the basics, concepts & their applications to score good marks in EAMCET, NEET, BITSAT, JEE Mains & Advanced like exams.

★ **For I.P.E.:** LAQs: 2 preparations & all chemical properties of C_2H_2, C_2H_4, C_6H_6

★ **SAQs:** 11 to 17, 32, 37, 39, 42, 43, 49, 57 and 59.

★ **VSAQs:** Isomers of C_3H_6O, What is polymerization? IUPAC Nomenclature (names & structures), chapter end questions: 1 to 8, 27 and solved problems 13.1 to 13.12, 13.19, 13.20 to 13.25, 13.30, 13.34, 13.36, 13.38.

★ **For competitive exams:** Identification of prefix, root word, primary & secondary suffix in organic compounds make IUPAC nomenclature easier. All named reactions, qualitative & quantitative analysis calculations, reactions, types of isomerism, conformers of ethane, electron displacement reactions, directional influence of functional groups in monosubstituted benzene, reaction mechanisms, conversions, bond parameters several revisions are required to retain Organic chemistry in mind.

జనరల్ స్టడీస్

ఎకానమీ

ప్రతిభ

భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో అతిపెద్ద పరోక్ష పన్ను సంస్కరణగా ఆవిర్భవించిన వస్తు-సేవల పన్ను (జీఎస్టీ) 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. దేశ మార్కెట్లను ఏకీకృతం చేసేలా ఒకే పన్ను విధానం రావడం వల్ల వస్తువులు ఎక్కడైనా ఒకే ధరకు లభించడమే కాకుండా, దాదాపు 17 పరోక్ష పన్నులు ఇప్పుడు ఒకే పన్నుగా అవతరించాయి. 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ప్రధాని నరేంద్ర మోదీ దీన్ని అభివర్ణించారు.

జీఎస్టీని మొదట అమల్లోకి తెచ్చిన దేశం?



రచయిత
- దాడి నారాయణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్

జీఎస్టీ పరిణామక్రమం

జీఎస్టీ ఆలోచన 1986-87 లోనే మన దేశంలో మొగ్గ తొడిగింది. గత పదిహేడేళ్లలో సుదీర్ఘ కసరత్తు జరిగి 2017 లో అమల్లోకి వచ్చింది. 2000 లో నాటి ఎన్డీయే సర్కారు హయంలో ఏర్పాటుచేసిన ఆర్థిక సలహా కమిటీ సూచనల మేరకు అసిమ్‌దాస్ గుప్తా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత పన్ను సంస్కరణలను వేగవంతం చేసే లక్ష్యంతో 2003 లో విజయ్ కేల్కర్ నేతృత్వంలోని కమిటీ 12 వ ఆర్థిక సంఘం సూచించినట్లుగానే జీఎస్టీని తీసుకురావాలని 2005 లో సిఫారసు చేసింది. జీఎస్టీని 2010 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తెస్తామని నాటి యూపీఏ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. ఆ తర్వాత 2011 లో యూపీఏ ప్రభుత్వం లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టింది. జీఎస్టీ కమిటీ ఛైర్మన్ పదవి నుంచి అసిమ్‌దాస్ గుప్తా తప్పుకోవడంతో కె.ఎం. మణికి ఆ బాధ్యతలు అప్పగించారు. ఇలా చాలారోజులు ఈ బిల్లు రాజకీయాల మధ్య నలిగిపోయింది. చివరికి 2015 లో లోక్‌సభలో, 2016 లో రాజ్యసభలో ఆమోదం పొంది 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా 160 కి పైగా దేశాల్లో అమల్లో వున్న జీఎస్టీని 1954 లో ఫ్రాన్స్ తొలిసారిగా అమల్లోకి తీసుకొచ్చింది. మన దేశంలో జీఎస్టీ మండలి 18 సార్లు సమావేశమైంది.

జీఎస్టీ అంటే...

పన్నెండేళ్ల కిందట అమల్లోకి వచ్చిన వ్యాట్ (VAT) లో ఎన్నో లోపాలు, లొసుగులు ఉండటం, వివిధ రాష్ట్రాల్లో, వివిధ రకాల పన్నులు, పన్ను రేట్లు ఉండటంతో ఒక సమగ్ర పన్ను విధానాన్ని రూపొందించాల్సి వచ్చింది. సేల్స్‌టాక్స్, సర్వీస్‌టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, ఎంట్రీ టాక్స్, పర్చేజ్ టాక్స్ అనే రకరకాల పన్నుల స్థానంలో 'ఒకే పన్ను'గా అమల్లోకి వచ్చిందే జీఎస్టీ. దీనివల్ల దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలవుతుంది. దేశంలో ఇప్పుడు ప్రతి వస్తువుకీ ఎక్కడైనా ఒకే శ్లాబులో పన్ను పడుతుంది. అయితే వివిధ రకాల వస్తువులు, సేవల వర్గీకరణను బట్టి వాటిపై విధించే పన్నుల శ్లాబులు దేశమంతా 0, 5, 12, 18, 28 శాతాలుగా విధిస్తారు. జీఎస్టీ పూర్తి స్వరూపాన్ని తెలుసుకుంటే అది మంచో చెడో, లాభమో, నష్టమో మనం అర్థం చేసుకోవచ్చు.

జీఎస్టీ ప్రభావం... అంచనా

సాధారణ పౌరుడి మీద ఈ కొత్త పన్ను ప్రభావం ఎలా ఉండబోతోంది? అసలు సామాన్యుడికి అంతిమంగా ఒరిగేదేంటన్న ప్రశ్న చిక్కుముడిలాగే మిగిలిపోయినా వినియోగదారుడే రాజు అనే జీఎస్టీ మౌలిక స్ఫూర్తి సాకారం కావడానికి, దాని ప్రతిఫలాలు పొందడానికి కొంతకాలం వేచిచూడక తప్పదు. ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలోని జీఎస్టీ మండలి ముమ్మందు మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సామాన్యులు రోజువారీ ఉపయోగించే వస్తువుల్లో 81% సున్నా నుంచి 18% లోపు పన్ను పరిధిలోకి వచ్చాయి. తద్వారా సంస్థలు పన్ను ప్రయోజనాలను వినియోగదారులకు అందిస్తున్నాయో లేదో చూడటానికి 'యాంటీ ప్రాఫిటీరింగ్' కమిటీ పనిచేస్తుంది. ఈ కమిటీకి ధరలు తగ్గించని సంస్థల లైసెన్స్‌ను రద్దు చేసే హక్కు ఉంటుంది.

అలాగే సంస్థలకు 'ఇన్‌పుట్ క్రెడిట్' వల్ల ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. వ్యాట్‌లో వివిధ దశల్లో విధించే పన్ను స్థానంలో జీఎస్టీ రావడం వల్ల ఒకే పన్ను విధానం అమలవుతోంది. దీంతో లభించే ఇన్‌పుట్ క్రెడిట్ పన్ను చెల్లింపులను ప్రోత్సహిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి దగ్గర 1000 రూపాయలకి ఒక వస్తువును కొని, దాన్ని 1500 కి తిరిగి అమ్మితే, రెండో వ్యాపారి పై 500 రూపాయలకు పన్నుకడితే సరిపోతుంది. మొదటి 1000 రూపాయలకు మొదటి వ్యాపారే పన్నుకట్టాడు కాబట్టి, రెండో వ్యాపారికి ఇన్‌పుట్ క్రెడిట్ లభ్యమవుతుంది. ఇది సంస్థలకు పన్ను భారాన్ని తగ్గిస్తుంది.

అలాగే ఒక వస్తువు ఏ ప్రాంతంలో తయారైనా, అది చివరిగా ఏ ప్రాంతంలో వినియోగమవుతుందో, ఆ ప్రాంత రాష్ట్రానికే దాని తాలూకు పన్ను దక్కుతుంది. తత్ఫలితంగా ఎక్కువ కొనుగోలు శక్తి ఉన్న రాష్ట్రాలకు పన్నుల ఆదాయం ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. అలాగే గతంలో వేర్వేరు రాష్ట్రాల మధ్య సరకు రవాణా పన్నులు ఎక్కువగా ఉండటంతో చిన్న రాష్ట్రాలు వెనకడుగు వేసేవి. ఇప్పుడు వెనకబడిన రాష్ట్రాలు తమ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా రవాణా చేయగలుగుతాయి. దేశంలో ఎగువ మధ్యతరగతి ప్రజలు, సంపన్నులపైనా, చిన్న వ్యాపారులపైనా, ప్రముఖ బహుళజాతి సంస్థలపైనా జీఎస్టీ భారంగానే ఉందనవచ్చు. ఎంట్రీటాక్స్ రద్దుతో చెక్‌పోస్టుల్లో అవినీతికి అడ్డుకట్ట పడుతుందని చెప్పవచ్చు. ప్రతి వ్యాపారి, సంస్థ పన్ను రిటర్నుల నిర్వహణంతా పూర్తిగా ఆన్‌లైన్‌లోనే చేయాలనే నిబంధన ఉండటంతో దీనిలో నమోదు చేసుకున్న ఏ వ్యాపారీ పన్నుల నుంచి తప్పించుకోలేడు. కాబట్టి వ్యవస్థలో నల్లధనం ఎంతో కొంత తగ్గే అవకాశం ఉంది. అలాగే పన్ను చెల్లింపుదార్లకు జీఎస్టీ బిల్లు రాయితీలు, ప్రయోజనాలు కల్పిస్తుండటంతో సంస్థలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకునేందుకు సన్నద్ధత వ్యక్తం చేస్తాయి. జీఎస్టీ పరిధిలోకి వచ్చే ప్రతి వ్యాపారికీ జీఎస్టీ కంప్లయిన్స్ రేటింగ్ లభిస్తుంది. సంస్థలు ఈ రేటింగ్ పెంచుకునే క్రమంలో సమర్థంగా పనిచేస్తాయి. మన జీడీపీలో పన్నుల వాటా పెరుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే ప్రస్తుత మన జీఎస్టీ రేట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ రాబోయే కాలంలో పన్నుల ఆదాయం, పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడం వల్ల పన్నురేట్లు తగ్గే అవకాశం ఉంది. ఈ చారిత్రాత్మక పన్ను వల్ల సామాన్యులు కొన్ని లాభాలను అందుకోవడమే కాదు, కొన్ని త్యాగాలకు సిద్ధపడకా తప్పదు. కొన్ని వస్తువులపై పన్ను భారం తగ్గినట్లు కనిపించినా సేవా పన్నుల రూపంలో తిరిగి రాబట్టుకోవడం జీఎస్టీ ప్రత్యేకత.

జీఎస్టీ స్వరూపం - అమలు

వస్తువు తయారీ నుంచి వినియోగదారుడికి చేరేవరకూ వివిధ దశల్లో అదనపు విలువపై పన్నుభారం పడటం జీఎస్టీ ప్రత్యేకత. సరఫరాదారుడు లేదా వినియోగదారుడు ఉన్న ప్రదేశంలో పన్ను వసూలుచేసే 'గమ్యం ఆధారిత' పన్ను దీనిలో భాగం. జీఎస్టీ మండలి సిఫారసు మేరకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు జీఎస్టీ రేట్లను ప్రకటిస్తాయి. అంటే ఒక వస్తువు లేదా సేవపై పన్ను తగ్గించాలన్నా పెంచాలన్నా అది జీఎస్టీ కౌన్సిల్‌కే సాధ్యం. ఈ మండలిలో కేంద్ర ఆర్థికమంత్రి ఛైర్మన్‌గా, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు. 0, 5, 12, 18, 28 శాతం పన్నురేట్లతో పాటు, బంగారం, బంగారు ఆభరణాలపై 3% ప్రత్యేక జీఎస్టీని ప్రతిపాదించారు. కొన్ని వస్తువులపై ప్రత్యేక సెస్సులు విధించి ఇలా వసూలైన ఆదాయాన్ని జీఎస్టీ అమలుతో ఆదాయాన్ని కోల్పోతున్న రాష్ట్రాలకు నష్టాన్ని భర్తీ చేయటానికి కేటాయిస్తారు. ద్వంద్వ జీఎస్టీ విధానాన్ని, సమీకృత జీఎస్టీ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సదుపాయంతో పన్నుపై పన్ను లేకపోవడం వల్ల పన్నుల పరిధి విస్తృతమై, ధరలు తగ్గి, పన్ను ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది. జీఎస్టీతో రాష్ట్రాల పన్ను రాబడి తగ్గితే, దాన్ని వచ్చే అయిదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది. జీఎస్టీ అమలుకు 'జీఎస్టీ నెట్‌వర్క్' (GSTN) పేరుతో లాభాపేక్షలేని ఒక సంస్థను ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి - వ్యాపారులకు మధ్య, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జీఎస్టీ అమలు విషయంలో ఏదైనా వివాదం తలెత్తితే దాని పరిష్కారానికి జీఎస్టీ కౌన్సిల్ ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుంది.

రూ. 20 లక్షల కంటే అధిక వార్షిక వ్యాపారాదాయం ఉన్నవారంతా జీఎస్టీ పరిధిలోకి వస్తారు. దిగుమతులను అంతర్రాష్ట్ర లావాదేవీగా పరిగణించి IGST విధిస్తారు. ఎగుమతుల మీద జీఎస్టీ ఉండదు. సెక్యూరిటీ లావాదేవీలకు, SEZ యూనిట్లకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అలాగే మద్యం, పెట్రోలియం ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న పన్నులనే విధిస్తారు. వీటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదు. వీటిని ఎప్పుడు తీసుకురావాలనే అంశంపై జీఎస్టీ కౌన్సిల్ భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటుంది.

రద్దయ్యే కేంద్ర పన్నులు..
కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ, అదనపు ఎక్సైజ్ డ్యూటీ, కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ (CVD) ప్రత్యేక అదనపు కస్టమ్స్ డ్యూటీ, సేవాపన్ను.

రద్దయ్యే రాష్ట్ర పన్నులు..
రాష్ట్ర వ్యాట్ (VAT), కేంద్ర అమ్మకం పన్ను, విలాస సుంకం, ప్రవేశ పన్ను, వినోద పన్ను (స్థానిక సంస్థలు విధించేవి మినహా) ప్రకటనలపై పన్ను, కొనుగోలు పన్ను, లాటరీలు, పందెం, జూదంపై పన్ను.

జీఎస్టీపై అపోహలు - వివిధ రంగాలపై ప్రభావం

దేశంలో అన్ని రంగాల పురోగమనమే ధ్యేయంగా దూసుకొచ్చిన జీఎస్టీ సమాఖ్య స్ఫూర్తికి చక్కటి ఉదాహరణ. వివిధ రాష్ట్రాల మధ్య ఆరోగ్యకర పోటీకి ఆస్కారమిస్తుంది. అయితే ఏదైనా కొత్త సంస్కరణ అమల్లోకి వచ్చినప్పుడు కొన్ని రంగాలపై సానుకూల, మరికొన్నింటిపై ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. మరికొన్నింటిపై ఏ విధమైన ప్రభావం ఉండకపోవచ్చు. అయితే జీఎస్టీ అమల్లో ప్రభుత్వ కృషితో పాటు పన్ను చెల్లింపుదార్లు, వ్యాపారుల సహకారం ముఖ్యం. దాదాపు 130 కోట్ల మంది జనాభా, 2.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశాన్ని ఏకీకృతంగా రూపుదిద్దడం సామాన్యమైన విషయం కాదు. స్వాతంత్ర్యానంతరం అమల్లోకి వచ్చిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా దీన్ని ప్రశంసిస్తున్నారు. అయితే జీఎస్టీ వల్ల ధరలు పెరుగుతాయనేది అపోహ మాత్రమే. నిత్యావసరాలు, ఆహార పదార్థాలపై పూర్తిగా పన్ను తొలగించారు. రాష్ట్రాలకు ఆదాయం తగ్గినా 2015-16 ఆర్థిక సంవత్సరంలో ప్రామాణికంగా వచ్చిన రాబడికి 14% అదనంగా ఇస్తారు. ఏటా ఇలా లెక్కించి లోటును భర్తీచేస్తారు. వ్యాపారులకు ఆన్‌లైన్‌లో నమోదు వల్ల పన్ను విధానం మరింత సరళీకృతమవుతుంది. రాష్ట్రాలకు పన్నుల ద్వారా వచ్చే రాబడిలో జీఎస్టీ పరిధిలోకి వచ్చేది 38 శాతం వరకు మాత్రమే ఉంటుంది. కొత్త వ్యవస్థలోకి మారడానికి కంపెనీలు ఏకకాల భారీ వ్యయాలను మోయాల్సి ఉన్నా దీర్ఘకాలంలో లాభాలే పొందుతాయి. రవాణా కంపెనీలకు అత్యధిక ప్రయోజనం ఉంటుంది. రాష్ట్రాలకు సేవా పన్నుల నుంచి అదనపు రాబడి వస్తుంది.

జీఎస్టీ వల్ల ఎఫ్ఎంసీజీ (FMCG) దీర్ఘకాలంలో ప్రయోజనం కలిగి సరఫరా మెరుగుపడి, 81 శాతం ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. అయితే బ్యాంకింగ్, బీమా, టెలికాం సేవలు మరింత ప్రియం కానున్నాయి. ఆభరణాల ధరలు స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. వాహన రంగంలో విలాసవంతమైన కార్లపై పన్నుభారం తగ్గే అవకాశం ఉంది. అయితే జీఎస్టీ మండలి దీనిపై సమీక్ష జరిపితే, భవిష్యత్తులో వాహన రంగ ధరల్లో స్వల్పహెచ్చు తగ్గులు సంభవించవచ్చు. ఎలక్ట్రానిక్స్ రంగంపై జీఎస్టీ ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. బొగ్గుపై పన్నురేటు తగ్గడంతో సిమెంట్‌పై జీఎస్టీ ప్రభావం స్వల్పంగానే ఉంది. ఇనుము, ఉక్కు రంగాలకు కొంత సానుకూలత ఉంది.

ఇటీవల జీఎస్టీ మండలి సమావేశంలో అదనంగా 66 రకాల వస్తువులపై పన్నుపోటును జీఎస్టీ మండలి ఉపసంహరించింది. అలాగే జీఎస్టీ రాక ముందు వివిధ రాష్ట్రాలు చేపట్టిన వివిధ అభివృద్ధి, ఉత్పాదక ప్రాజెక్టులపై ఈ రేట్ల ప్రభావాన్ని జీఎస్టీ మండలి సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆయా ప్రాజెక్టులను అప్పటి పన్నురేట్లకు అనుగుణంగా చేపట్టారు. అలాగే సాంకేతిక సమస్యలతో నిలిచిపోయిన ఇ-వే బిల్లుల విధానానికి తాజాగా ఇటీవల దిల్లీ జీఎస్టీ సదస్సులో మార్గం సుగమం చేశారు. ముందు దూరంగా ఉండిపోయిన జమ్మూ-కశ్మీర్‌ను ఈ పన్ను పరిధిలోకి తేగలిగారు.

12 వందలకు పైగా వస్తువులు, అయిదువందల రకాల సేవలకు ఇతమిద్ధంగా పన్నురేట్లు ఖరారైనా శ్లాబులో వర్తింపజేయడంలో నెలకొన్న గందరగోళాన్ని రానున్న కొద్ది నెలల్లో పరిష్కరించాలి. గతంలో సుబ్రహ్మణ్యన్ కమిటీ అన్ని రకాల వస్తువులు, సేవలపై ఏకరూప పన్ను 15 - 15.5% ఉండాలని ప్రతిపాదించింది.

పన్నురేట్లు హేతుబద్ధ స్థాయిలో ఉంటే, చెల్లింపులు స్వచ్ఛందంగా, నిజాయతీగా జరుగుతాయని 'ఆడంస్మిత్' ఏనాడో పేర్కొన్నారు. శ్లాబుల సంఖ్యను కనిష్ఠ స్థాయికి కుదించి, పన్నురేట్లను సహేతుకంగా స్థిరీకరించే దీర్ఘకాలిక లక్ష్యంతో ముందడుగు వేస్తే జీఎస్టీ ధ్యేయం నెరవేరినట్లే.

మాదిరి ప్రశ్నలు

1. వస్తు, సేవల పన్ను ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
1) 2017 జనవరి 1 2) 2017 మార్చి 1
3) 2017 ఏప్రిల్ 1 4) 2017 జులై 1

2. జీఎస్టీని 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ఎవరు అభివర్ణించారు?
1) నరేంద్ర మోదీ 2) అరుణ్ జైట్లీ
3) ప్రణబ్ ముఖర్జీ 4) ఎం. వెంకయ్యనాయుడు

3. జీఎస్టీ మండలి (GST Council) కి నేతృత్వం వహించేదెవరు?
1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
3) కేంద్ర ఆర్థికమంత్రి 4) కేంద్ర పరిశ్రమల మంత్రి

4. జీఎస్టీని 1954 లో మొదటిసారిగా అమల్లోకి తెచ్చిన దేశం ఏది?
1) ఇంగ్లండ్ 2) ఫ్రాన్స్ 3) జర్మనీ 4) ఇటలీ

5. జీఎస్టీలో విధించే వివిధ రకాల పన్ను శ్లాబుల శాతం ఎంత?
1) 4, 11, 17, 27 2) 5, 12, 18, 28
3) 6, 13, 19, 29 4) 7, 14, 20, 30

6. ప్రస్తుతం మన దేశ జీడీపీ (GDP) లో పన్నుల వాటా ఎంత?
1) 14% 2) 15% 3) 16% 4) 17%

7. జీఎస్టీఎన్ (GSTN) మొదటి ఛైర్మన్ ఎవరు?
1) నవీన్ కుమార్ 2) ప్రకాష్ కుమార్
3) నితిన్ మిశ్రా 4) రాజీవ్ కుమార్

8. జీఎస్టీలో భాగంగా దేశంలో విధించే పన్ను రూపాలు ఏవి?
1) CGST 2) SGST 3) IGST 4) పైవన్నీ

9. జీఎస్టీల పరిధిలోకి వచ్చే వార్షిక వ్యాపారాదాయ పరిమితి ఎంత?
1) రూ. 10 లక్షలు 2) రూ. 15 లక్షలు
3) రూ. 20 లక్షలు 4) రూ. 25 లక్షలు

10. జీఎస్టీ కోసం రాజ్యాంగంలో సవరించిన ఆర్టికల్ ఏది?
1) 278 ఎ (1) 2) 299 ఎ (1)
3) 279 ఎ (1) 4) 280 ఎ (1)

11. జీఎస్టీ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రథమంగా రాటిఫై (Ratify) చేసిన రాష్ట్రం ఏది?
1) హరియాణా 2) అసోం
3) గుజరాత్ 4) పంజాబ్

12. 1 జులై 2017 న ఏ రాష్ట్రంలో జీఎస్టీ అమలు ప్రారంభం కాలేదు?
1) పశ్చిమ్ బంగ 2) ఒడిశా
3) జమ్మూ - కశ్మీర్ 4) పైవేవీకావు

జవాబులు

1-4	4-2	7-1	10-3
2-1	5-2	8-4	11-2
3-3	6-3	9-3	12-3

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

హాయ్! బుజ్జీ!!

కొత్త రైలు బళ్లు వస్తున్నాయ్... బుల్లెట్టుల్లా దూసుకెళ్లిపోతాయ్... తొందరగా గమ్యాన్ని చేర్చేస్తాయ్... వివరాలు చదివేయమంటున్నాయ్...

చుకుచుకు కాదు... రయ్ రయ్!

1 మొదటి స్థానం నాదే!

- చైనాలో ప్రపంచంలోనే వేగవంతమైన రైళ్లు త్వరలోనే పట్టాలెక్కుతున్నాయి. ఎప్పుడంటే వచ్చే సెప్టెంబరు 21 నుంచే.
- బీజింగ్ నుంచి షాంఘైల మధ్యే.
- వీటిని ఫక్సింగ్ రైళ్లని పిలిచేస్తున్నారు.
- వీటి ప్రత్యేకత ఏమంటే ఇప్పుడు ఉన్న వాటి కంటే వేగంగా గరిష్ఠంగా గంటకు 400 కిలోమీటర్లకుపైగా వేగాన్ని అందుకుంటాయి. అయితే ప్రమాదాలు జరగకుండా ఉండటానికి గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీసేలా ఏర్పాటుచేశారు.
- 1250 కిలోమీటర్ల దూరాన్ని నాలుగున్నర గంటల్లోనే చేరతాయి. అంటే హైదరాబాద్ నుంచి కాశీకి వెళ్లినంత దూరం మరి!

2 ఇప్పటికిదే రారాజు!

- ఇప్పుడు నడుస్తున్న రైళ్లలో ఎక్కువ వేగంగా ప్రయాణించే రైలు ఏదబ్బా అంటే హార్మోనీ సీఆర్‌హెచ్ 380ఎ.
- గరిష్ఠంగా ఇది గంటకు 379 కిలోమీటర్ల వేగంతో పరిగెట్టేస్తుంది.
- విద్యుత్‌శక్తితో పనిచేసే ఇది చైనాలోని షాంఘై, నాన్‌జింగ్‌ల మధ్య తిరుగుతోంది.
- ఒకేసారి 494 మందిని మోసుకుపోగలదు.
- ఈ దేశానికే చెందిన సీఎస్ఆర్ కింగ్‌డ్రైఫో లోకోమోటివ్ అండ్ రోలింగ్ స్టాక్ సంస్థ దీన్ని తయారు చేసింది.

3 నాదిక మూడో స్థానం!

- ఇప్పుడు పట్టాలపై పరుగులు తీస్తున్న వాటిలో రెండో వేగవంతమైన రైలు ఏజీవీ ఇటాలో.
- గరిష్ఠంగా గంటకు 359 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది.
- ఇటలీలోని రోమ్, నేపల్స్ మధ్య రాకపోకలు సాగిస్తుంది.
- ఫ్రాన్స్ సంస్థ ఆల్‌స్టోమ్ దీన్ని తయారు చేసింది.
- మనకు కావలిసినట్టు మార్చుకునే సీట్లు, టీవీ, వైఫై లాంటి సౌకర్యాలూ దీనిలో ఉన్నాయి.

4 భారత్‌లో..

- మన దగ్గర ఇప్పటి వరకు బుల్లెట్ రైలే లేదు. మరి కొన్నేళ్లలో దీన్ని చూడొచ్చు. అలహాబాద్, ముంబయిల మధ్య ఈ లైను పనులు జరుగుతున్నాయి.
- అయితే ప్రస్తుతం మన దేశంలో అత్యంత వేగంగా ప్రయాణించే రైలు గతిమాన్ ఎక్స్‌ప్రెస్. ఇది సెమీ హైస్పీడ్ రైలు.
- మన రాజధాని దిల్లీ, ఆగ్రాల మధ్య తిరుగుతుందిది. అంటే 233 కిలోమీటర్ల దూరాన్ని 1:45 నిమిషాల్లో చేరుకుంటుంది.
- ఇది గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు.

మీకు తెలుసా?

- మొదటి బుల్లెట్ రైలు పుట్టింది జపాన్‌లో.
- 1930 నుంచీ దీనిపై ప్రయోగాలు మొదలయ్యాయి.
- ఇది 1964లో పట్టాలెక్కింది.

బుల్లెట్ రైలు తర్వాతేంటి?

- బుల్లెట్ రైలే వేగమనుకుంటే దాన్ని మించినది ఇంకోటీ వస్తోందండోయ్. అదే హైపర్‌లూప్.
- గంటకు 700కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందిది. అంటే హైదరాబాద్ నుంచి విజయవాడకు దాదాపు 20 నిమిషాల్లోపే వెళ్లిపోవచ్చు.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Put = పెట్టు
- కపటం = మోసం

> మన లోపల శత్రువు లేనంత వరకు బయటి శత్రువు మనల్ని భయపెట్టలేదు
>
> – గౌతమ బుద్ధుడు

చిలిపి ప్రశ్న

రోజూ వెండి గ్లాసుతో నీళ్లు తాగితే ఏమవుతుంది?

- *జి. అన్నాజీరావు,* పొందూరు

కవలలేరి?



నవ్వుల జల్లులు!

టీచర్: శీనూ! 'రంగస్థలం' అనే పదం ఇరవై సార్లు రాయమంటే పది సార్లే రాశావేం?

శీను: నేను లెక్కల్లో కూడా వీకే టీచర్!

- *బి. రామారావు,* నిజామాబాద్

కిరణ్: ఎందుకు అలా డల్‌గా ఉన్నావు?

రాము: కాలికి దెబ్బ తగిలింది హోమ్‌వర్క్ చేయలేదు...

కిరణ్: కాలికి దెబ్బ తగిలితే చేత్తో రాయడానికేం?

రాము: ఆ చేత్తోనే కదరా కాలికి మందు రాసేది!

- *కె. గోవింద్,* ఆముదాలవలస

సరదా పదాలు

ఇక్కడున్న తెలుగు పదాల సమానార్థకాల్ని పక్కనే ఉన్న ఆంగ్ల అక్షరం ఉచ్చారణ వచ్చేలా గడులు నింపగలరా?

1. బీజం	V ☐☐	5. పెళ్లి	V ☐☐
2. గెలుపు	V ☐☐	6. అమ్మకం	V ☐☐
3. ఖరీదు	V ☐☐	7. నమ్మకం	V ☐☐
4. ఆశ్చర్యం	V ☐☐	8. పద్ధతి	V ☐☐

- *ఎం. అప్పాజీకృష్ణ,* బెంగళూరు

గబగబా అనండి

పళ్లెంలో అక్షంతలు, కళ్లంలో పక్షులు

సుడోకు

			6					5
	2	5			9	6		
8					2			
4	9	6		2				
	1	7	5		4	9	6	
				6		1	4	7
			4					8
		2	8			7	9	
5					1			

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

ఎందుకు? ఏమిటి? ఎలా?

గుడ్లగూబలు మెడల్ని ఎందుకలా తిప్పుతాయి?

ప్రశ్న: గుడ్లగూబ తన మెడను అంతలా వెనక్కి ఎందుకు తిప్పుతుంది?

- *ఎం. నరేష్,* 9వ తరగతి, నల్గొండ

జవాబు: గుడ్లగూబలు(owls) పగటిపూట సూర్యుని వెలుతురులో సరిగా చూడలేవు. అందువల్ల అవి రాత్రివేళల్లోనే తమ ఆహారాన్ని వేటాడుతాయి. రాత్రి వేళల్లో బాగా చూడ్డానికి అవసరమయ్యే కాంతిని రాబట్టుకోవడానికి వాటికి విశాలమైన కళ్లు వాటిలో గొట్టాల రూపంలో ఉండే కనుగుడ్లు ఉంటాయి. ఈ కనుగుడ్లు గొట్టాల రూపంలో ఉండటంతో అటూ ఇటూ కదిలించడం అంత సులభం కాదు. అందువల్ల గుడ్లగూబలు తమ తలల్ని వెనక్కి తిప్పుతాయి. వాటి మెడలో అదనంగా ఉండే ఎముకలు అలా తిప్పడానికి సాయపడతాయి. ఆ విధంగా గుడ్లగూబలు తనకు ఆహారంగా ఉండే జీవులకు ఏ మాత్రం తెలియకుండా తమ స్థానాల్లో కదలకుండానే తలల్ని 270 డిగ్రీల మేర తిప్పి వాటి ఉనికిని గుర్తించి వేటాడగలవు.

- *ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు,* హైదరాబాద్



సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఎన్నిక


రాజారెడ్డి


నర్సింహారావు

గోదావరిఖని, న్యూస్‌టుడే: రెండు రోజుల పాటు సెంటినరీకాలనీలో నిర్వహించిన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర మహాసభల్లో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. అయితే ఇదివరకు ఉన్న ప్రధాన నాయకత్వాన్నే తిరిగి ఎన్నుకున్నారు. రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర మహాసభల్లో 43 మందితో రాష్ట్ర కమిటీని నియమించారు. గౌరవ అధ్యక్షులుగా పి.రాజారావు, అధ్యక్షులుగా టి.రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మంద నర్సింహరావులను మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా ఉప ప్రధాన కార్యదర్శిగా నాగరాజగోపాల్, కోశాధికారిగా జి.రాజారావు, ప్రచార కార్యదర్శిగా మెండె శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శిగా సమ్మయ్య, 18 మంది ఉపాధ్యక్షులు, 8 మంది కార్యనిర్వాహణ కార్యదర్శులతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

రైలు ప్రయాణికుడి మృతి


మృతుడు అయ్యార్ నారాయణ

రామగుండం, న్యూస్‌టుడే: చెన్నై నుంచి బరోడాకు వెళ్తున్న నవజీవన్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న అయ్యార్ నారాయణ(41) బుధవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు రామగుండం జి.ఆర్.పి. పోలీసులు తెలిపారు. రైలులో ప్రయాణిస్తున్న సమయంలో నారాయణ ఒక్కసారిగా అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. అతడిని రామగుండం రైల్వేస్టేషన్‌లో దింపి ప్రాథమిక చికిత్స అందించారు. అయితే కొద్దిసేపటికే మృతి చెందాడు. గుజరాత్‌లోని బరోడాకు చెందిన నారాయణకు భార్య, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** వినాయకచవితి సందర్భంగా రేపటి స్పెషల్ ఆరాధనలో కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయ విశేషాలు; శ్రీ సామవేదం ప్రత్యేక ప్రవచనం 'శ్రీ గణేశ గీత' పూజ్యశ్రీ గణపతి సచ్చిదానందస్వామీజీ వినాయక చవితి దివ్యాశీస్సులు, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** శిరిడిసాయికి హారతి సమర్పిస్తే ఎలాంటి ఫలితాలొస్తాయి; ఇల్లు నిర్మించే స్థలాన్ని శుద్ధి చేయడం ఎలా? (రేపటి స్పెషల్ శుభమస్తులో బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం 'శ్రీ వినాయకవ్రతం'; అదృష్ట భాగ్యాన్నిచ్చే శ్రీ గణేశవాస్తు వివరాలు), 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: తొలిచూపులోనే...** (కల్యాణ్‌రామ్, ఆకాంక్ష).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు **'దొండకాయ పల్లీ ఇగురు'** మీచేతి వంట **'మిక్స్‌డ్ వెజ్ పికిల్', 'ఆలూ తోటకూర వేపుడు'**, జస్ట్ ఎ మినిట్ **'క్యాప్సికం ఫ్రిట్టర్స్'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2** (రిపీట్), 05-30: **ఆడాళ్లా మజాకా:** రావులపాలెంలో పరవళ్లు తొక్కిన అతివల ఉత్సాహం, 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్:** కడుపుబ్బ నవ్వించే కామెడీ షో...), 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజ
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ **డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)**
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
★ **గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)**
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: **కాబోయే అల్లుడు** (రాజేంద్రప్రసాద్, కల్పన), 10-00: **మార్నింగ్ షో: హంతకులొస్తున్నారు జాగ్రత్త!** (రామకృష్ణ అంజలి), మధ్యాహ్నం: 1-00: **మాట్నీ: ఆడుతూ పాడుతూ...** (శ్రీకాంత్, సునీల్), సాయంత్రం: 4-00: **ఈవినింగ్ షో: జీవితమే ఒక సినిమా** (వరుణ్‌రాజ్, గీతాంజలి), రాత్రి: 7-00: **ఫస్ట్ షో: రామరాజ్యం** (జగ్గయ్య, సావిత్రి), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: **బ్రేక్ ఫాస్ట్ షో** - ఎగ్ క్రేప్స్ & తెలగపిండి రవ్వ బాత్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో –** అవకాడో క్రేప్స్ & తెలగపిండి మిక్స్‌డ్ వెజిటబుల్ ఊతప్పం, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు –** అటుకుల బర్ఫీ & కరివేపాకు అన్నం, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు –** పన్నీర్ మఖనీ రైస్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) –** ఫిష్ కర్రీ విత్‌అవుట్ ఆయిల్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - అక్కి రోటీ & రాజంకి చట్నీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - మూరీ ఘూంటో (బెంగాలీ క్యూసైన్), **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ –** బెల్లం రవ్వ హల్వా, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - కేరళ స్టైల్ చికెన్ కర్రీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - షెజ్వాన్ బ్రొకోలీ పీనట్ టిక్కీ, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్) –** జపనీస్ ఫిష్ సూప్ అండ్ ప్రాన్స్ & ఫిష్ క్యాబేజీ, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - బచ్చలికూర అవపెట్టిన కూర పులుసు, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ –** పన్నీర్ టమాటో మసాలా, **మ.2.30: చోటా షెఫ్ –** పొటాటో క్యాబేజి బాల్స్, **మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి –** స్వీట్‌కార్న్ మష్రూమ్ సూప్, **మ.5.15: స్నాక్స్** - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, కొమ్ముచిక్కల, పశ్చిమగోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ విజయ గణపతి ఆలయం, ఖమ్మం, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 24-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 వినాయక పూజావిధానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 పత్రిపూజ - ఆరోగ్యం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 జ్యోతి గణేష్ ఆలయం, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 వినాయక వైభవం.

ఉదయం: 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయిగీతామృతం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 గణపతి వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 గణపతి కటాక్షం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీగణేశస్తోత్రం, 06-30 ఖైరతాబాద్ గణేష్ దర్శనం (లైవ్) **రాత్రి:** 07-00 జయ గణనాయక.. వినాయక (లైవ్), 08-00 వినాయకాయ విద్మహే, 08-30 గణపతి క్షేత్ర వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 శ్రీగణేశస్తోత్రం.

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: దమ్ము, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: భీమవరం బుల్లోడు.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: డాన్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: షిరిడి సాయి, **సాయంత్రం:** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా:బంగారం , **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: గుండె ఝల్లుమంది, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: **గోలీమార్.**

గొర్రెల్లో కాలిపుండు వ్యాధి



ప్రస్తుతం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని చాలా ప్రాంతాల్లో ఈ అంటువ్యాధి అత్యంత వేగంగా వ్యాప్తి చెందుతోంది. కాలిపుండు వ్యాధి గొర్రెల పెంపకందార్లకు తీరని ఆర్థిక నష్టాన్ని కలుగ చేస్తుందని సదాశివనగర్ మండల పశువైద్యాధికారిణి గీతమాలిక తెలిపారు.

వర్షాకాలంలో వర్షాలు ఎక్కువగా కురిసి, నేలలు చిత్తడిగా తయారై, ఆ నేలల మీద మందలు తిరిగినప్పుడు ఈ వ్యాధి ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. పచ్చిక బయళ్లలో మురుగునీటి సౌకర్యం సరిగా లేక నీరు నిలిచినప్పుడు, ఈ వ్యాధి వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది. గిట్టలు వంకర తిరిగి ఉన్నప్పుడు ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది. వ్యాధి సోకిన గొర్రెల ద్వారా వ్యాధి ఇతర గొర్రెలకు వ్యాప్తి చెందుతుంది. వాతావరణంలో తేమ అధికంగా ఉండి, గిట్టలకు దెబ్బలు తాకినప్పుడు వ్యాధి త్వరగా వ్యాప్తి చెందుతుంది.

వ్యాధి లక్షణాలు: ★ ముందుగా మందలోని కొన్ని గొర్రెలు ఒకటి లేదా రెండు కాళ్లు కుంటుతూ నడుస్తాయి.

★ గొర్రెల గిట్టల మధ్యభాగం ఎర్రగా కందుతుంది.

★ వ్యాధి సోకిన గొర్రె ముడికాళ్ల మీద గెంతుతుంది.

★ గొర్రెలు మేత సరిగా మేయవు. బరువు తగ్గుతాయి.

★ ఎర్రగా కందిన భాగం ఉబ్బి, చీము పట్టి నల్లగా కమిలిపోతుంది.

★ ఈ భాగంపై తొడుగు ఏర్పడి, అదే క్రమేణా ఊడిపోయి, చెడువాసన వస్తుంది.

★ వ్యాధి తీవ్రంగా ఉంటే గిట్టలు కూడా ఊడిపోయే ప్రమాదం ఉంది.

చికిత్స: ★ వంకరగా తిరిగి ఉన్న గిట్టలను హూఫ్‌కట్టర్ తో గాని స్కాల్‌పేల్‌తో గాని ట్రిమ్మింగ్ చేయాలి. ట్రిమ్మింగ్ చేసే ముందు పరికరాలను యాంటీసెప్టిక్ ద్రావణంతో శుభ్రపరచాలి.

★ వ్యాధి సోకిన గిట్టలను 8 శాతం మైలుతుత్తం ద్రావణంలో గాని 10 శాతం జింకు సల్ఫేట్ ద్రావణంలో గాని 5 శాతం ఫార్మలిన్ ద్రావణంలో రోజుకు రెండుసార్లు కడిగి ఫురోసిన్ లేదా నెబాసల్ఫ్ ఆయింటుమెంట్ రాయాలి.

★ బాగా చెడిపోయిన గిట్టలను 5 శాతం ఫార్మలిన్ ద్రావణంలో గానీ గంట సేపు ఉంచితే వ్యాధి త్వరగా నయమవుతుంది.

★ వైద్యం చేయించే గొర్రెలను మందతో పాటు పంపకుండా, సిమెంటు కాంక్రీటు నేల మీద కనీసం రెండు గంటల పాటు ఉంచి తదుపరి శుభ్రమైన పచ్చిక బయళ్లలో మేపాలి.

★ పశువైద్యుని సలహా మేరకు పెన్సిలిన్ వంటి యాంటి బయోటిక్ మందులు వాడాలి.

నివారణ చర్యలు ★ వ్యాధి సోకిన గొర్రెలను మంద నుంచి వేరు చేసి, ఆరోగ్యవంతమైన గొర్రెలకు ఈ వ్యాధి సంక్రమించకుండా జాగ్రత్తపడాలి.

★ మందను చిత్తడి నేలలో, నీరు నిలిచే ప్రదేశాలలో నిలుపకుండా ఎత్తయిన పొడి ప్రదేశాలలో నిలపాలి.

★ వ్యాధి సోకిన గొర్రెలు మేసిన ప్రదేశాలలో ఆరోగ్యవంతమైన మందను మేపకూడదు.

★ వర్షాకాలంలో మందను 10 శాతం జింకుసల్ఫేట్ లేదా 4-8 శాతం కాపర్‌సల్ఫేట్ లేదా 5 శాతం ఫార్మలిన్ ద్రావణం కలిగిన ఫుట్‌బాత్‌ల ద్వారా నడిపించాలి.

★ గొర్రెల కాపరి వ్యాధిగ్రస్తమైన గొర్రెలకు డ్రెస్సింగ్ చేసిన తదుపరి పరికరాలను, చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. ఇతర గొర్రెలకు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తపడాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్ (కామారెడ్డి జిల్లా)

మొక్కజొన్నలో కాండంతొలిచే పురుగు

కాండంతొలిచే పురుగుల వల్ల మొక్కజొన్నకు 40-50 శాతం పంటనష్టం వాటిల్లుతుంది. మొక్క మొలకెత్తిన 10-40 రోజులు వరకు ఈ పురుగు ఆశిస్తుంది. దీని తల్లి రెక్కల పురుగులు పంట లేని కాలంలో కలుపు మొక్కలు మీద, పొలం గట్ల మీద గుడ్లు పెడతాయి. ఇవి 5-6 రోజుల్లో పొదిగి పిల్ల లార్వాలు బయటకు వస్తాయి. ఈ పిల్ల పురుగులు మొదట ఆకులపై పత్రపరితాన్ని గోకి తింటాయి. తరువాత ఆకు ద్వారా కాండం లోపలికి చేరుకుంటాయి. కాండం లోపల పదార్థాన్ని కూడా గోకి తినడం వల్ల ఆకులు విచ్చుకున్నప్పుడు పొడవాటి చిల్లులు వరుస క్రమంలో కనిపిస్తాయి. లార్వాలు ఎదుగుతున్న కొద్ది లోపల అంకురం తినడం వల్ల మొవ్వు ఎండిపోతుంది. మొవ్వు చేత్తో పీకితే సులువుగా ఊడి వస్తుంది. దీనిని 'డెడ్‌హార్ట్' అంటారు. కాండం లోపల చూస్తే గుండ్రని లేదా 'ఎస్' ఆకారపు సొరంగాలు ఏర్పడుతాయి. మొక్కలు చనిపోయి పంటకు తీవ్రనష్టం వాటిల్లుతుంది.

చేపట్టాల్సిన సస్యరక్షణ: ★ పంట కాలంలో కలుపు మొక్కలు చెత్త-చెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలి.

★ పురుగు ఆశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి.

★ కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకు 3 కిలోల చొప్పున పైరు మొలకెత్తిన 25-30 రోజులకు ఆకు సుడుల్లో వేయాలి.

★ పురుగును సమర్థవంతంగా నివారించగలుగుతాం.

★ పైరు మొలకెత్తిన 10-12 రోజులకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు.

మట్టి గణపతి .. పర్యావరణ హితోక్తి..!

ప్రతిమల తయారీలో విద్యార్థులు ✦ ఉచిత పంపిణీతో ఆదర్శం..



మట్టి గణపతి ప్రతిమలను తయారు చేస్తున్న బాలికలు

కోరుట్ల పట్టణం, న్యూస్‌టుడే: విఘ్నాలను తొలగించే వినాయకుడు సకల దేవతలకు అధిపతి.. విఘ్నాలను తొలగించే ఇలవేల్పు.. విజయానికి ప్రతీక. వినాయకుడి పండుగకు తిరుగులేని స్థానం ఉంది. సోదరభావం, సమష్టి తత్వాన్ని పెంపొందించే పండుగ వినాయక చవితి. గతంలో ఒకటి, రెండు మట్టి విగ్రహాలను తయారు చేసేవారు. మట్టి ప్రతిమలకు నిత్యపూజలు చేసి నిమజ్జనం జరిపేవారు. క్రమంగా వీటికి బదులు రంగు, రంగుల ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ), రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను పూజించకూడదనే చైతన్యం సమాజంలో వచ్చింది. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా గత ఏడేళ్లుగా విద్యార్థులు మట్టి విగ్రహాలు తయారీకి నడుం బిగించారు. ఉపాధ్యాయుల మార్గదర్శనంలో మట్టి విగ్రహాల తయారీ విధానాన్ని అలవర్చుకున్నారు. ఏటా వినాయక చవితి పండుగకు తయారు చేసిన మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కోరుట్ల పట్టణంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాలు తయారీ, ఉచిత పంపిణీపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.



తయారు చేసిన ప్రతిమలను చూపుతున్న బాలురు

కోరుట్ల పట్టణంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో 2010 నుంచి మట్టి వినాయక ప్రతిమల తయారీ ప్రారంభించారు. ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎక్కల్‌దేవి బాలాజీ దామోదర్ మార్గదర్శనంలో విద్యార్థులు నల్లమట్టితో వినాయకుల తయారీకి పూనుకున్నారు. మొదట్లో మట్టి వినాయక ప్రతిమల రూపాలను తీర్చిదిద్దడం కష్టంగా మారింది. దీంతో మట్టి గణపతులు తయారు చేసే వారి నుంచి ప్రతిమల రూపాలను చేసే అచ్చులను కొనుగోలు చేశారు. వారి వద్ద తయారీకి ప్రత్యేక శిక్షణ పొందారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు తయారీ విధానంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ అందించారు.



పంపిణీకి సిద్ధంగా మట్టి గణపతుల ప్రతిమలు

ఏడేళ్లుగా మట్టి విగ్రహాల తయారీ

సుమారు ఏడేళ్లుగా ఈ పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాల తయారీ చేపడుతున్నారు. వినాయక చవితి పండుగకు వారం రోజుల ముందుగా సుమారు 2 వేల వరకు మట్టి వినాయక ప్రతిమలను అందంగా తయారు చేస్తున్నారు. మొదటగా వెంకటాపూర్ గ్రామంలోని చెరువు నుంచి నల్ల బంక మట్టిని సేకరించి వాహనం ద్వారా పాఠశాలకు తెస్తారు. సేకరించిన బంక మట్టిని రెండు రోజుల పాటు నీటిలో నానబెట్టిన తర్వాత మెటల్, కర్ర , రబ్బరు, సిమెంట్‌తో కూడిన అచ్చులతో వివిధ రూపాలతో కూడిన ప్రతిమలను ఉపాధ్యాయుల సూచనలతో విద్యార్థులు తయారు చేస్తున్నారు. ఆరో తరగతి నుంచి పదో తరగతికి చెందిన సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు.

డిజిటల్ బోధన ద్వారా ప్రత్యేక శిక్షణ

మట్టి గణపతి విగ్రహాల తయారీపై విద్యార్థులకు డిజిటల్ బోధన ద్వారా ప్రత్యేక శిక్షణ చేపడుతున్నారు. అంతర్జాలం ద్వారా పొందిన తయారీ చిత్రాలను పాఠశాలలో ప్రత్యేక గదిలో కంప్యూటర్ ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో తెరపై చూపించి మరింతగా తర్ఫీదు ఇస్తున్నారు. ఈ విధానాన్ని చూసిన విద్యార్థులు అలవోకగా తయారీని చేపడుతున్నారు. దీంతో సృజనాత్మకంగా గణపతి ప్రతిమలను తయారు చేసి ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఉచితంగా పంపిణీ

ఈ పాఠశాలలో కనీసం రెండు వందల మంది విద్యార్థులు మట్టి విగ్రహాల తయారు చేసే స్థాయికి ఎదిగారు. అందంగా తీర్చిదిద్దిన గణపతి ప్రతిమలను పండుగ రోజు పాఠశాల ఆవరణలో పట్టణ, గ్రామీణ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేపడుతున్నారు. సుమారు 2 వేల వరకు తయారు చేసిన ప్రతిమలను ఏటా పంపిణీ చేపడుతున్నారు. అంతేకాకుండా పాఠశాలలో ప్రతి ఏడాది నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ఒక పెద్ద మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి సామూహికంగా పూజలు నిర్వహిస్తున్నారు.

విద్యార్థి దశ నుంచే అవగాహన



ఎక్కల్‌దేవి బాలాజీ దామోదర్, కరస్పాండెంట్, సిద్ధార్థ ఉన్నత పాఠశాల

రసాయనాలతో తయారు చేసిన గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నారు. ఇది పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తోంది. విద్యార్థి దశ నుంచే రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించాలి. ఇందుకు మా పాఠశాలలో గత ఏడేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నాం. విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా తయారీ నేర్పించి పండుగకు ఉచితంగా పంపిణీ చేపడుతున్నాం.

ఆనందంగా ఉంది



కొండూరి పూజ, ఎనిమిదో తరగతి విద్యార్థిని

మట్టి గణపతులు తయారు చేయడం ఆనందంగా ఉంది. పాఠశాలలో ఉపాధ్యాయులు మట్టితో గణపతి ప్రతిమలను తయారు చేయడం నేర్పించారు. దీంతో సులభంగా వివిధ రూపాలతో మట్టి గణపతి విగ్రహాలను తయారు చేస్తున్నాం. తయారీ శిక్షణ మాకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. మట్టి గణపతులను పూజించాలని పలువురికి అవగాహన కల్పిస్తాను.

శిక్షణతో నైపుణ్యం పొందాను



ప్రద్యుమ్న, బాలాజీ, పదోతరగతి విద్యార్థి

మా పాఠశాలలో మట్టి గణపతి తయారీ శిక్షణ కొత్త అనుభూతిగా ఉంది. తయారీకి మొదట కష్టంగా ఉన్నప్పటికి ఆసక్తిగా నేర్చుకున్నాను. ఉపాధ్యాయుల సూచనలు, తెరపై దృశ్యాలు తయారీలో కీలకంగా మారాయి. ఈ శిక్షణ భవిష్యత్తులో పలువురికి నేర్పించేందుకు దోహదపడుతోంది. మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించాలని స్నేహితులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తాం. తయారు చేసిన మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది.

రైతుల ఉసురుతో కాంగ్రెస్ అంతం ఖాయం

జగిత్యాల విద్యానగర్, న్యూస్‌టుడే: రైతుల ఉసురు తాకి కాంగ్రెస్ పార్టీ అంతం ఖాయమని పెద్దపల్లి లోక్‌సభ సభ్యుడు బాల్క సుమన్ అన్నారు. బుధవారం జగిత్యాల పట్టణంలోని తెరాస కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టులను అడ్డుకునేందుకే కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. తెలంగాణకు జీవనాధారంగా కాళేశ్వరం ప్రాజెక్టు చేపడితే, కాంగ్రెస్ మాత్రం వ్యతిరేకించి తన నైజం చాటుకుంటోందని విమర్శించారు. తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు ప్రాజెక్టుల నిర్మాణానికి తెరాస పూనుకుంటే, ప్రాజెక్టులను అడ్డుకునేందుకు 196 కేసులు వేసిన చరిత్ర కాంగ్రెస్‌దన్నారు. చనిపోయిన వారి పేరిట కేసులు వేయడం దీనికి నిదర్శనమని చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణాలను అడ్డుకోవడమే పనిగా పెట్టుకుందని, సీఎం డౌన్ డౌన్ అంటే తెరాస ప్రభుత్వంపై విశ్వాసం పెట్టుకున్న రైతులు కాంగ్రెస్‌ను సహించరని పేర్కొన్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తుంటే, నిర్వాసితులతో బలవంతంగా ఒప్పందాలపై సంతకాలు చేయిస్తున్నారని అనడం వారి అవివేకానికి నిదర్శనమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం చేపడుతున్న ప్రజాభిప్రాయ సభను తెరాస బలప్రదర్శన సభ అని జీవన్‌రెడ్డి అనడం సరికాదన్నారు. వైఎస్ఆర్ మంత్రి వర్గంలో మంత్రిగా పనిచేసినపుడు జల యజ్ఞం కాదని ధన యజ్ఞమని అక్షింతలు వేసిన విషయం గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకునేందుకే రైతులను రెచ్చగొడుతున్న కాంగ్రెస్‌కు తెలంగాణలో పుట్టగతులుండవన్నారు. వచ్చే ఎన్నికల్లో జగిత్యాలలో గులాబీ జెండా ఎగుర వేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో తెరాస నియోజకవర్గ ఇన్‌ఛార్జి, డాక్టర్ ఎం.సంజయ్‌కుమార్, జిల్లా గ్రంథాలయ శాఖ అధ్యక్షుడు కటారి చంద్రశేఖర్‌రావు, ధర్మపురి సింగిల్ విండో అధ్యక్షుడు బాదినేని రాజేందర్, గొల్లపల్లి జడ్పీ సభ్యుడు జలంధర్, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు గట్టు సతీష్, రౌతు గంగాధర్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్

వ్యవసాయ కోర్సులకు ఉమ్మడి కౌన్సెలింగ్

జగిత్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ డిగ్రీ, ఉద్యాన, పశుసంవర్ధక మత్స్య డిగ్రీకోర్సుల్లో చేరికకు ఉమ్మడి కౌన్సెలింగ్‌ను ఈనెల 28వ తేదీ నుంచి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం చేపట్టనుందని పొలాస వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఎం.మల్లారెడ్డి తెలిపారు. తెలంగాణ ఎంసెట్-2017 ర్యాంకుల ఆధారంగా ఇదివరకు ఆన్‌లైన్‌ద్వారా దరఖాస్తు చేసిన విద్యార్థులు వారి ర్యాంకులను బట్టి నిర్దేశిత తేదీల్లో కౌన్సెలింగ్‌నకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఈనెల 28వ తేదీ నుంచి వచ్చేనెల 6 వరకు ర్యాంకులు, రిజర్వేషన్లను బట్టి కౌన్సెలింగ్ జరిపి కళాశాలల్లో సీట్లను కేటాయిస్తారన్నారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని వర్సిటీ ఆడిటోరియంలో ప్రతిరోజు ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు జరిపే కౌన్సెలింగ్‌నకు వారివారి ర్యాంకులను బట్టి హాజరు కావాల్సిఉంటుందన్నారు. విద్యార్థులు హాజరు కావాల్సిన తేదీలు, ఫీజులు, రిజర్వేషన్ల వర్తింపు తదితర అన్ని వివరాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరచారని, దరఖాస్తు చేసినవారు వెబ్‌సైట్‌లో చూసుకుని కౌన్సెలింగ్‌నకు హాజరు కావాలని సూచించారు.